మాటల
గత వారంలోని పుస్తకాలపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

31-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 119 పేజీలు: 10+4 వెల: 6.50


కమల్‌హాసన్ సినిమాపై కర్ణాటకలో నిషేధం

మిస్ ఇంగ్లండ్ ఆరోపణలపై ముగిసిన విచారణ

3లో


బాలకృష్ణ (ఎన్టీఆర్ నేషనల్ అవార్డు)


విజయ్ దేవరకొండ (కాంతారావు అవార్డు)


సుకుమార్ (బిఎన్ రెడ్డి అవార్డు)

## 2014-23 మధ్య
# గద్దర్ సినీ అవార్డులు





ఉత్తమ చిత్రాలుగా అల్లుడు శ్రీను, శ్రీమంతుడు, శతమానం భవతి, మహానటి, ఆర్‌ఆర్‌ఆర్, సీతారామం మొ॥ స్పెషల్ జ్యూరీ అవార్డు ప్రజాకవి కాళోజీ.

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** కీర్తి సురేష్ నటించిన మహానటి సినిమాకు అరుదైన గౌరవం లభించింది. ఈ సినిమా మొదటి ఉత్తమ చిత్రంగా గద్దర్ సినీ అవార్డుకు ఎంపికైంది. అలాగే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించిన రంగస్థలం చిత్రాన్ని రెండో ఉత్తమ సినిమాగా ఎంపిక చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గద్దర్ సినీ అవార్డులకు సంబంధించి 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు అవార్డులను ప్రకటించారు. హైదరాబాద్‌లో శుక్ర వారం ఎఫ్డీసీ చైర్మన్ దిల్‌రాజుతో కలిసి జ్యూరీ చైర్మన్ మురళీ మోహన్ గద్దర్ అవార్డులకు >>2


మణిరత్నం (పైడి జయరాజ్ అవార్డు)


యండమూరి వీరేంద్రనాథ్ (రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు)

# 'మిస్ వరల్డ్' ఫైనల్స్ నేడే

## ప్రపంచ వ్యాప్తంగా పోటీ పడుతున్న 108 మంది సుందరీమణులు

20 రోజులుగా జరిగిన వివిధ పోటీలు

హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో భారీ ఏర్పాట్లు



**హైదరాబాద్,మే 30,ప్రభాతవార్త:** 72వ మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్ కార్యక్రమం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శనివారం సాయంత్రం 6:30 గంటలకు జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా 108 మంది వివిధ దేశాల పోటీదారులు అందం, ఉద్దేశం, ఐక్యతను జరుపుకునే ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీపడతారు. సుమారు 20 రోజులపాటు జరిగిన వివిధకార్యక్రమాల్లో వీరంతా పాల్గొని తమప్రతిభను చాటటంతో పాటు, తెలం >>2

# వినూత్న రీతిలో 'యంగ్ ఇండియా' స్కూళ్లు

## పిల్లలకు నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

## అంతర్జాతీయ స్థాయిలో బోధనా ప్రమాణాలు

## గత ప్రభుత్వ హయాంకంటే నిర్మాణ వ్యయం తక్కువే: సిఎం రేవంత్ రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే30:** సమాజంలోని వెనుకబడిన వర్గాలైన బిసి,ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, ఇబిసి వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్ది ఆయా కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ ఏర్పాటుకు పూనుకుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చే పిల్లలకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో బోధన సాగించేందుకు వీలుగా బోధన అభ్యసన పరికరాలతో పాటు అత్యాధునిక మౌలిక వసతులు కల్పించాలని తమ ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదలైంది. రాష్ట్రంలో ఉన్న 600 ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఎటువంటి వసతులు కల్పించలేదని, అవన్నీ దాదాపుగా ప్రైవేటు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.
వసతులు లేని ప్రైవేటు అద్దె భవనాల నుంచి అత్యాధునిక వసతులతో కూడిన ప్రభుత్వ భవనాల్లోకి ఈ రెసిడెన్షియల్ పాఠశాలలను తరలించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రతిపాదిత ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రీడా వసతులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి నివాస గృహాలు, ప్రతి పాఠశాలలో 2,650 మంది విద్యార్థులకు వసతి కల్పించనున్నామని తెలిపారు. ప్రతి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌లో అకడమిక్ బ్లాక్ నాలుగు బ్లాకులుగా జీ+2 ఫ్లోర్లతో 1,60,339 చదరపు అడుగులు, డార్మెటరీ జీ+3 ఫ్లోర్లతో ఆరు బ్లాక్‌లతో 2,57,451 చదరపు అడుగులు, డైనింగ్ కమ్ కిచెన్ >>2



# ఒకే షిఫ్టులో నీట్ పిజి పరీక్ష
## 'సుప్రీం' ఆదేశాలు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** వైద్య విద్య పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా జూన్ 15న నిర్వహించనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ -పోస్ట్ గ్రాడ్యుయేట్ (నీట్-పిజి) 2025 పరీక్షను ఒకే షిఫ్టులో నిర్వహించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. రెండు షిఫ్టుల్లో నిర్వహించాలని నేషనల్ ఎగ్జామ్స్ బోర్డు (ఎన్ఇబి) నిర్ణయించగా.. అందుకు బదులుగా ఒకే షిఫ్టులో నీట్ పిజి పరీక్షను నిర్వహించాలని సుప్రీంకోర్టు శుక్ర వారం ఆదేశించింది. జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఒకే షిఫ్టులో పరీక్షను నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని, పూర్తి పారదర్శ కత ఉండేలా చూడాలని అధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. నీట్ పిజి 2025 పరీక్షను రెండు షిఫ్టులలో నిర్వహించే నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ పలు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. జస్టిస్ విక్రమ్ నాథ్, >>2

# బ్రహ్మోస్ పేరు వింటేనే షేక్ అవుతున్న పాక్

## యుపి పర్యటనలో ప్రధాని మోడీ

## కాన్పూర్‌లో ఎకె రైఫిల్ తయారీ



**కాన్పూర్, మే 30:** ఆపరేషన్ సిందూర్ స్వదేశీ ఆయుధాల సత్తా ఏంటో ప్రపంచానికి చాటిచెప్పిందని నరేంద్ర మోడీ అన్నారు. భారత ఆడబిడ్డల సిందూర్ శక్తిఏంటో ప్రపంచంచూసిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, ప్రతి ఉగ్రదాడికి తగిన రీతిలో సమాధానం ఇవ్వడమే భారత సూత్రమన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత వరుసగా అనేక రాష్ట్రాల్లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా ఉత్తర్‌ప్రదేశ్‌లో పర్యటించారు. యూపీలోని కాన్పూర్‌లో పర్యటించిన ప్రధాని రూ.47,600 కోట్ల రూపాయలు విలువైన 15మెగా అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు.
స్వదేశీ పరిజ్ఞానంతో చేసిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగంలో దూసుకెళ్లి విధ్వంసం సృష్టించాయని ప్రధాని మోడీచెప్పారు. ఇపుడు బ్రహ్మోస్ పేరు చెపితేనే పాకిస్తాన్ వణికిపోతోందని మోడీ చెప్పారు. భవిష్యత్తులో ఉగ్రఘాతుకాలకు పాల్పడితే పాక్ గడ్డపై తలదాచు >>2



## ఇందిరమ్మ ఇళ్లకు 2.10 లక్షల లబ్ధిదారుల ఎంపిక - మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,మే 30,ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటి వరకు 2.10లక్షల మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇళ్లు మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యాయని, సుమారు వంద ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. శుక్రవారం సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. "లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ఎమ్మెల్యేలను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం. మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి. కెటిఆర్ జాబితా ఇవ్వలేదు.. అధికారులనే ఎంపిక చేయమన్నారు. ఐటిడిఎ పరిధిలో చెంచులకు 9,200 ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం. వరంగల్, నిజామాబాద్, >>2

# నా జెండా, అజెండా బిఆర్‌ఎస్సే

## బిఆర్‌ఎస్-బిజెపి పొత్తును ఒప్పుకోను

## అవకాశం వచ్చినా కెసిఆర్‌ను కలవలేదు

## పార్టీ నుంచి బహిష్కరించకపోవచ్చు

## మంచిర్యాలలో మీడియాతో కవిత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే30:** తన తండ్రి,పార్టీ అధినేత కెసిఆర్‌కు రాసిన లేఖ బయటకు రావడంపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి తీవ్రంగా స్పందించారు. శుక్రవారం మంచిర్యాలలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆమె పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాసిన లేఖ ఎలా బహిర్గతమైందో, దీని వెనుక ఎవరి ప్రమేయం ఉందో తేల్చాలని ఆమె డిమాండ్ చేశారు. లేఖ రాయడానికి ముందే కేసీఆర్‌ను కలిసే అవకాశం వచ్చినా, కొన్ని కారణాల వల్ల కలవలేకపోయానని కవిత తెలిపారు. "నాకంటూ ప్రత్యేక జెండా గానీ, అజెండా గానీ లేవు. బీఆర్ఎస్ నా పార్టీ, కేసీఆరే నా నాయకుడు" అని కవిత మరోసారి తేల్చిచెప్పారు. పార్టీని కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని ఆమె అన్నారు. పార్టీలో కెసిఆర్ నాయకత్వాన్ని తప్ప మరెవరి నాయకత్వాన్ని తాను అంగీకరించే ప్రసక్తి లేదని కుండబద్దలు కొట్టారు. బిజెపితో పొత్తుల అంశంపైనా కవిత ఘాటుగా స్పందించారు. బిఆర్ఎస్ పార్టీ బిజెపి వైపు చూడకూడదని... బిజెపితో పొత్తు పెట్టుకుని బాగుపడిన పార్టీలు చరిత్రలో లేవు అని ఆమె వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేస్తామంటే అస్సలు ఒప్పుకునేది లేదని ఆమె స్పష్టం చేశారు. బిజెపితో బిఆర్ఎస్ కలవడమంటే లిక్కర్ నేరాన్ని అంగీకరించినట్లే అవుతుందన్నారు. కెసిఆర్‌ను కలుద్దామనుకున్న ప్రతిసారీ ఆయన ప్రజలతోనే ఉంటున్నట్లు చెప్పారు. పార్టీ నుంచి తనను బహిష్కరిస్తానని అనుకోవడం లేదన్నారు. అంతర్గతంగా మాట్లాడాలని తనకు చెప్పినవారు తాను రహస్యంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. పార్టీలో నెలకొన్న సమస్యలు, పుట్టుకొస్తున్న కోవర్టుల గురించే తాను అధినేతకు లేఖ రాశానని, ఇందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎన్నో ఆవేదనలు భరించలేకే ఈ లేఖ రాయాల్సి వచ్చిందని తెలిపారు. "నా మీద దృష్టి తగ్గించి, ముందు లేఖను లీక్ చేసిన వారిని పట్టుకోండి" అని పార్టీ అధిష్టానానికి ఆమె హితవుపలికారు. కేవలంఆపరేషన్ కగార్ >>2

# జూన్ 13 లోగా టీచర్ల 'సర్దుబాటు' బదలీలు

## 'వర్క్ అడ్జెస్ట్‌మెంట్' పేరుతో ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నపాఠశాలల నుంచి ఉపాధ్యాయులను.. ఎక్కువ పిల్లలు ఉన్నచోటకి బదలీ చేపట్టనున్నారు. వర్క్ అడ్జెస్ట్‌మెంట్ పేరుతో ఈ బదలీలను చేపట్టడానికి పాఠశాల విద్య మార్గదర్శకాలను జారీ చేసింది. జిల్లా కలెక్టర్లకు అధికారం ఇస్తూ మార్గదర్శకాలను జారీచేసింది. ఈ మార్గదర్శకాల ప్రకారం సర్దుబాటు ప్రక్రియను జూన్ 13 నాటికి పూర్తి చేసి.. జూన్ 30 నాటికి పాఠశాల విద్య డైరక్టరేట్‌కు వివరాలను అందించాలని ఉత్తర్వులో ఆదేశించింది. ప్రభుత్వం జారీ చేసిన సర్దుబాటు ఉత్తర్వులపై పలు ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతూ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో విద్యార్థులను చేర్చే సమయంలో విద్యార్థుల సంఖ్యను ఎలా ఫైనల్ చేస్తారని.. బడిబాట కార్యక్రమం పూర్తయిన తరువాత విద్యార్థుల సంఖ్య తెలుస్తుంది తప్ప అంతకంటే ముందే విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయా >>2



# వేములవాడ రాజన్న గోశాలలో 8 కోడెలు మృత్యువాత

2లో

# మూడు రోజులు వర్షసూచన

## పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే30:** తెలంగాణలో మరో 3రోజుల పాటు ఈదురు గాలులతోకూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీస్తాయని పేర్కొంది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్,మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఈదురుగాలులతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందనితెలిపింది. పైనపేర్కొన్న జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. జూన్1న ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్ నగర్‌తో పాటు సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు చెప్పింది. రాగల మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణంకంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చురుగ్గా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. మే 26న మహబూబ్‌నగర్‌లోకి ప్రవేశించిన నైరుతి రుతు పవనాలు ప్రస్తుతం అవి >>2

# అది డాటర్, సిస్టర్, బ్రదర్ సమస్య

## రాహుల్‌కి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి


శుక్రవారం మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే30:** సైన్యం విజయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అని కేంద్ర బొగ్గగనుల శాఖ మంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి అన్నారు.. నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అనిఅన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకువచ్చిందని ఎద్దేవాచేశారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పిఓకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పిఓకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. మోదీ సర్కార్ పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసిందని అన్నారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం మొత్తం చూసిందని పేర్కొన్నారు.
దేశమంతా గర్వపడే సైనిక చర్యలను ఒక పార్టీకి ఆపాదించడం సరికాదని హితవు పలికారు. సైన్యం సాధించిన విజయాలను దేశ ప్రజలందరూ పండుగలా జరుపుకుంటుంటే, రేవంత్ రెడ్డికి మాత్రం అవి బీజేపీ కార్యక్రమాలుగా కనిపించడం విడ్డూరంగా ఉందనిఅన్నారు. "మన ఎంపీలు పార్టీలకు అతీతంగా ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ వంటివి ఎందుకు చేపట్టాల్సి >>2



శుక్రవారం హైదరాబాద్‌లో గద్దర్ పదేళ్ల సినిమా అవార్డులను ప్రకటిస్తున్న మురళీమోహన్, దిల్‌రాజు తదితరులు

# గద్దర్ సినీ అవార్డులు

>> ఎంపికైన చిత్రాల వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ క్రమంలోనే రామ్‌చరణ్ రంగస్థలం సినిమాకు అవార్డు ప్రకటించారు. 2018లో విడుదలైన రెండో ఉత్తమ చిత్రంగా రంగస్థలాన్ని ఎంపిక చేశారు. మూడో ఉత్తమ చిత్రంగా కేరాఫ్ కంచరపాలెంను ఎంపిక చేశారు. ఇక 2014 నుండి 2023 వరకు ఏడాదికి ఒకటి చొప్పున ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నారు. ప్రతి ఏడాది మూడు సినిమాలకు అవార్డులను ప్రకటించారు. వీటితో పాటు, సినీ రంగానికి సేవలు అందించిన వారికి 6 ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. ఇక ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు.

**సంవత్సరాల వారీగా ఉత్తమ చిత్రాలు**

2014 సంవత్సరానికి సంబంధించి ప్రథమ ఉత్తమ చిత్రంగా రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రంగా పాఠశాల, మూడో ఉత్తమ చిత్రంగా అల్లుడు శీను, 2015కు సంబంధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ ఉత్తమ చిత్రాలుగా రుద్రమదేవి, కంచె, శ్రీమంతుడు, 2016కు గాను శతమానం భవతి, పెళ్లి చూపులు, జనతా గ్యారేజ్, 2017కు బాహుబలి-2, ఫిదా, ఘాజీ, 2018లో మహానటి, రంగస్థలం, కేరాఫ్ కంచరపాలెం, 2019లో మహర్షి, జెర్సీ, మల్లేశం, 2020లో అల వైకుంఠపురంలో, కలర్ ఫోటో, మిడిల్ క్లాస్ మెలోడీస్, 2021లో ఆర్ఆర్ఆర్, అఖండ, ఉప్పెన, 2022లో సీతారామం, కార్తికేయ-2, మేజర్, 2023 సంవత్సరానికి సంబంధించి మొదటి ఉత్తమ చిత్రంగా బలగం, రెండో ఉత్తమ చిత్రంగా హనుమాన్, మూడో ఉత్తమ చిత్రంగా భగవంత్ కేసరి ఎంపిక చేసినట్లు ప్రకటించారు. అలాగే ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డుకు నందమూరి బాలకృష్ణ, పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డుకు మణిరత్నం, బీఎన్‌రెడ్డి ఫిల్మ్ అవార్డుకు సుకుమార్, నాగిరెడ్డి-చక్రపాణి ఫిల్మ్ అవార్డుకు అట్లూరి పూర్ణచంద్రరావు, కాంతారావు ఫిల్మ్ అవార్డుకు విజయ్ దేవరకొండ, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డుకు యండమూరి వీరేంద్రనాథ్‌ను ఎంపిక చేసినట్లు జూరీ వెల్లడించింది.

## 'యంగ్ ఇండియా' స్కూళ్లు

>>జీ+1 ఫ్లోర్లతో 41,860 చదరపు అడుగులు,3 బీహెచ్‌కే ప్రిన్సిపల్ క్వార్టర్స్ నాలుగు యూనిట్లు ఒక బ్లాక్ గా జీ+1 ఫ్లోర్లతో 7,483 చదరపు అడుగులు, 2 బీహెచ్‌కే స్టాఫ్ క్వార్టర్లు 48 యూనిట్లు 1 బ్లాక్‌గా జీ+3 ఫ్లోర్లతో 61,378 చదరపు అడుగులు, 1 బీహెచ్‌కే క్వార్టర్లు 8 యూనిట్లు 1 బ్లాక్‌గా జీ+1 ఫ్లోర్లతో 7,324 చదరపు అడుగులతో మొత్తంగా 5,36,194 చదరపు అడుగుల వైశాల్యంతో ఒక్కో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం విశాలంగా జరగనుందని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ డిజైన్ల ఆధారంగా రేట్ల షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకుని అన్ని అంచనాలు అత్యంత పారదర్శకంగా తయారు చేస్తున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాలకు (ఐడిఓసి) నిర్ణయించిన రేట్లు.. ప్రస్తుత యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్లకు నిర్ణయించిన రేట్లను పరిశీలిస్తే ప్రతిపక్షాల విమర్శలు ఎంత పేలవమైనవో తెలిసిపోతుందని పేర్కొన్నారు. సిద్దిపేట (ఐడిఒసి)కి చదరపు అడుగుకు రూ.4,058, సిరిసిల్ల (సిరిసిల్ల)కి చదరపు అడుగుకి రూ.4,990, ములుగు (ఐడిఒసి) కి రూ.3,994, వరంగల్ ఈస్ట్ (ఐడిఓసి)కి రూ.4,875 గత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అత్యాధునిక మౌలిక వసతులతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణానికి చదరపు అడుగుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయించిన ధరకేవలం రూ.3,730 అని వివరించారు. గత ప్రభుత్వ కాలంలో రెండేళ్ల క్రితం చేపట్టినా ఏ నిర్మాణంతో పోల్చుకున్నా ప్రస్తుతం ఈ స్కూళ్లకు నిర్ణయించిన ధర చాలా తక్కువ. వెనుకబడిన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య, వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభిస్తున్న ఈ స్కూళ్ల నిర్మాణ విషయంలో ప్రభుత్వ ప్రయత్నాలను అభినందించడానికి బదులుగా ప్రతిపక్షం తప్పుడు కథనాను ప్రచారంచేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోందన్నారు.

# జూన్ 1న ఎడ్‌సెట్ పరీక్ష

**38,758 మంది దరఖాస్తు**

**రెండు సెషన్‌లలో పరీక్ష నిర్వహణ**

**కన్వీనర్ వెంకట్రామ్ రెడ్డి**


**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిఇడి కాలేజ్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2025 పరీక్షను జూన్ 1న నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 74పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎడ్‌సెట్-2025కి 38,758 మంది దరఖాస్తు చేసుకున్నారని ఎడ్‌సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ బైరు వెంకట్రామ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 7,218 మంది పురుషులుఉండగా, 31,539 మంది మహిళలున్నారు. పరీక్షను జూన్ 1న రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలనుంచి 12గంటలవరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు మరో సెషన్‌ను నిర్వహించనున్నారు. పరీక్షను సిబిటి విధానంలో నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబోమని.. పరీక్షా కేంద్రంలోనికి పరీక్షకు 2గంటల ముందునుంచే అనుమతించనున్నట్టు అధికారులు ప్రకటించారు.

## నీట్ పిజి పరీక్ష

>> జస్టిస్ సంజయ్ కుమార్, ఎన్‌వీ అంజరియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్లపై శుక్రవారం విచారణ జరిపింది. నీట్ పిజి-2025 పరీక్షను రెండు షిఫ్టులలో నిర్వహించడం పక్షపాతాన్ని సృష్టిస్తుందని ధర్మాసనం పేర్కొంది. ఏ రెండు ప్రశ్నపత్రాలు ఒకే స్థాయిలో కష్టంగా లేదా సులభంగా ఉంటాయని ఎప్పుడూ చెప్పలేమని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో నీట్ పిజి-2025 పరీక్షను ఒకే షిఫ్టులో నిర్వహించాలని సుప్రీంకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

## 2.10 లక్షల లబ్ధిదారుల ఎంపిక

>> కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్మిస్తాం"అని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇంటికి సంబంధించి ఏవైనా తప్పులు జరిగి ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కవిత ఎపిసోడ్ టీ కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. సిఎం రేవంత్ రెడ్డికి, రాహుల్ గాంధీకి మధ్య విభేదాలున్నాయని వచ్చిన ఆరోపణలు ఆయన కొట్టివేశారు. సీఎంను మారుస్తున్నారనే వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని రేవంత్ రెడ్డి పూర్తి కాలం పని చేస్తారన్నారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు.



సుప్రీం కోర్టు కొత్త న్యాయమూర్తులు శుక్రవారం ప్రమాణస్వీకారం చేసిన దృశ్యం

# సుప్రీంకోర్టు కొత్త జడ్జిల పదవీ స్వీకారం

**న్యూఢిల్లీ, మే 30:** దేశంలోని వివిధ హైకోర్టుల్లో పనిచేస్తున్న ముగ్గురు ప్రధాన న్యాయమూర్తులు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా శుక్రవారం ప్రమాణం చేసారు. కర్ణాటక హైకోర్టు చీఫ్‌జస్టిస్‌ఎన్‌వి అంజారియా, గౌహతి హైకోర్టు చీఫ్‌జస్టిస్ విజయ్ బిష్ణోయ్, బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లకు సుప్రీంకోర్టు జడ్జిలుగా పదోన్నతి కల్పించాలని కొల్లీజియం గత సోమవారం సిఫారసుచేసింది. వెంటనే వారి నియామకాలను కూడా కేంద్రం ఖరారుచేసింది. న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్ సోషల్‌మీడియాలో ఈ అంశాన్ని ప్రకటించారు. సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ బిఆర్ గవాయి శుక్రవారం వీరితో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు మాజీ చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా, న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ రిషికేశ్‌రాయ్‌ల పదవీవిరమణతో ఏర్పడిన ఖాళీలు వీరి నియామకంతో భర్తీ అయ్యాయి.

# షేక్ అవుతున్న పాక్

>> కున్నా ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తిలేదన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సంకల్పమే మనకు పెద్ద బలంగా మారిందని మోడీ వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద పెద్ద సంస్థలు యూపీ నుంచి వస్తున్నాయని, అమేథిలో ఏకే203 రైఫిల్ తయారీ ప్రారంభమైందని తెలిపారు. అణ్వాయుధాల బెదిరింపులకు భారత్ భయపడదని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన రీతిలో సమాధానం ఇవ్వడమే భారత సూత్రమని ప్రధాని చెప్పారు. దానికి ఎప్పుడు, ఎలా, ఎక్కడ దాడి చేయాలో సైన్యమే నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత స్వదేశీ ఆయుధాలు, మేక్ ఇన్ ఇండియా సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసింది. భారత ఆయుధాల్లోని బ్రహ్మోస్ క్షిపణి శత్రువుల భూభాగంలోకి దూసుకెళ్లి విధ్వంసం సృష్టించింది. ఈ బలం ఆత్మనిర్భర్ భారత్ సంకల్పం నుంచి లభించింది. ఒకప్పుడు తన భద్రత కోసం భారత్ ఇతర దేశాలపై ఆధారపడేది. దానిని మార్చేందుకు మేము కృషి చేశాం. మన రక్షణ అవసరాలు, ఆర్థిక వ్యవస్థకు మాత్రమే కాకుండా దేశ ఆత్మగౌరవానికి కూడా స్వావలంబనగా ఉండటం చాలా ముఖ్యం. అందుకే మేము ఆత్మనిర్భర్ భారత్ ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని మోడీ అన్నారు. అంతకుముందు పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన శుభం ద్వివేది కుటుంబాన్ని ప్రధాని మోడీ పరామర్శించారు. బిహార్ పర్యటన ముగించుకొని కాన్పూర్ చేరుకున్న ఆయన స్థానిక ఖేరీ విమానాశ్రయంలో బాధిత కుటుంబాన్ని కలిసి ఓదార్చారు. ప్రధానితో ముచ్చటిస్తున్న సమయంలో భావోద్వేగానికి గురయ్యామని శుభం ద్వివేది సోదరుడు, సౌరభ్ ద్వివేది అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి రెండు నెలల ముందే శుభం ద్వివేది వివాహం చేసుకున్నాడు. సెలవుల్లో కుటుంబ సభ్యులతో కలిసి జమ్మూకశ్మీర్ పర్యటనకు వెళ్లగా ఉగ్రవాదుల దాడిలో ఆయన ప్రాణాలు కోల్పోయారు

# 'సర్దుబాటు' బదలీలు

>> లనుకోవడం సరైంది కాదని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి. పాఠశాలలు ప్రారంభం కాకుండానే, విద్యార్థుల నమోదును పట్టించుకోకుండా జూన్ 13 నాటికే సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించడంలో ఆంతర్యం ఏమిటని సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, తరగతికొక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, సంఘాలు కోరుతూ ఉంటే .. ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు పేరిట ఇతర పాఠశాలలకు తరలించాలనే నిర్ణయం సరైంది కాదంటున్నాయి. 10 మంది లోపు ఒక ఉపాధ్యాయుడు, 11 నుండి 60 మంది వరకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉండాలని ఆదేశించడం సమంజసం కాదని సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. అనేక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 లోపే ఉంటుందని, ఉన్న ఉపాధ్యాయులను తొలగిస్తే తల్లిదండ్రులకు నమ్మకం ఎలా కలుగుతుందో అధికారులు ఆలోచించాలన్నారు. కనీసం 40 వరకు ఇద్దరు, 41 నుండి 60 వరకు ముగ్గురు, 61 నుండి 90 వరకు నలుగురు ఉండే విధంగా నిబంధనలు సవరించాలని సంఘాలు కోరుతున్నాయి. పిల్లల్ని పెంచమంటూ టీచర్లను తొలగిస్తారా? అంటూ సర్దుబాటు ఉత్తర్వులపై టిఎస్ యుటిఎఫ్ మండిపడుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, అభ్యసనా సామర్థ్యాలను పెంచాలని అందుకు ఉపాధ్యాయులే బాధ్యత వహించాలని చెప్పిన అధికారులు.. సర్దుబాటు పేరిట ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను లేకుండా చేయడం దారుణమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, ప్రధాన కార్యదర్శి వెంకట్ విమర్శించారు. ప్రభుత్వం జారీ చేసిన సర్దుబాటు ఉత్తర్వులు ప్రాథమిక విద్యా రంగానికి గొడ్డలి పెట్టని, దానిని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

# 'మిస్ వరల్డ్' ఫైనల్స్ నేడే

>> గాణలో ప్రముఖ పర్యాటక,ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించారు. తెలంగాణ జరూర్ ఆనా నినాదాన్ని ప్రపంచవ్యాప్తం చేశారు. మిస్ వరల్డ్ 2016 స్టెఫానీ డెల్ వాలె, భారతీయ ప్రెజెంటర్ సచిన్ కుంభర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తారు.బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ ఫైనల్స్‌లో స్టేజ్ పైన లైవ్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు.ప్రముఖ మానవతావాది, నటుడు సోనూ సూద్‌కు మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డు ప్రధానం చేయనున్నారు. ఆయన ఫైనల్స్‌కు న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరిస్తారు. ఇతర జ్యూరీలుగా సుధా రెడ్డి, డాక్టర్ కారినా టర్రెల్ (మిస్ ఇంగ్లాండ్ 2014), మిస్ వరల్డ్ సిఇఒ జూలియా మోర్లీ ఉన్నారు. మిస్‌వరల్డ్ 2017, బాలీవుడ్ నటి మనుషి చిల్లర్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు.ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం భారతదేశంలో సోనీ లివ్‌లో లైవ్ స్ట్రీమ్ అవుతుంది,కొన్ని దేశాలలో జాతీయ టెలివిజన్‌లో ప్రసారం అవుతుంది, ప్రపంచవ్యాప్తంగా మిస్ వరల్డ్ వెబ్‌సైట్ ద్వారా హై డెఫినిషన్‌లో అందుబాటులో ఉంటుంది.ఫైనల్స్‌లో ఎంపిక విధానం 108 మంది పోటీదారుల నుండి, ప్రతి ఖండం (అమెరికా కరీబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా ఓషియానియా) నుండి 10 మంది సెమీఫైనలిస్టులు, మొత్తం 40 మంది క్వార్టర్ ఫైనల్స్‌కు చేరతారు. కొందరు పోటీదారులు ఫాస్ట్‌ట్రాక్ ఛాలెంజ్‌ల ద్వారా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు,వారి వివరాలు ఇలా ఉన్నాయి. అమెరికా కరీబియన్: హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా అన్నాలిసే నాంటన్ (ట్రినిటాడ్ టొబాగో), టాప్ మోడల్ ద్వారా ఆరెలీ జోకిమ్ (మార్టినిక్),బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా వలెరియా పెరెజ్ (ప్యూర్టో రికో), మల్టీ మీడియా అవార్డు ద్వారా మైరా డెల్గాడో (డొమినికన్ రిపబ్లిక్).ఆఫ్రికా: హెడ్ టూ హెడ్ ఛాలెంజ్ ద్వారా ఫైత్ బ్వాల్యా (జాంబియా),టాప్ మోడల్ ద్వారా సెల్మా కమన్య (నమీబియా), బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా నటాషా న్యోన్యోజి (ఉగాండా),మల్టీ మీడియా అవార్డు ద్వారా ప్రిన్సెస్ ఇస్సీ (కామెరూన్).యూరప్: స్పోర్ట్ ఛాలెంజ్ ద్వారా ఎలిసే రండ్మా (ఎస్టోనియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్ తో పాటు బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా మిల్లీ మే ఆడమ్స్ (వేల్స్), టాప్ మోడల్ ద్వారా జాస్మిన్ గెర్హార్డ్ట్ (ఐర్లాండ్), మల్టీ మీడియా అవార్డ్ ద్వారా ఆండ్రియా నికోలిచ్ (మాంటెనెగ్రో).ఆసియా ఓషియానియా టాలెంట్ అండ్ బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా మోనికా కెజియా సెంబిరింగ్ (ఇండోనేషియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా ఇడిల్ బిల్గెన్ (టర్కీ), టాప్ మోడల్ ద్వారా నందిని గుప్తా (భారతదేశం),మల్టీ మీడియా అవార్డుద్వారా ఓపల్ సుచాతా (థాయిలాండ్). మిగిలిన సెమీఫైనలిస్టులు వ్యక్తిగత ఇంటర్వ్యూల తర్వాత జడ్జ్‌ల ప్యానెల్‌ద్వారా ఎంపిక చేయబడతారు, మరియు ఫైనల్ షో సమయంలో వెల్లడిస్తారు.క్వార్టర్ ఫైనల్స్ నుండి, ప్రతి ఖండం నుండి టాప్5,ఆ తర్వాత టాప్ 2, చివరిగా 4 ఖండ విజేతలు ఎంపికవుతారు.వారు చివరి ప్రశ్నకు సమాధానం ఇవ్వడం ద్వారా కొత్త మిస్ వరల్డ్‌ఎన్నికవుతుంది.ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా (71వ మిస్ వరల్డ్) కొత్త మిస్ వరల్డ్ విజేతకు కిరీటం అందజేస్తారు.మిస్ వరల్డ్ ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ప్రభావవంతమైన ఫెస్టివల్‌గా ప్రతీయేటా నిలుస్తోంది. కేవలం అందచందాలకే ప్రాముఖ్యత కాకుండా, ఈ కార్యక్రమం తెలివితేటలు, సామాజిక న్యాయం, సాంస్కృతిక మార్పిడి, ఉద్దేశ్యం, నాయకత్వ లక్షణాల ద్వారా మహిళలను సాధికారతను చేస్తుంది.

# మూడు రోజులు వర్షసూచన

>> విస్తరించాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమైపోయారు. పొలాలను చదును చేసి విత్తనాలు పెట్టడం చేస్తున్నారు. రుతుపవనాలు ముందుగా ప్రవేశించడంతో అక్కడక్కడా పంట పొలాల్లో ఆరుద్ర పురుగులు సైతం దర్శనమిచ్చాయి. ఆరుద్ర పురుగులు కనపడటంతో వ్యవసాయం చేయడానికి శుభ సూచికగా రైతులు భావిస్తారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిన తర్వాత మొదటిసారిగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ముందుగా ప్రవేశించాయి. దాదాపు 17 రోజులు ముందుగానే ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకాయి. ముందుగా అనుకున్న తేదీల ప్రకారం జూన్ 10న నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశిస్తాయని అంచనా వేశారు. కానీ అంతకంటే దాదాపు రెండు వారాలు ముందుగానే రాష్ట్రంలోకి ప్రవేశించాయి.

# నా జెండా, అజెండా బిఆరెస్సే

>> గురించి మీడియాతో మాట్లాడుతూ... ఈ ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌ను తప్పు బట్టడంతో పాటు నంబాల కేశవరావు వంటి మావోయిస్టు నేతల మృతదేహాలను ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.ఆపరేషన్ కగార్‌ను ఆపాలని కోరినా బిజెపి ప్రభుత్వం మారణకాండ కొనసాగించిందని ధ్వజమెత్తారు. అంతిమ సంస్కారాల కోసం మావోయిస్టు నంబాల మృతదేహాన్ని కుటుంబానికి ఇవ్వాలన్న కనీస సంస్కారం లేని పార్టీ బిజెపి అని వ్యాఖ్యానించారు. అలాగే సరస్వతీ పుష్కరాల్లో స్థానిక ఎంపీ వంశీని అవమానించారని... దీంతో కాంగ్రెస్ పార్టీలో దళిత వ్యతిరేకత బయట పడిందన్నారు. దళితుడు కాబట్టే డిప్యూటీ సీఎంను యాదాద్రిలో కింద కూర్చొబెట్టారని పేర్కొన్నారు. తనను కూడా పుష్కరాలకు ఆహ్వానించలేదని.. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. కేవలం రెండు నిమిషాల్లోనే ఎమ్మెల్సీ కవిత తన మీడియా సమావేశాన్ని ముగించారు.
మంచిర్యాల జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటనపై బిఆర్ఎస్ అధిష్టానం పూర్తిస్థాయిలో నిఘా పెట్టింది. పార్టీకి సంబంధించి నేతలు ఎవరెవరు వెళ్తున్నారనే దానిపై ఆరా తీసింది. సొంత మీడియా ప్రతినిధులతో పర్యటన మొత్తాన్ని చిత్రీకరించాలని ఆదేశించింది. న్యూస్ అవసరం లేదని.. కవిత వెంట ఎవరెవరు ఉన్నారో వివరాలు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే పార్టీకి సంబంధించి నాయకులు ఎవరూ కూడా కవిత పర్యటనకు హాజరుకాకుండా ఆమెకు పెద్ద షాకిచ్చారు. కవిత టిజిబికె అధ్యక్ష హోదాలో ఉన్న సమయంలో ఆమె వెంట తిరిగిన వందలాది మంది కార్మిక నేతలు, బిఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా కవిత పర్యటనవైపు కన్నెత్తి చూడలేదు. మర్యాదపూర్వంగానూ నేతలు మొహం చూపలేదు. కేవలం దాసరి ఉష మాత్రమే కాసేపు వచ్చి వెళ్లినట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కవిత పర్యటనకు దూరంగా ఉన్నారు. కేవలం జాగృతి కార్యకర్తలతో కలిసి మాత్రమే జిల్లాలో ఎమ్మెల్సీ పర్యటించారు. దీన్ని బట్టి బిఆర్ఎస్ నుంచి కవిత బయటకు వెళితే ఆమె వెంట ఎవరూ వెళ్లరన్నది తేలింది. అంతేకాకుండా మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పార్టీలో పరిణామాలు, తనకు జరిగిన అవమానాల గురించి కవిత చెప్పుకొచ్చారు. గత పదేళ్లుగా క్షోభను అనుభవిస్తున్నానని తెలిపారు. కాగా, మీడియా ముందుకు వచ్చిన సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రస్తావన లేకుండానే ముగించేశారు. మీడియాతో ఆమె ఆచితూచీ మాట్లాడారు.

# సిస్టర్, బ్రదర్ సమస్య

>> వచ్చిందో వివరిస్తున్నారు. ఇంతకీ, పీఓకేను పాకిస్థాన్‌కు అప్పగించింది ఎవరు?" అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి వల్లే పీఓకే అంశం ఇప్పటికీ రావణకాష్టంలా రగులుతూనే ఉందని ఆయన ఆరోపించారు. గతంలో ఉగ్రవాదులు దాడులకు పాల్పడినప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు కేవలం సంతాప ప్రకటనలతో సరిపుచ్చాయని కిషన్ రెడ్డి విమర్శించారు. కానీ, నరేంద్ర మోదీ ప్రభుత్వం అలా వ్యవహరించలేదని, పాకిస్థాన్ భూభాగంలోకి ప్రవేశించి మరీ సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించిందని గుర్తుచేశారు. "పహల్గామ్ దాడి అనంతరం పాకిస్థాన్‌కు ఎలాంటి నరకాన్ని చూపించామో యావత్ ప్రపంచం చూసింది" అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ భద్రత, సైనిక చర్యల విషయంలో రాజకీయాలు చేయడం తగదని ఆయన సూచించారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ వ్యవహారంపై ఆయన స్పందించారు. ఈ మొత్తం వ్యవహారాన్ని కెసిఆర్ కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత సమస్యగా అభివర్ణించారు. ఈ వ్యవహారంతో బిజెపికి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. "ఇది పూర్తిగా డాడీ.. డాటర్, సిస్టర్.. బ్రదర్ మధ్య నడుస్తున్న సమస్య. వారి కుటుంబానికి సంబంధించిన వ్యవహారంలో, వాళ్లు ఆడుతున్న డ్రామాలో బిజెపి భాగస్వామి కాదు, కాబోదు"అని తేల్చిచెప్పారు. ఈ అంశంపై బిజెపి నాయకులు ఎవరూ స్పందించవద్దని కూడా ఆయన సూచించారు. తెలంగాణ ప్రజానీకానికి సైతం ఈ వివాదంతో ఎటువంటి సంబంధం లేదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేసేందుకు చర్చలు జరుగుతున్నాయన్న ప్రచారంపై కూడా ఆయన ఘాటుగా స్పందించారు. "అసలు ఎవరు ఎవరితో చర్చలు జరిపారో బహిరంగంగా వెల్లడించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

# 1800 దాటిన కరోనా కేసులు

**న్యూఢిల్లీ, మే 30:** కరోనా ప్రపంచాన్ని మరోసారి అతలాకుతలం చేస్తోంది. అమెరికా, సింగపూర్, హాంకాంగ్, థాయిలాండ్ దేశాలలో ఇప్పటికే పలు ఆసుపత్రులు కరోనా కేసులతో నిండిపోయాయి. క్రమంగా భారతదేశంలో కూడా కరోనా వేగంగా వ్యాప్తి చెందుతోంది. దేశంలో 1,828 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. 15 మంది కరోనాతో మృతి చెందారు. అందులో ఆరుగురు మహారాష్ట్రకు చెందిన వారు ఉన్నారు. గుజరాత్‌లో గురువారం ఆరు కొత్త కేసులు నమోదయ్యాయి. వారిలో 8 నెలల శిశువు కూడా ఉంది. ప్రస్తుతం ఆ శిశువు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. కేరళలో మొత్తం 727 యాక్టివ్ కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్రంలో ఓమిక్రాన్ జెఎన్ వేరియంట్ ఎల్ఎఫ్7 కేసులు పెరుగుతున్నాయని ముఖ్యమంత్రి విజయన్ ధృవీకరించారు. దేశవ్యాప్తంగా పెరుగుతోన్న కరోనా నవరినుంచి మహారాష్ట్ర కోవిడ్ పరీక్షలు నిర్వహించగా మొత్తం ఇప్పటి వలరకు 9,500 కి పైగా కేసులు నమోదు అయ్యాయి. గురువారం ఒక్క రోజే 79 కొత్త కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది.
ముంబైలో 373 కేసులుపెరిగాయి. జమ్మూ కాశ్మీర్‌లో గురువారం రెండు కొత్త కేసులు నిర్ధారించారు. అటు ఏపీలోనూ కరోనాకేసులు నమోదు అవుతున్నాయి. దేశ వ్యాప్తంగా క్రమంగా కరోనా కేసులు పెరుగుతునే ఉన్నాయి.కరోనాలో అనేక కొత్త రకాలు వస్తున్నాయని జూబీవీ ఇటీవల తెలిపింది. వీటిలో ఎన్బీ.1.8.1, జెఎన్.1, కెపి.2 వంటి వేరియంట్‌లు ఉన్నాయి. ఇవి ఓమిక్రాన్ వేరియంట్‌లు. ఎన్బీ.1.8.1, వేరియంట్ ప్రస్తుతం చైనా, అమెరికా తోపాటు కొన్ని యూరోపియన్ దేశాలలో వేగంగా వ్యాప్తి చెందుతోంది.

# వేములవాడ రాజన్న గోశాలలో 8 కోడెలు మృత్యువాత

## ఆందోళన వ్యక్తం చేస్తున్న భక్తులు



మృతిచెందిన గోవులను ఖననం చేస్తున్న దృశ్యం

**వేములవాడ, మే 30, ప్రభాతవార్త:** పరిమితికి మించి గోశాలలో కోడెలు అధికారుల నిర్లక్ష్యం తోనే కోడెలు మృత్యువాత పడుతున్నాయని భక్తుల ఆరోపవేములవాడ రూరల్ ప్రభాతవావేములవాడ తిప్పాపూర్‌లో ఉన్న రాజన్న గోశాలలో పెద్ద ఎత్తున కోడెలు మృతి చెందడం పట్ల రాజన్న భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గురువారం మృతిచెందిన కోడెలను అర్ధరాత్రి మూల వాగులో ఎవరికి తెలియకుండా గోశాల సిబ్బంది ఖననం చేశారు. కోడె మొక్కు ద్వారా ఆలయానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తున్న కోడెలను కాపాడాల్సిన ఆలయ అధికారులు పట్టించుకోవడం లేదు దేశంలో ఎక్కడా లేని విధంగా వేములవాడ రాజన్న ఆలయంలో శివుని వాహనం నందిని దేవుడిలా కొలుస్తూ మొక్కులుచెల్లించుకునే ఆనవాయితీ వేములవాడ రాజన్న ఆలయంలో ఉంది. ప్రస్తుతం వేములవాడ రాజన్న ఆలయ అధికారుల నిర్లక్ష్యంతో శివుని వాహనమైన కోడె మృత్యు ఘోషతో విలవిలలాడుతోంది. రాజన్నకు భక్తులుసమర్పించిన నిజకోడెలు తిప్పాపూర్‌లోని గోశాలకు తరలిస్తుండగా ప్రస్తుతం అవి పరిమితికి మించి ఉండడంతోపాటు పర్యవేక్షణ లోపం వాటికి శాపంగా మారింది. నిత్యంపదులసంఖ్యలో స్వామివారి గోశాలలోని కోడెలు మృత్యువాత పడుతుండగా ఆలయ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా ఖననం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయంలో కోడె మొక్కుఅత్యంత పవిత్రమైనదిగా భక్తులు భావిస్తుంటారు. ఏటా స్వామివారికి ఈ కోడెమొక్కుపై 25 కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుంది. అయితే భక్తులు సమర్పించిన కోడెలను రైతులకు అందజేసే విధానం ఉండగా పలు అవకతవకలకు పాల్పడంతో గత ఆరుమాసాలుగా పంపిణీని ఆలయ అధికారులు నిలిపివేశారు. ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం, పరిశీలించి వ్యక్తిగతంగా వాటిని సంరక్షిస్తానని అఫిడవిట్ తీసుకొని అప్పగించే విధానం ఉండగా ,పెద్ద మొత్తంలో కోడెలు ఒకరికిఅప్పగించగా వివాదానికి దారి తీసింది. ప్రస్తుతం స్వామివారికి భక్తుల సమర్పిస్తున్న కోడేలను తిప్పాపూర్ గోశాలలో ఉంచుతున్నారు. ఆ గోశాలలో సుమారు 600 వరకు కోడెలు ఉండే వసతి సౌకర్యాలు ఉండగా ప్రస్తుతం రాజన్న గోశాలలో 1200 పైగా కోడెలు ఉండడంతో సరియైన వసతి సౌకర్యం లేక మృత్యు వాత పడుతున్నట్లుగా భక్తులు ఆరోపిస్తున్నారు. కోడెల సంరక్షణలో రాజన్న ఆలయ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 31-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
పంచమి రా.8.22
పుష్యమి రా.9.13
వర్జ్యం ఉ.10.16-11.54
దు.తె.5.35-7.15
శుభసమయం :ఉ.6.15-6.50
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

మేషం : కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్యం జాగ్రత్త.

వృషభం :ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. నూతన విషయాలు తెలుసుకుంటారు. వస్తు వస్త్రాల లాభాలు.

మిథునం: కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

కర్కాటకం: గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

సింహం: ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావనవుంటుంది.

కన్య :ఋణాలు తీరి ఊరట చెందుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

తుల : వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

వృశ్చికం: వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. వివాదాలకు దూరంగావుండండి.

ధనుస్సు:నూతన పరిచయాలు పెరుగుతాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వస్తులాభం.

మకరం:ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు.

కుంభం: ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు. విలువైన వస్తువులు సేకరణ.

మీనం : దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 3.92 లక్షల కోట్ల డాలర్లకు పెరిగిన భారత్ జిడిపి

## నాలుగో త్రైమాసికంలో 7.4% వృద్ధి నమోదు




**న్యూఢిల్లీ, మే 30:** భారత ఆర్థిక వ్యవస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో పటిష్టమైన వృద్ధిని చూపించింది. స్థూల దేశీయోత్పత్తి(జిడిపి) నాలుగోత్రైమాసికంలో 7.4శాతంగా ఉందని ప్రభుత్వం ప్రకటించింది. మూడోత్రైమాసికంలో 6.2శాతం నుంచి గణనీయంగా పెరిగింది. నిర్మాణ రంగం, ప్రజాపాలన, ఆర్థికసేవల రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధించినట్లు కేంద్ర అర్థ గణాంక శాఖ ప్రకటించింది. జిడిపి వృద్ధి మొత్తం పూర్తి సంవత్సరానికి గాను 6.5శాతంగా ఉందని వెల్లడి అయింది. నాలుగో త్రైమాసికంలో జిడిపి వృద్ధి ఆర్థికవేత్తల అంచనాలను అధిగమించి నమోదయింది. ఏడు శాతానికి అటు ఇటుగా ఉంటుందన్న అంచనాలకు అనుగుణంగానే ఉందని వారి అంచనాలు బ్రేక్ చేసిందని అర్థగణాంకశాఖ వెల్లడించింది. నాలుగోత్రైమాసికంలో నిర్మాణరంగం 10.8శాతం వృద్ధితో ఉంటే ప్రజాపాలన, రక్షణరంగం పరిధిలో 8.7శాతం వృద్ధి నమోదయింది. ఇక ఆర్థికసేవలపరంగా 7.8శాతం వృద్ధినమోదుచేయడంతో ప్రభుత్వ రంగపరంగా పటిష్టమైన వృద్ధి ఉందని తేలింది. ఇక ప్రైవేటురంగంలో వినియోగవ్యయం 7.2శాతంగా ఉంది. డిమాండ్ పెరుగుతున్నట్లు గమనించింది. అదేవిధంగా పెట్టుబడులు కూడా నాలుగోత్రైమాసికంలో 9.4శాతం పెరిగాయి. వాణిజ్యరంగంలో మరింత వృద్ధి ఉంటుందన్న నమ్మకం ఇన్వెస్టర్లలో పెరుగుతోందని మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఇక వ్యవసాయ రంగపరంగా 5.0శాతం వృద్ధిఉంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో 0.8శాతంనుంచి గణనీయంగాపెరిగింది. స్థూల దేశీయోత్పత్తి 2025 ఆర్థికసంవత్సరంలో 9.8శాతం పెరిగి 330 లక్షలకోట్లకు చేరింది. డాలర్లపరంగాచూస్తే 3.92 లక్షలకోట్ల డాలర్లుగా ఉంది. డాలర్తో రూపాయి మారకం విలువలు 84 చొప్పున గణిస్తేనే ఈ మొత్తం ఉంటుంది. 2025లో వాస్తవ జిడిపి 187.97 లక్షలకోట్లుగా ఉంది. రూ.176.51 లక్షలకోట్లుగా ముందుసంవత్సరంలో నమోదయితే ఈసారి గణనీయంగా పెరిగింది. నాలుగో త్రైమాసికంలో నామమాత్రపు జిడిపి వృద్ధి 10.8శాతంగా ఉంది. వాస్తవ వృద్ధి, ద్రవ్యోల్బణ ఒత్తిడులున్నప్పటికీ గణనీయంగా పెరిగింది. 4వ త్రైమాసికంలో భారత్ శరవేగంగా వృద్ధిచెందుతున్న దేశంగా రికార్డుల్లోకెక్కింది. ప్రభుత్వ వ్యయం గణనీయంగాపెరిగింది. మౌలిక వనరులు, రక్షణరంగానికి పెరుగుతుండటంతో డిమాండ్ కూడా అదేరీతిలో పెరుగుతోంది. దీనికితోడు ప్రైవేటు పెట్టుబడులు పెరగడం, గ్రామీణప్రాంతాలనుంచి డిమాండ్ పెరుగుతుండటంతో 2026 వృద్ధికి కీలకంగా మారుతున్నట్లు ఆర్థికవేత్తలు అంచనాలు వేస్తున్నారు.


**విధి సాహిత్య ప్రకాశన్**
**శాసన & న్యాయ మంత్రిత్వ శాఖ**
భారత ప్రభుత్వం
**No. A-12019/11/2023-VSP-(A)**

I.L.I బిల్డింగ్,
భగవాన్ దాస్ రోడ్,
న్యూఢిల్లీ-110001,
తేదీ: 08వ మే, 2025

**ఉద్యోగ ఖాళీ భర్తీ ప్రకటన**

శాసన మరియు న్యాయ మంత్రిత్వ శాఖ, లెజిస్లేటివ్ విభాగం, విధి సాహిత్య ప్రకాశన్, (క్రింది ఉద్యోగాలను డిప్యుటేషన్‌పై (సంక్షిప్త టెరమ్ కాంట్రాక్ట్ కలుపుకొని) భర్తీ నిమిత్తం దరఖాస్తులు కోరుతోంది. (i) చీఫ్ ఎడిటర్-01 (ఒకటి), (ii) ఎడిటర్-02 (రెండు), (iii) అసిస్టెంట్ ఎడిటర్-07 (ఏడు), (iv) పర్సనల్ అసిస్టెంట్-05 (ఐదు) మరియు అకౌంటెంట్-01 (ఒకటి). అర్హతా ప్రమాణం మరియు ఇతర సంబంధిత వివరాలకు, దయచేసి వెబ్‌సైట్ https://legislative.gov.in/notice-category/recruitments/ పై అందుబాటులో ఉన్న సవివర సర్క్యులర్ సంప్రదించండి. దరఖాస్తుల స్వీకరణకు ముగింపు తేదీ ఎంప్లాయ్‌మెంట్ న్యూస్ మరియు వార్తా పత్రికల Pan ఇండియాలో ఈ ప్రకటన యొక్క ప్రచురణ తేదీ నుండి 45 రోజులు.

సం/- (ఉత్తమ్ ప్రకాష్)
డైరెక్టర్

CBC 24304/11/0002/2526


## దళితబంధు అక్రమాలపై విచారణకు సిఎంకు 'గుడ్ గవర్నెన్స్' లేఖ

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** దళితుల అభివృద్ధికై గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న 'దళితబంధువు' పథకం క్షేత్రస్థాయిలో అక్రమాలు వెలుగుచూస్తున్నాయని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆరోపించింది. విచారణ జరిపిస్తే మోసాలు బయటపడతాయని సంస్థ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. మూడేళ్ల క్రితం రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో దళితబంధు అమలు చేసేందుకు రూ.17,700కోట్లు బడ్జెట్‌లో కేటాయించారని, అయితే ఐదేళ్లలో రూ.1.7లక్షల కోట్లతో లబ్ధిదారులకు అందించాలని నిర్ణయించిందని వివరించారు. ఎంపిక విషయంలో కలెక్టర్లు కాకుండా రాజకీయ నేతలతో చేయడంతో అనుచరులకు ఇచ్చినట్లు విమర్శలు ఉన్నాయని పేర్కొన్నారు. అసలు లబ్ధిదారులకు అందకపోవడంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంతో చెడు ప్రచారం జరిగే అవకాశం ఉందని వెల్లడించారు. దళితబంధు పథకాన్ని మొదటగా తుర్కపల్లి మండలం, వాసాలమర్రి గ్రామంలో అమలు చేశారు. ఇక్కడ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విచారణ చేయగా 52 కుటుంబాలు ఉంటే 73 మందికి అందజేసినట్లు అధికార లెక్కలు ఉండడంతో మోసాలకు పాల్పడుతున్నారని నిర్ధారణకు వచ్చినట్లు లేఖలో ప్రస్తావించారు. అయితే ఇవే అక్రమాలు రాష్ట్రమంతాట ఉండొచ్చనే అభిప్రాయంతో సమగ్ర విచారణ చేయించి అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని పద్మనాభరెడ్డి కోరారు.

# కమల్‌హాసన్ 'థగ్‌లైఫ్' సినిమాపై కర్ణాటకలో నిషేధం

**బెంగుళూరు, మే 30 :** ప్రముఖ నటుడు కమల్ హాసన్ థగ్ లైఫ్ చిత్రం విడుదలపై కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కెఎఫ్‌సిసి) సంచలన నిర్ణయం తీసుకుంది. కర్ణాటకలో సినిమా విడుదలపై నిషేధం విధిస్తున్నట్లు శుక్రవారం నాడు ప్రకటించింది. తమిళం నుంచి కన్నడం పుట్టిందంటూ గత వారం చెన్నైలో జరిగిన ఆడియో ఫంక్షన్‌లో కమల్ వ్యాఖ్యానించడంపై కన్నడ సంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కమల్ క్షమాపణ చెప్పాలంటూ నిరసనలు వెల్లువెత్తాయి. అయితే, ఇందుకు కమల్ నిరాకరించారు. తన వ్యాఖ్యల్లో తప్పు ఉంటే క్షమాపణ చెప్పేవాడనంటూ ఆయన స్పందించడంతో కేఎఫ్‌సీసీ తాజా నిర్ణయం తీసుకుంది. దీనిపై కేఎఫ్‌సీసీ ప్రతినిధి గోవిందు మాట్లాడుతూ కమల్ తన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పేంత వరకూ సినిమా విడుదలను నిలిపివేయాలని కర్ణాటక రక్షణ వేదిక, ఇతర కన్నడ సంస్థలు గట్టిపట్టుతో ఉన్నాయని, దీంతో సినిమా విడుదలపై నిషేధం విధించాలని నిర్ణయించామని చెప్పారు. కమల్ ఇంతవరకూ తన మాటల్లో ఎక్కడా సారీ చెప్పలేదని, దీంతో కన్నడ రక్ష వేదక, ఇతర కన్నడ సంస్థలు చేస్తున్న డిమాండ్‌కు తాము కట్టుబడి ఉంటామని చెప్పారు. కాగా, కన్నడ ప్రతినిధులతో సమావే శానంతరం కేఎఫ్‌సీసీ అధ్యక్షుడు ఎం.నరసింహులు మాట్లాడారు. సినిమాపై నిషేధం విధించాలని పలు కన్నడ సంస్థలు డిమాండ్ చేయడంతో వారితో తాము చర్చించామని, కమల్ తప్పుగా మాట్లాడినట్టు ఏకీభవిస్తున్నామని చెప్పారు. ఆయనను కలిసి మాట్లాడేందుకూ సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. మరోవైపు, కమల్ హాసన్ తన వ్యాఖ్యలు కేవలం ప్రేమతో చేసినవేనని, ఇందులో ఎలాంటి ఉద్దేశాలు లేవని వివరణ ఇచ్చారు. కర్ణాటక, ఆంధ్ర, కేరళపై తనకు ఎంతో అభిమానం ఉందని, వేరే ఎజెండాలు ఉన్న వారే తనను అనుమానించి అవమానిస్తున్నారని అన్నారు. నిజానికి భాష గురించి చెప్పే అర్హత రాజకీయ నాయకులకు ఉండదని, చరిత్రకారులు, పురావస్తు శాస్త్రజ్ఞులు, భాషా పండితులకే చెప్పే అర్హత ఉంటుందన్నారు.




**No. 47/2/2023-Admn.I**
భారత ప్రభుత్వం
**నవ మరియు పునరుత్పాదన ఇంధన మంత్రిత్వ శాఖ**
అటల్ అక్షయ్ ఊర్జా భవన్, CGO కాంప్లెక్స్ ఎదుట,
లోధీ రోడ్, న్యూఢిల్లీ-110 003

నవ మరియు పునరుత్పాదన ఇంధన మంత్రిత్వ శాఖ, డిప్యుటేషన్/సంక్షిప్త టెరమ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన, సైంటిస్ట్ 'F'కు లెవెల్ 13A (రూ.131100-216600/-)లో, సైంటిస్ట్ 'G'కు లెవెల్ 14 (రూ.144200-218200/-)లో, సైంటిస్ట్స్ 'F' (03 ఉద్యోగాలు) మరియు సైంటిస్ట్స్ 'G' (03 ఉద్యోగాలు) భర్తీ నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఉద్యోగ ఖాళీల పూర్తి వివరాల సర్క్యులర్, నవ మరియు పునరుత్పాదన మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ **"www.mnre.gov.in"** పై అందుబాటులో ఉంది.

దిగువ చిరునామాకు నిర్దేశిత నమూనాలోని దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ, ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ఈ ప్రకటన యొక్క ప్రచురింపబడిన తేదీ నుండి 21 రోజులు.

సం/- అండర్ సెక్రటరీ టు ది గవర్నరమెంట్ ఆఫ్ ఇండియా

CBC 28101/11/0004/2526


# ఎస్టీల కోసం కేంద్రం రూ. 15,830 కోట్లు ఖర్చు చేస్తామడం హర్షణీయం

## పిఎం జన్‌మన్ ధర్తీ జనజాతీయ ఉత్కర్ష సమావేశంలో మంత్రి సీతక్క

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ట్రైబల్ ప్రాంతాల్లో అభివృద్ధి కోసం, విద్య వైద్యం, జీవనోపాధి, మౌళిక వసతుల కల్పన కోసం 17 లైన్ డిపార్టమెంట్లను సమన్వయం చేసే ప్రయత్నం అభినందనీయమని, 63 వేల 843 గ్రామాలు, 5 కోట్ల మంది ఎస్టీల కోసం ఏటా 15830 కోట్లను ఖర్చు చేసేందుకు కేంద్రం ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం పిఎం జన్మన్ ధర్తీ జనజాతీయు ఉత్కర్ష సమావేశం హైదరాబాద్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం గిరిజనులు, ఆదివాసీ ప్రాంతాలు, ఎజెన్సీ ఏరియాల అభివృద్ధి కోసం రాష్ట్రంలో పలు శాఖలతో సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఎస్టీ పాపులేషన్ అధికంగా ఉన్న ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, నాగర్ కర్నూల్ జిల్లాల ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల కృషి, కేంద్ర ప్రభుత్వాల చేయుతతో మైధాన ప్రాంతాల్లోని ఎస్టీలు అభివృద్ధి చెందుతు న్నారు. కాని ఎజెన్సీ ఏరియాల్లోని ఆదివాసీలు, ప్రిమిటివ్ ట్రైబ్స్ అభివృద్ధికి అటంకాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారి అభివృద్ధి పట్ల చిత్త శుద్ధి ఉన్నా అటవి చట్టాలు, అభయారణ్య చట్టాలు ప్రధాన అడ్డంకిగా మారాయని, అటవి శాఖ అధికారులతో చర్చలు జరుపుతున్నా అభివృద్ధి ముందుకు సాగడం లేదన్నారు. 1980కి ముందున్న గ్రామాల్లో అభివృద్ధికి అడ్డు చెప్పోద్దని అటవి చట్టాలు చెబుతున్నా..కేంద్ర ప్రభుత్వం నుంచి చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్న భయంతో ఫారెస్టు అధికారులు అభివృద్ధి పనులు ముందుకు సాగనీయడం లేదన్నారు. అభివృద్ధి వర్సెస్ అన్న అటవి చట్టాలు అన్నట్లుగా పరిస్థితిగా మారిందని, ములుగు నియోజకవర్గమే బెస్ట్ ఎగ్జాంపుల్. ములుగులో 77ఫారెస్ట్ ఉంది. అందుకే ములుగును ట్రైబల్ క్యాపిటల్ ఆఫ్ తెలంగాణ గా పిలుస్తారు. అక్కడ కూడా అభివృద్ధికి అటవీశాఖ అభ్యంతరాలు పెడుతోందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజల కోరినట్లుగా కనీసం మంచి నీళ్లు, కనీస రోడ్లు వేయలేకపోతున్నామని, గుడిసెల్లో ఉన్న పాఠశాలకు పక్కా భవనాలు నిర్మిద్దామనుకున్నా అటవి అనుమతులు రావడం లేదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, నిర్మిద్దామన్నా అనుమతులు రావడం లేదని దీంతో చేసింది ఏమీ లేక తప్పని పరిస్థితుల్లో కంటెనర్ స్కూళ్ళు, ఆసుపత్రులను అందబాటులోకి తెచ్చనట్లు చెప్పారు. అటవీ ప్రాంతాలలో తక్షణ వైద్య సహాయం కోసం నూతన ఆలోచనతో తాత్కాలిక కంటైనర్‌లను సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలంలో పోచాపుర్‌లో, వాజెడు మండలం లోని ఏడ్చర్లపల్లిలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి మనం కరెంటు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్నా ఇప్పటికి అటవి గ్రామాలకు కరెంటు లేదని, ఐటీడీఏ ఏటూరు నాగరం అధికారులు సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేశారన్నారు. ఆదివాసీ గిరిజనులు ఉదయం తమ మొబైల్లను చార్జింగ్ పెట్టుకుని రాత్రి టార్చి లైట్లుగా వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఎజెన్సీ ప్రాంత ఎస్టీల అభివృద్ధికి అటవి శాఖ సహకరించేలా కేంద్రం చొరవ చూపాలన్నారు. అడవి కావాలి.. అభివృద్ధి కావాలి. ఒకదానికి మరోకటి వ్యతిరేకం కాదని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించుకుంటా మన్నారు. సర్వోదయ అన్నా, అంత్యోదయ అన్నా..అభివృద్ధిలో చిట్ట చివర ఉన్న వ్యక్తికి సంక్షేమ ఫలాలు చేరాలన్నారు. పట్టణాల్లో స్కైవేలు, హైవేలు వస్తుంటే.. అదివాసి గూడాల్లో కనీసం మట్టి రోడ్లు రాకపోతే సమాజంలో ఉన్న అంతరాలు ఎప్పుడు పోతాయని ప్రశ్నించారు. అటవి చట్టాలు, అభయారణ్య చట్టాలను అభివృద్ధితో జోడించాలని,.అడవి ప్రాంతాల్లో భారి ప్రాజెక్టులకు ఇచ్చినట్లుగానే శరవేగంగా అడవి బిడ్డల అభివృద్ధికి అనుమతులివ్వాలన్నారు. కొన్ని సార్లు స్ట్రిక్ట్ రూల్స్ వల్ల ఇబ్బందులు వస్తున్నా యి. ఉదహారణకు ఆదిలాబాద్‌లో ఒక గ్రామానికి రహదారి సదుపాయం లేదు. అక్కడ రోడ్డు వేసేందుకు రూ.9 కోట్లు ఖర్చు అవుతుందని ఇంజనీర్లు అంచనా వేసారు. సమావేశంలో చత్తీస్‌ఘడ్, ఒడిశా, జార్కండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.


BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD
O.A. No. 295 OF 2025

Between
M/s. ICICI BANK LIMITED
Rep .by its authorised officer ...Applicant
And
SRI GUNDA SHYAM SUNDER REDDY ...Defendant

To,
(Sole Defendant) Sri Gunda Shyam Sunder Reddy Resident of H.No. 1-89/1, Near Milk Centre, Baswapur Jagdevpur, Siddipet, Medak District- 502 301

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Please take the summons 32,64,785.72,/- (Rs. Thirty Two Lakhs Sixty Four Thousand, Seven Hundred Eighty Five and Seventy Two Paise only) As on 03-03-2025 against the Sole Defendant. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha" Telugu daily newspaper Siddipet edition and the matter posted on 01-07-2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under:-
1) To show cause within Thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial No III A of the original. You are restrained from dealing with or disposing of secured assess or application;
3) Such other pending hearing and disposal of the application for attachment of properties;
4) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assess over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
5) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are here by required to show cause on 01/07/2025 at 10.30 A.M. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted. Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 20 th day of May, 2025.

REGISTRAR
Debts Recovery Tribunal-II
1st Floor, Triveni Complex,
Abids, Hyderabad


# మాదకద్రవ్యాల సరఫరా ముఠా గుట్టురట్టు

## రూ 3.05 కోట్ల విలువైన మత్తుపదార్థాలు సీజ్

### ఒకరు అరెస్టు.. పరారీలో ముగ్గురు నిందితులు

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), మే 30, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపైన ఉన్న ఓ దాబాను అడ్డాగా మార్చుకొని ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్న ముఠాలోని కీలక వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సైబరాబాద్ పోలీసులు రూ. 3.05కోట్ల విలువైన హెరాయిన్, ఓపిఎం, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ ఎస్‌ఓటి, షాద్‌నగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ ద్వారా ఈ ముఠా గుట్టును రట్టుచేయగా మరో ముగ్గురు పరారయ్యారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి శుక్రవారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. రాజస్తాన్‌కు చెందిన వికాస్‌సోహు(26) షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాయ్‌కల్ టోల్‌ప్లాజా వద్దగల సంజూభాయ్ మార్వాడి దాబావద్ద కుకింగ్ మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈదాబా ఓనర్ సంజూభాయ్‌కి గతంలో గంజాయి సేవించ అలవాటు ఉండగా అతను గంజాయిని దూల్‌పేట్‌లోని సలీమ్ వద్దనుంచి కొనుగోలు చేసేవాడు. తాను గంజాయి సేవించడంతోపాటు తన దాబాకు వచ్చే లారీ డ్రైవర్లకు సైతం అడిగినవారికి గంజాయి విక్రయించేవాడు. ఈ నేపథ్యంలోనే వికాస్‌సోహు సంజూభాయ్‌కి గంజాయి విక్రయంలో సహాయ పడేవాడు. ఇక్కడ గంజాయి విక్రయం జరుగుతుందన్న సమా చారంతో జడ్చర్ల పోలీసులు ఇద్దరిని అరెస్టుచేసి జైలుకు పంపగా జైలు నుంచి విడుదలైన అనంతరం కూడా వ్యాపారాన్ని మరింతగా విస్తరించాడు. . మధ్యప్రదేశ్‌కు చెందిన గన్‌పత్ అనే వ్యక్తి వీరికి హెరాయిన్, ఓపియమ్ సరఫరా చేస్తుండగా గతకొంత కాలంగా వీరు భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. గతవారం వికాస్ గణ్‌పత్ వద్ద కిలోన్నర హెరాయిన్‌ను, 750 గ్రాముల ఓపిఎమ్, మూడున్నర కిలోల పోపిస్ట్రాను కొనుగోలు చేశాడు. దీంతోపాటే రాజువద్ద కొలోన్నర గంజాయి సైతం కొనుగోలు చేసి విక్రయిస్తుండగా శంషాబాద్ ఓస్‌ఓటి పోలీసులు విశ్వసనీయ సమాచారంతో షాద్‌నగర్ పోలీసులను అప్రమత్తం చేశారు. అనంతరం జాయింట్ ఆపరేషన్ ద్వారా వికాస్‌ను అదుపులోకి తీసుకోగా సలీమ్, రాజు, గన్‌పత్‌లు పరారయ్యారు. వీరికోసం ప్రత్యేక బృందం ద్వారా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.




వివరాలు వెల్లడిస్తున్న సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి

# మిస్ ఇంగ్లండ్ ఆరోపణలపై ముగిసిన విచారణ

## మ్యాగీ ఆరోపణలు అవాస్తవమని తేల్చిన కమిటీ

### లండన్‌లో కేసు నమోదు చేసిన మిస్ వరల్డ్ నిర్వాహకులు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్‌వరల్డ్ పోటీలలో పాల్గొన్ని కుటుంబ కారణాలతో మధ్యలోనే వైదొలగిన మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ లండన్ వెళ్లాక చేసిన సంచలన ఆరోపణలపై సర్కారు నియమించిన కమిటీ విచారణ ముగిసింది. తనను వ్యభిచారి లాగా భావించారని, ఈ పోటీలు అర్థం లేనివిగా మ్యాగీ లండన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆరోపణలు చేయడం తెలిసిందే. ఈ ఆరోపణలు దేశ వ్యాప్తంగా సంచలనం రేపడం విదితమే. తెలంగాణలో ప్రతిపక్షాలు మ్యాగీ ఆరోపణలను అస్త్రంగా మలచుకుని విచారణకు డిమాండ్ చేశాయి. మ్యాగీ ఆరోపణలను మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్మన్, సీఈఓ జూలియా మోర్లే మ్యాగీ అదే రోజు ఖండించారు. మిస్ వరల్డ్ పోటీలు. మహిళల గౌరవం పెంచడానికేనని, బూటీ విత్ ఏ పర్సన్ విలువలకు కట్టుబడి వుందని ఆమె వెల్లడించారు. ఇదే సమయంలో మ్యాగీ ఆరోపణలపై విచారణ చేసేందుకు మహిళా భద్రతా విభాగం డిజి శిఖా గోయల్‌తో పాటు మరో ఇద్దరు మహిళా ఐ పిఎస్‌లతో కూడిన కమిటీని సర్కారు నియమించింది. ఈ కమిటీ మ్యాగీ ఆరోపణలను క్షు ణ్ణంగా విచారించంతోపాటు ఆమె తెలంగాణకు వచ్చిన తరువాత ఎ క్కడెక్కడ హాజర య్యింది...? ఆమెను ఎవరెవరు కలిశారు...? ఆమె పాల్గొన్న కార్యక్రమా ల్లో ఎవరైనా ఇబ్బంది పెట్టారా...? అనే అంశాలపై వీడియోలను పరి శీలించారు. దీంతో పాటు ఆయా ప్రాంతాలలో జరిగిన కార్యక్రమాల నిర్వాహకుల నుంచి వివరాలు సేకరించారు. భద్రతా సిబ్బంది వాంగ్మూలం తీసుకున్నారు. అనంతరం మ్యాగీ చేసిన ఆరోపణలు అవాస్తవయని కమిటీ తేల్చింది. మ్యాగీని ఇక్కడ ఎ వరూ ఇబ్బం ది పెట్టలేదని, ఆమెతో ఎవరూ అవమానకరంగా ప్రవర్తించలేదని కమిటీ సభ్యుల విచారణలో తేలింది. ఆమె కేవలం సంచలనం కోసం, వ్యక్తిగత స్వార్థం కోసం మిస్ వరల్డ్ పోటీలపై ఆరోపణలు చేసిందని కమిటీ ని ర్ధారించింది. దీనిపై సర్కారుకు ఓ నివేదిక కూడా ఇచ్చిందని సమాచారం. కాగా ఇదే అంశం పై తెలంగాణ పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ మ్యాగీ చేసిన ఆరోపణలు అవాస్తమని తేలింద ని అన్నారు. దీనిపై లండన్‌లో మిస్ వరల్డ్ నిర్వాహకులు మ్యాగీపై కేసు పమోదు చేశారని ఆయన తెలిపారు. దీనిపై బ్రిటన్ ప్రభుత్వం ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డిఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/అపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-06-25) ఆదిలాబాద్ ద్వారకా నగర్ I; PEK4SGL11564319, 11752279, 11800485. ఆర్మూర్ జీఎల్; PB56SGL11377381, 11397243, 11657695, 11659575, 11768328, 11794473. బాన్సువాడ కామరెడ్డి జీఎల్; PCV9SGL11415253, 11442117, 11776570. భద్రాచలం ఆర్‌టిసి బస్ స్టాండ్; PEK5SGL11787484. బోధన్ నాందేడ్ మెయిన్ రోడ్ జీఎల్; PEJ7SGL11600092, 11657354. భోంగిర్ హైదరాబాద్ రోడ్ జీఎల్; PCW1SGL11775329. (12-06-25) భూపాల్‌పల్లి జయశంకర్ విగ్రహం జీఎల్; PCW2SGL11470455, 11692146. గద్వాల్ రాజీవ్ మార్గ్ జీఎల్; PCW4SGL11416960, 11638390, 11654938. గజ్వేల్ సిద్దిపేట్ జీఎల్; PEJ6SGL11395873, 11569657, 11566961, 11688671, 11726164. హాలియా దేవరకొండ మెయిన్ రోడ్ I; PGC7SGL11365145, 11419211, 11416697, 11616066, 11726475, 11791475, 11802747. హుస్నాబాద్ అక్కన్నపేట్ చౌరస్తా జీఎల్; PCW5SGL11479237, 11513529, 11697715, 11710332. హుజూరాబాద్ వరంగల్ రోడ్ I; PJH1SGL11516078, 11537208. జనగాం బాలాజీ నగర్ జీఎల్; PCW7SGL11379765, 11529759. (13-06-25) కాగజ్‌నగర్ పటేల్ రోడ్ జీఎల్; PGM7SGL11511838, 11553364, 11573663, 11600241, 11614883, 11632534, 11790793. కామారెడ్డి జీఎల్; P86QSGL11444818, 11484288, 11486235, 11502306, 11499920, 11498812, 11584977, 11640575, 11652805, 11654741, 11708317, 11722562, 11747935, 11775307, 11775266, 11768634, 11789866, 11803214. కరీంనగర్ జీపీసీ టవర్స్ జీఎల్; PCW8SGL11531900, 11636443, 11802540. ఖమ్మం జీఎల్; PB54SGL11383392, 11445664, 11551071, 11563247, 11567530, 11571051, 11582921, 11770693, 11772182, 11764592, 11783415, 11785734. ఖమ్మం జమ్మిబండ రోడ్ జీఎల్; PGG1SGL10953573, 11377083, 11393502, 11496416, 11590249, 11692845. కొండ మల్లెపల్లి సాగర్ రోడ్ I; PJV4SGL11515429, 11549937, 11624120, 11640483, 11792397. (16-06-25) కోరుట్ల బిజీఎల్; PV44SGL11414787, 11706831, 11742809, 11740669, 11774973. మంచెరియాల్ హైదరాబాద్ రోడ్ I; PCW9SGL11571270, 11640867, 11640843, 11641300, 11658744, 11693269, 11774440, 11787663. మనుగూరు అశోక్ నగర్ జీఎల్; PCX1SGL11186206, 11518177. మెదక్ టిఎల్ బ్రాంహ్మణ్ స్ట్రీట్ జీఎల్; PCX2SGL11401554, 11430408, 11493937, 11519713, 11528899, 11793725. మిర్యాలగూడ బీజీఎల్; P7B7SGL11551085, 11629965, 11638141. ములుగు గాంధీ చౌక్ I; PJV5SGL11383989, 11481261, 11528687, 11532770, 11571666, 11660686, 11766621, 11801240. (17-06-25) నాగర్‌కర్నూల్ బిజీఎల్; P21DSGL11008508, 11442372, 11640801, 11724226. నల్గొండ బిజీఎల్; P558SGL11690937. నారాయణ్‌పేట్ నర్సిరెడ్డి చౌరాస్తా I; PJH5SGL11514677, 11614812, 11640711, 11707749, 11724410. నిర్మల్ గంగా కాంప్లెక్స్ జీఎల్; PCX4SGL11429028, 11482834, 11484136, 11480049, 11533057, 11571200, 11583457, 11694519, 11767209. నిజామాబాద్ జీఎల్; PB94SGL11430955, 11498959, 11641267, 11806320. నిజామాబాద్ వినాయక నగర్ జీఎల్; PCX5SGL11696951, 11727874, 11762524, 11791816. (18-06-25) పర్కాల్ బస్ స్టాండ్ I; PJG8SGL11378820, 11400390, 11413071, 11653559, 11748709, 11781810. పెద్దపల్లి సుభాష్ నగర్ కమాన్ రోడ్ జీఎల్; PEO3SGL11384193, 11414773, 11438530, 11511538, 11511564, 11554136, 11639743, 11650576, 11661870, 11695005. సదాశివపేట్ రాచయ్య నగర్ జీఎల్; PCX6SGL11465822, 11616574, 11782364. సంగారెడ్డి పాత బస్ స్టాండ్ I; PJG6SGL11710272. సంగారెడ్డి బిజీఎల్; P4D3SGL11417249, 11530751, 11613817, 11639775, 11654154, 11768095. సత్తుపల్లి సూపర్‌మార్కెట్ జీఎల్; PCX8SGL11385515, 11397015, 11426790, 11477890, 11512635, 11535370, 11567946, 11597074, 11613889, 11661113, 11723243, 11730822. (19-06-25) శంశాబాద్ బిజీఎల్; PY30SGL11313537, 11567568, 11786900. సిద్దిపేట మెదక్ రోడ్ జీఎల్; PGM8SGL11380697, 11482720, 11634245, 11640826, 11697366, 11775500. సిరిసిల్ల మెయిన్ రోడ్ జీఎల్; PB66SGL11398695, 11432066, 11731385. సూర్యాపేట్ గాంధీ విగ్రహం I; PJG4SGL11258537, 11381522, 11384141, 11415680, 11426768, 11480080, 11550682, 11548809, 11639733, 11741195. తాండూర్ ఇందిరా చౌక్ జీఎల్; PDA6SGL11652110. తొర్రూర్ వరంగల్ రోడ్ I; PJH3SGL11414193, 11485618, 11590899, 11731551. (20-06-25) వనపర్తి రాజీవ్ చౌక్ జీఎల్; PCX9SGL11478786, 11764045. వరంగల్ జీఎల్; P04ISGL11595605. వరంగల్ జీఎల్ రెండు; PB55SGL11431421, 11489273, 11515960, 11536068, 11642361, 11731092, 11775312. వరంగల్ కెయు క్రాస్‌రోడ్ జీఎల్; PGP7SGL11485146, 11572100, 11604375. యెల్లందు మైన్ రోడ్ జీఎల్; PGC4SGL11426508, 11467165, 11559168, 11692673, 11725015, 11742705, 11767809, 11785900. జహీరాబాద్ ఆర్‌టిసి బస్ డిపో జీఎల్; PER4SGL11414285, 11685992, 11698705, 11705970.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్లు లెక్క.

-జాన్సన్

# అధిక ఫీజులపై అదుపేది?

ఊ దురుగొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్పుతున్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్ని ప్రైవేట్ సంస్థలు, పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వం నిర్ణయించి ఫీజుల కంటేఎక్కువ వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. కొన్ని విద్యాసంస్థలకు నోటీసులు కూడా ఇస్తున్నారు. కానీ ఇవేమీ పట్టనట్టు తమను ఏమీ చేయలేవన్నట్టుగా కొన్ని యాజమాన్యాలు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు. నూతన విద్యాసంవత్సరం ఇంకా ప్రారంభం కాకముందే ఈ వసూళ్ల కార్యక్రమం జోరందుకున్నది. కొన్ని యాజమాన్యాలు అయితే గత యేడాది కన్నా ఈ యేడాది రెట్టింపు చేశారు. మరికొన్ని చోట్ల రెండు, మూడు రెట్లు పెంచిన సంస్థలు కూడా ఉన్నాయి. ఈ దోపిడీ ఎల్‌కేజీ నుంచే ఆరంభం అవుతున్నది. ఎల్‌కెజికే లక్షలాది రూపాయలు వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేసి ఆర్థికస్తోమతను అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రసీదు ఇస్తూ చట్టానికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ దోపిడీని భరించలేక వారు అడిగిన ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు కొందరు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. ఇది కొత్తగా వచ్చింది కాదు. ప్రతియేడాది జరుగుతున్నదే. సంబంధిత అధికారులు చర్చలు జరిపి కొన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నా ఈ ఫీజుల దోపిడీని అదుపు చేయలేకపోతున్నారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈ ఫీజులు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టంకానీ, నిబంధనలు కానీ అలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నారు. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల మోత పెరిగిపోయింది. ఇందులో కూడా ఆదాయం చూసుకుంటున్న సంస్థలు లేకపోలేదు. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరుగుతున్నది. ఈ విద్యా వ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో ఉంది. రానురాను పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశం. గతంలో ప్రైవేట్ ఆధ్వర్యంలో నడిచే బడులు సామాజిక బాధ్యతగా భావించి నడిచేవి. అప్పట్లో వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఎయిర్‌కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు అంటూ ప్రతిదాంట్లో వ్యాపార ధోరణితో కొన్ని యాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం. పోని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అదీ లేదు.అసలు తనిఖీలే కరవైపోయాయి. సైన్స్‌ల్యాబ్, ఆటస్థలాలు, గ్రంథాలయాలు వంటి ప్రాథమిక వసతులు కూడా ఉన్నా లేకపోయినా పట్టించుకోవడం లేదు. ఇదంతా ఒక్కఎత్తైతే అసలు ఏ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్య తక్కువేమీ లేదు. వాటిల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంటుంది. పాఠశాలలు మూసివేస్తే వారు ఇచ్చే బదలీ సర్టిఫికేట్ ఎందుకూ పనికిరావు. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవి కావు. బాహాటంగా, పెద్దపెద్ద బోర్డులు పెట్టి, ప్రకటనలు ఇచ్చి,ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను ఒప్పించి, మెప్పించి తమ పాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ఇలాఅక్రమంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉంటున్నారు. యేడాదికోసారి గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్చవద్దని పత్రికా ప్రకటనలు ఇచ్చి దాంతో తమ బాధ్యత తీరినట్లు చేతులు దులుపుకుంటున్నారు. వారిపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టలేకపోతున్నారో అర్థంకాదు. ఇక ఉన్నత విద్య పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్నిప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్‌కు రెండేళ్లకు పదిలక్షల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంజినీరింగ్ విద్యపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఇప్పటికే లక్షలాది మంది ఇంజినీర్లు ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు.ఎన్నో కాలేజీలు విద్యార్థులు లేక మూతపడ్డాయి. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అక్కడి తలుపులు కూడా మూసుకుపోయినట్లే చెప్పొచ్చు. ఎంతోమంది అమెరికా నుండి తిరుగు ప్రయాణం పట్టారు. అక్కడి పరిస్థితులు ఏమాత్రం బాగాలేకపోవడంతో అటు చదువు కొనసాగించలేక, చిన్నాచితక ఉద్యోగాలు చేసుకునే అవకాశాలు కనుమరుగు కావడంతో వెనుతిరగక తప్పడం లేదు. ఇక మెడికల్ విద్య అనేది అందని ద్రాక్షపండుగా తయారైంది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మెడికల్ సీటు కోటి రూపాయల వరకు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక మెడికల్‌లో పిజి సీటు రెండు నుంచి నాలుగు కోట్లకుపైగా పలుకుతున్నాయి. అంతా బహిరంగమే. దీని గురించి పాలకులకు తెలియంది ఏమీ లేదు. చదివిన, చదువుకుంటున్న వారిని ఎవరిని అడిగినా కథలుకథలుగా చెప్పుకుంటారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థలను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలకు పదునుపెట్టాలి. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదం మోపాలి.

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

నువ్వీ కార్యం సాధించలేవు అని అందరూ అన్న పనిని నిర్వహించడమే మనిషి జీవితంలో గొప్ప ఆనందం.



వాల్టర్ బగెహాట్

# ప్రజావాక్కు



## ఉపాధ్యాయులను బాధ్యులు చేయడం తగదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవతరగతి పరీక్షల మూల్యాంకనంపొరపాట్లు చేసినందున అన్నమయ్య జిల్లాలో ఇద్దరు టీచర్లును,నెల్లూరు జిల్లాలో ఇద్దరు టీచర్లును విద్యా శాఖ అధికారులు సస్పెండ్ చేసినట్లుతెలుస్తోంది.పదవ తరగతి పరీక్షలు మూల్యాంకనంలో జరిగిన తప్పులను సరిచేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్న క్రమంలో ఉపాధ్యాయులను బాధ్యులు చేసింది. వాస్తవానికి స్పాట్ వాల్యుయేషన్ నిబంధనలు పాటిస్తూ ఒకరోజులో అసిస్టెంట్ ఎగ్జామినర్ ఎన్నిపేపర్స్ ఒత్తిడిలేకుండా దిద్దగలడో పరిగణలోకి తీసుకోవాలి.కానీ ప్రభుత్వం పదవతరగతి ఫలితాలను శరవేగంగా విడుదలచేసేందుకు పరీక్షల మూల్యాంకన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై విపరీతమైన ఒత్తిడి పెట్టడం జరుగుతోంది. నిబంధనల మేర మూల్యాంకనం జరపాలని,ఉపాధ్యాయులపై ఒత్తిడిలేని మూల్యాంకనం ప్రతీ సంవత్సరం జరగాలని డిమాండ్ చేస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## 'కోటా'లోనే ఎందుకు విద్యార్థుల ఆత్మహత్యలు?

**ప్రవేశపరీక్షల** శిక్షణకు కేంద్రంగా ఉన్న రాజస్థాన్ రాష్ట్రంలోని 'కోటా' నగరంలో విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకర రీతిలో పెరిగిపోతుండటం పై సుప్రీంకోర్టు ఈ మధ్యనే తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.2023 సంవత్సరంలో నగరంలో 26 మంది విద్యార్థులు ఆత్మహత్యలు, 2025లో ఇప్పటికే 14 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ భయంకర సంఖ్య జాతీయస్థాయిలో ఆందోళన రేకెత్తిస్తోంది.తక్షణమే కోటాలో ఆత్మహత్యలను నిరోధించడానికి వ్యవస్థాగత విద్యాసంస్కరణలు చేపట్టాలి. అలాగే ఆ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు తక్షణ పటిష్ట చర్యలు చేపట్టి బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## గురుకులాలలో ఇంటర్మీడియేట్ కోర్సులు

వచ్చే విద్యా సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీమైనారిటీ గురుకులాలలో తప్పనిసరిగా ఇంటర్మీడియట్ స్థాయిలో అన్ని కోర్సులు ఎంపీసీ, బైపిసి, హెచ్ఈసి,సిజిసి,ఎంఇసి అన్నికోర్సులను ప్రవేశపెట్టాలి. హిస్టరీ, సివిక్స్,కామర్స్ వంటి కోర్సులను కూడా తప్పనిసరిగా ప్రారంభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

## పోలికలు మంచిది కాదు

**ఇందిరాగాంధీ**, నరేంద్ర మోడీల మధ్య ఎవరు గొప్ప అనే సంవాదం ఈ మధ్యతరచుగా పేపర్లలో వ్యాసాలు, సభలలో ఉపన్యాసాలు దర్శన మిస్తున్నాయి.గతంలో జరిగిన ఐదు యుద్ధాల్లోనూ పాకిస్థాన్ భారత్‌చేతిలో చిత్తుగా ఓడిపోయింది. అప్పటి ప్రధానులైన జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, వాజ్ పేయి, ఇప్పటి నరేంద్రమోడి ఆచి తూచి వ్యవహరించి భారత్‌కు విజయబాటలు వేసారు.ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాప్రభుత్వమని దేశ విదేశీ నాయకులు కీర్తిస్తున్నారు.పాకిస్థాన్‌మీద చేసిన సర్జికల్‌స్ట్రైక్, ఆపరేషన్ సిందూర్‌ల పర్యవసానంతో మోడీప్రతిష్ట ప్రపంచంలో పైస్థాయికి చేర్చింది. ఇద్దరిమధ్య పోలికలు తీసుకురావడం మంచిది కాదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## పరిస్థితిని చక్కదిద్దాలి

హైడ్రా కొన్ని దూకుడుగా చేసినా కొన్ని కొన్ని సందర్భాలలో కొంచెం ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యంగా చెరువులను ఆశాంతము ఆక్రమణ నిర్మితాలైన కళాశాలల విషయంలో ఎకనామిక్ ఇయర్స్ దృష్టిలో పెట్టుకొని సమయము ఇవ్వడము అభినందించవలిసిన విషయమే.అలాగేప్రభుత్వం ఫుటపత్‌లపై ఇష్టారాజ్యంగా షాపులు పెట్టి పాదచారులకు ఎంత ఇబ్బందికరమో,కార్లలో నిత్యంతిరిగే అధికారులకు తెలియదు. ట్రాఫిక్ పోలీసులు పాపం వింత చూసే మనుషుల్లాగే ఉంటున్నారు. లోకల్ ఇన్ఫ్లుయెన్స్‌కి బై చెప్పి ఈ పరిస్థితిని చక్కదిద్దకపోతే ప్రమాదాలు తప్పవు.

- గర్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## విద్యుత్ ఛార్జీల వివరాలు

మన రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల బిల్లుల్లో ప్రధానంగా వినియోగం అయిన యూనిట్ల ప్రకారం వినియోగ ఛార్జీ ఉంటుంది. దానిపై కస్టమర్ ఛార్జీ, పన్ను,సర్ఛార్జీ, వగైరా ఉండొచ్చు. ఇది కాక కోడ్‌లో ఉంటూ అదనంగా ఏమి ఊహించలేని ఛార్జీలు కలిపి బిల్లు చాలాఎక్కువగా ఉంటున్నది.కంప్యూటర్‌లో వివరం రానప్పుడు,దానిసూచీ బిల్లు వెనుక నోట్‌లో ఉంటే తెలుస్తుంది. కార్యాలయంలో అవి గతం వినియోగంపై ఛార్జీలు అని చెప్తున్నారు. కొన్ని బిల్లులు మెషిన్‌లోబిల్లు రాలేదని కన్స్యూమర్ ఎప్ ద్వారా చూసి కట్టమని చెప్తున్నారు. కనీసం యూనిట్ల సంఖ్య అయిన తెలియనప్పుడు అమోంట్‌నీ ఎవరూ ఊహించలేరు. మరి బిల్లు సకాలంలో చెల్లించే ముందే నివృత్తి కావాలి.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎంతకాలం ఈ వాచావాత్సల్యం?

**కనీస మద్దతు ధర ఏప్రాతిపదికపై నిర్ణయిస్తారో రైతులు పెడుతున్న ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థంకాని నిగూఢరహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భానుప్రతాప్‌సింగ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పూర్వపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ సిఫారసు మేరకు వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా డాక్టర్ 'సేన్' కమిటీ సూచనల మేరకు వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. మద్దతు ధర నిర్ణయించడంలో కీలకపాత్ర వహించేది ఈ కమిషనే.**

దామెర్ల సాయిబాబ

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడప దాటలేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నాయి. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవన విధానంలో ఆశించిన మార్పులు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతి చేత వాసవి చేతన్... అరయంగ కర్ణుడీల్గె ఆరువ్వురి చేతన్ అన్నట్లు రైతుల ఈ దుస్థితికి ఎంతో మంది మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కూడా కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ రైతులపట్ల పగబట్టి పంతం పూని, దెబ్బ మీద దెబ్బ కొడుతున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో అన్నదాతలు అల్లాడిపోతున్నారు. ఈసారి ఖరీఫ్ సీజన్‌పై అకాల వర్షాలు, వడగండ్ల వానలు విరుచుకుపడ్డాయి. పండించిన పంటలు అమ్ముకోవడంలో రైతులు పడిన, పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలో పాలకులు తీసుకుంటున్న జాగ్రత్తలు, ఇస్తున్న ఆదేశాలు కిందిస్థాయిలో అమలు జరగడం లేదనే చెప్పొచ్చు. రైతులకు చేయూతనిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం క్వింటాలుకు ఐదువందల రూపాయలు బోనస్ ప్రకటించింది. మార్కెట్లో ఈసారి రెండువేలకు మించి ధర లేకపోవడంతో రైతుల్లో అధికశాతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకువస్తున్నారు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన రూ. 2,300తోపాటు ఐదు వందల బోనస్‌తో క్వింటాలుకు రూ.2,800 వస్తుండడంతో రైతులకు కొంత ఊరట లభిస్తున్నది. అయితే ధాన్యం కొనుగోలు దగ్గర రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. గత రెండు నెలల నుంచి కురుస్తున్న అకాల వర్షాలు వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చిన తర్వాత కూడా కళ్లముందే నీటిపాలవుతుంటే నిస్సహాయంగా చూస్తున్న అన్నదాతల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. కొన్ని కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం ఉండదు. ధాన్యపు రాశులకు రక్షణ ఉండదు. ఒకపక్క ప్రభుత్వం ఒక్క నిముషం కూడా ఆలస్యం చేయకుండా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రకటనలు ఇస్తుంటే కిందిస్థాయిలో ఒక్కరోజు కాదు, రెండు రోజులు కాదు వారాల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. వర్షం వస్తే నానిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తమ ధాన్యాన్ని సత్వరం కొనుగోలు చేయాలంటూ రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. విక్రయించడంలోనే కాదు విత్తే దగ్గర నుంచి రైతులు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీ కావు.మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు. ఎరువులు, గిట్టుబాటు ధర,అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో అందించాలి. ప్రయత్నం చేస్తున్నట్లు గత రెండు,మూడు దశాబ్దాలుగా పాలకులు చెబుతూనే ఉన్నారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఈ యేడాది రెండు వారాలముందే నైరుతిరుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. తెలుగురాష్ట్రాలను తాకాయి. అటు ధాన్యాన్ని అమ్ముకోవడం ఒక సమస్య అయితే ఇప్పుడు విత్తనాలు, ఎరువులతో సాగుకు సమాయత్తం కావాల్సిన తరుణం. గత మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ముందస్తు వానలు రావడంతో అందుకు అనుగుణంగా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని తక్షణం కొనుగోలు చేయాలని, అలాగే సాగుకు ముందస్తు ప్రణాళికతో అడుగులు వేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. అలాగే నకిలీ విక్రేతలపై కొరడాలు ఝుళిపించాలని, ఏ పరిస్థితుల్లోనూ నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా కాకూడదని ఆదేశాలు ఇచ్చారు. ఇప్పుడే కాదు గతంలో ఉన్న పాలకులు కూడా ఇలాగే ఎన్నో హెచ్చరికలు, ఆదేశాలు ఇచ్చారు. వందలాది క్వింటాళ్ల నకిలీ, నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు పట్టుబడ్డాయి. కొందరిని జైళ్లకు పంపించారు. అయినా ఇది ఆగడం లేదు. అంతేకాదు రెండేళ్ల క్రితం తెలంగాణ హైకోర్టు కూడా ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విత్తనాల కోసం రైతులు ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సివస్తుందని, వారిపై ప్రభుత్వ నియంత్రణ లేదంటూ అందిన ఒక లేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణనలోకి తీసుకుంది. దీనిపై అప్పటి ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవసాయరంగ కార్యదర్శి, రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌తోపాటు మరి కొందరు ఉన్నతాధికారులకు నోటీసులు ఇచ్చింది. అప్పట్లో కొంత కలకలం రేపి చర్యలు చేపట్టారు. ఆ తర్వాత మామూలే. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. తల తాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చేసమయంలో అవి నాసిరకమో? నకిలీవని తేలితే రైతు కుప్పకూలిపోతున్నాడు. మళ్లీ పెట్టుబడికి డబ్బు తెచ్చే మార్గం లేక, మరో తోవలేక, ఆత్మాభిమానం చంపుకొని అప్పులవారి ముందు తలవంచుకోలేక అన్నదాతలు బలవర్మణాలకు గురవుతున్నారు. ఒక్కరు కాదు,ఇద్దరు కాదు దేశంలో వేలాది మందిని నేల తల్లిని నమ్ముకున్న హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదో ఇప్పుడు ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత ప్రారంభం కాలేదు. మొన్న పొగాకు రైతులు, నిన్నపత్తి రైతులు, మిర్చి రైతులు పండ్లతోటల రైతులు ఇలా ఒక్కరేమిటి అన్ని రకాల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. విత్తన చట్టం అన్నదాతల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టివేయలేం. వాస్తవంగా ఆయా రాష్ట్రాల వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి పరీక్షిస్తే తప్పవిత్తనాల అక్రమ వ్యాపారం బయటపడే అవకాశం లేదు. ఆ మేరకు ప్రయోగశాలలు లేకపోవడమో, అవినీతి చోటుచేసుకోవడంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులు అదుపు తప్పిపోతున్నాయి. ఇక కేంద్రప్రభుత్వం మొన్న బుధవారం వరితోసహా పద్నాలుగు పంటలకు మద్దతు ధర ప్రకటించింది. ఇదిసాగులో పెరిగిన పెట్టుబడులకుఏమాత్రం అనుగుణంగా లేదని రైతులు పెదవి విరుస్తున్నారు. వరి పంటకు కేవలం అరవైతొమ్మిది రూపాయలు పెంచారు. మిగిలిన పంటల విషయంలో కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఈమద్దతు ధర ఏమాత్రం గిట్టుబాటు కావడంలేదు. కనీస మద్దతు ధర ఏప్రాతిపదికపై నిర్ణయిస్తారో రైతులు పెడుతున్న ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థం కాని నిగూఢరహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భానుప్రతాప్‌సింగ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పూర్వపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా'కమిటీ సిఫారసు మేరకు వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా డాక్టర్ 'సేన్' కమిటీ సూచనల మేరకు వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌ను ఏర్పాటుచేశారు. మద్దతు ధర నిర్ణయించడంలోకీలక పాత్ర వహించేది ఈ కమిషనే. ఏదిఏమైనా విధానాలు అమలులో ఉన్న లోపాలకారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించడం లేదనేది వాస్తవం. ఖర్చుపెరిగి, రాబడితగ్గి అన్నదాతలు అప్పులపాలైపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని,గ్రామస్వరాజ్యం సాధించిన రోజే స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసినప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఇప్పుడు రైతులకు కావాల్సింది వాచావాత్సల్యం కాదు.రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు. వారికున్న ఏకైక ఉపాధి వారిపాలిట మృత్యువు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ●

## ఒక్క మాట

# ఉద్యమకారుల త్యాగాలు గుర్తించాలి

ప్రొ. ననుమాస స్వామి

పోరాటమే శ్వాసగా సాధించిన తెలంగాణ నిత్య ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుంది. విద్యార్థుల బలిదానాల వల్ల, ఉద్యమకారుల త్యాగాల వల్ల ఏర్పడిందే తెలంగాణ రాష్ట్రం. 60 ఏళ్లుగా కంటున్న తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కల 2014లో నెరవేరింది. 2025 జూన్ 2 నాడు యావత్ తెలంగాణ ప్రజలు రాష్ట్రావతరణ పండుగ జరుపు కొనే శుభ సమయమిది. ఇప్పటికీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా నెరవేరకుండానే మిగిలి ఉన్నాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు భారతీయులందరూ సంతోష పడ్డట్టుగానే తెలంగాణ ప్రజలు మా రాజ్యం మాకు వచ్చిందని సంతోష పడ్డారు. రాజకీయ పార్టీల పాలన ఎలా ఉన్నప్పటికీ దేశభక్తి ప్రధానంగా సాగినవిధంగానే స్వరాష్ట్రంలోనూ ప్రజలు సాగుతూ వచ్చారు. చూస్తుండగానే దశాబ్ద కాలం గడిచి పోయింది. తొలుత ఒక పార్టీ, మలిత ఒక పార్టీలకు తప్ప తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అమరుల త్యాగాలకు సరియైన న్యాయం జరగలేదు. ఉద్యమకారుల పెన్షన్లు, స్థలాలహామీలు అటకెక్కాయి. తెలంగాణ అమరుల త్యాగాల స్ఫూర్తి, చరిత్రకు అద్దం పట్టే స్మారక భవనం నిరుపయోగంగా ఉంది. 'నానాటికి తీసికట్టు నాగంబొట్టు' నానుడిని జ్ఞాపకం తెప్పిస్తున్నాయి. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుమీద ఇచ్చిన భగవద్గీత లాంటి ఎన్నికల ప్రణాళికలో, తెలంగాణ ఏర్పడాలని సమైక్య రాష్ట్రంలో తొలి, మలి దశ ఉద్యమంలో పోరాడిన యోధుల త్యాగాలను గుర్తించి వారికి గౌరవ వేతనం ఇస్తామని, ఇంటి స్థలం 250 గజాల ఇస్తామని స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రాణాలకు తెగించి పోరాడిన తొలిమలి తెలంగాణ ఉద్యమకారుల అనంత త్యాగాలపై పాలకులు చూపుతున్న వివక్షతను మండలిలో, అసెంబ్లీలోనూ ప్రజా ప్రతినిధులు కొందరు లేవనెత్తారు. పాలకులు ఇప్పటికైనా ఉద్యమకారుల త్యాగాలను గుర్తించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే 1969 ఉద్యమకారుల నాయకుడొకరు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని 2015లో కల్సి జైలుపాలైన ఉద్యమకారులకు పెన్షన్లను ఇవ్వాలని కోరారు. ఆయన భూరి మనస్సుతో నూతన తెలంగాణ రెండో అవతరణ(2016) దినోత్సవ వేడుకల్లో 100మంది ఉద్యమకారులకు పెన్షన్ అమలుకు ఒక జాబితా తయారుచేసి ప్రకటించబోయారు. నకిలీ ఉద్యమకారులు ఆ పెన్షన్ జాబితాను వేడుకల సభలోనేతీవ్రంగా అడ్డుకొన్నారు. అంతేగాదు సభ రసాభాసమవుతుందని ముఖ్యమంత్రి ముందే గ్రహించి రాష్ట్రగవర్నర్ మాట్లాడ్డం ఆపగానే తాను ప్రసం గించకుండానే ఆ వేదిక దిగిపోయిన దుర్గతి పట్టింది. అంతే ఆనాటి నుండి ఏ ముఖ్యమంత్రి వచ్చినా ఉద్యమకారుల పెన్షన్ల ఊసేఎత్తలేదు. ఉద్యమకారుల త్యాగాలవల్లే రాష్ట్రం ఏర్పడిందని పెన్షన్లు వారి హక్కు అంటూ అదివారికి గౌరవ వేతనమని కోర్టుచెప్పిన విషయం విస్మరించొద్దు. సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించిన 278 మంది ఉద్యమకారులు ఇటీవల తెలంగాణ హైకోర్టు నుండి పెన్షన్ అర్హత సంపాదించారు.వారి పెన్షన్ల కోసం ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్య మంత్రికి లేఖలురాశారు.ముఖ్యమంత్రి కార్యాలయ సెక్రెటరీ ఆదేశాలతో ప్రిన్స్‌ఫల్ సెక్రటరీరెవిన్యూ శాఖ వారు పెన్షన్ పాలసీ రూపొందించేందుకు అనుమతి ఇవ్వాలిందిగా రెవిన్యూ మంత్రికి రాశారు. ముఖ్యమంత్రి గుర్తింపు పొందిన తొలి ఉద్యమకారులకు 2025 జూన్ 2 నాడు తెలంగాణ 11వ అవతరణోత్సవాన్ని పురస్కరించుకొని పెన్షన్లని ప్రకటిస్తే ప్రతిష్టాత్మకంగా ఉంటుంది. ●

# పొగాకు ఉత్పత్తులను నిషేధించలేమా?

డి. మోహన రావు

రెండువేల ఇరవైఐదులో మనం నిలబడి ఉన్న ఈ తరుణంలో, మన సమాజం ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకరమైన, నిశ్శబ్ద హంతకులలో పొగాకు వినియోగం ఒకటి. పొగాకు కోరల్లో చిక్కుకుని వేలాదిమంది మరణిస్తున్నారు. ఆకర్షణీయమైన ప్యాకింగ్లతో, రకరకాల రుచులతో యువతను పొగాకు ఉత్పత్తులకు ఆకర్షించేటట్లు పరిశ్రమలు చేస్తున్నాయి. పొగాకు, నికోటిన్ ఉత్పత్తులపై పరిశ్రమ వ్యూహాలను, మత్తెక్కించే మాయమాటలతో చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, పొగాకు పరిశ్రమ మన భవిష్యత్తును, ముఖ్యంగా యువతను, ఎలా తమ వ్యూహాలతో వలలో వేసుకుంటుందో తెలియజేయాలి. రుచికరమైన ఫ్లేవర్లు, ఆకర్షణీయమైన డిజైన్లతో పిల్లలను, యువతను ఎలా ఆకర్షిస్తున్నారో మనం తెలుసుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ టొబాకో ట్రెండ్స్ రిపోర్ట్ 2000-2030 (2024) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ 125 కోట్ల మందికి పైగా పొగాకును వినియోగిస్తున్నారు. ఇది ప్రతి ఐదుగురిలో ఒకరు పొగాకును వాడుతున్నారని స్పష్టం చేస్తోంది. 2000లో వయోజన జనాభాలో మూడింట ఒక వంతు పొగాకు వాడుతుండగా, 2022 నాటికి ఈ సంఖ్య ఐదింట ఒక వంతుకు తగ్గింది. తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో పొగాకు వినియోగం వేగంగా తగ్గుతున్నప్పటికీ, ఆగ్నేయాసియా ప్రాంతంలో అత్యధికంగా 26.5శాతం పొగాకు వినియోగదారులున్నారు. ఆ తర్వాత యూరోపియన్ ప్రాంతం (25.3శాతం)తో, 2030 నాటికి యూరోపియన్ ప్రాంతంలోనే అత్యధిక రేట్లు ఉంటాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా. 2025 నాటికి పొగాకు వినియోగంలో 30శాతం తగ్గింపు అనే ప్రపంచలక్ష్యాన్ని మనం చేరుకోలేదని, కేవలం 25శాతం తగ్గుదల మాత్రమే ఉంటుందని అంచనా. మరీ ఆందోళనకరమైన విషయమేమిటంటే యువతను ఎలావలలో వేసుకుంటున్నారు అనే పరిశోధన చేసింది. దీని ప్రకారం 3.9కోట్ల మంది 13నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సున్న పిల్లలు పొగాకును ఉపయోగిస్తున్నారు. ఇది పరిశ్రమ ఆకర్షణీయమైన వ్యూహాలకు నిదర్శనం. 2025 నాటికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాజా అంచనాలు హెచ్చరిస్తున్నాయి, ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని పొగాకు పరిశ్రమ అనుసరిస్తున్న మార్కెటింగ్ వ్యూహాల వల ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 80 లక్షల మంది పొగాకు కారణంగా మరణిస్తున్నారు. ఇందులో 70 లక్షల మందికి పైగా ప్రత్యక్ష పొగాకు వాడకం వల్ల, సుమారు 13 లక్షల మంది సెకండ్‌హ్యాండ్ పొగాకుకు గురికావడం వల్ల మరణిస్తున్నారు. ఈ మరణాలలో 80 శాతం అల్ప, మధ్య ఆదాయ దేశాలలోనే సంభవిస్తున్నాయి. ఇది పేదరికం ఆరోగ్య అసమానతలకు అద్దం పడుతోంది. పొగత్రాగే వారికి దగ్గరగా ఉండేవారు పీల్చే




'సెకండ్ హ్యాండ్ పొగ' కూడా అంతే ప్రమాదకరం. దీని వలన ఏటా ప్రపంచవ్యాప్తంగా 13లక్షల మంది మరణిస్తున్నారు. ఈ సెకండ్‌హ్యాండ్ పొగాకుకు గురై ఏడాదికి అరవైఐదు వేలమంది పిల్లలు మరణిస్తున్నారు, ఇది మన నిర్లక్ష్యానికి నిదర్శనం. నివేదికల ప్రకారం, 2025 నాటికి ఈ సంఖ్యలు పెద్దగా తగ్గలేదు,ఎందుకంటే బహిరంగ ప్రదేశాలలో పొగత్రాగడం ఇంకా కొనసాగుతోంది. అమాయ కులను విషపు కోరల్లోకి లాగుతోంది. దురదృష్టవశాత్తు, పొగాకు ఉత్పత్తి, వినియోగంలో ప్రపంచంలో మనదేశం రెండవ స్థానంలో ఉంది. దేశంలో సిగరెట్, బీడీ, చుట్ట, హుక్కాల రూపంలో పీల్చడం ద్వారా, అలాగే ఖైనీ, గుట్కా వంటి నమిలే పొగాకు రూపంలో వినియోగిస్తున్నారు. భారత ప్రభుత్వ నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ 2024 సర్వే ప్రకారం, 10నుండి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలు రెండు కోట్ల మందికి పైగా పొగాకు వ్యసనానికి గురవుతున్నారు. ప్రతిరోజూ దాదాపు 5500 మంది కొత్తగా ఈ వ్యసనంలోకి అడుగుపెడుతున్నారు. ప్రతి ఏటా సుమారు 13.5 లక్షల మంది మరణాలకు పొగాకు కారణమవుతుంది. భారతదేశ జి.ఎ.టి.ఎస్. (గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే) ఇండియా 2 (2016-17) ప్రకారం,15 సంవత్సరాలు పై బడిన పెద్దలలో మొత్తం పొగాకు వినియోగం 28.6శాతం (2009-10 లో 34.6శాతం నుండి తగ్గుదల)పురుషులలో ఇది 42.4శాతం కాగా, మహిళలలో 14.2శాతం. ధూమపానం వలన పది లక్షల మంది, నమలడం, పీల్చడంవంటి ఇతర మార్గాల ద్వారా 3.5 లక్షల మంది ప్రజలు చనిపోతున్నారు. గ్లోబల్ యూత్ టోబాకో సర్వే 2024 ప్రకారం, సిగరెట్ తాగే అలవాటు ప్రారంభమయ్యే సగటు వయస్సు 11.5 సంవత్సరాలు కాగా, బీడీకి 10.5 సంవత్సరాలు, పొగరాని పొగాకు వినియోగంలో 9.9 సంవత్సరాలుగా ఉంది. ఈగణాంకాలు పరిశ్రమ వ్యూహాలు ఎంతగా పని చేస్తున్నాయో, మన భవిష్యత్తును ఎలా ప్రశ్నార్థకం చేస్తున్నాయో స్పష్టం చేస్తున్నాయి. దేశంలో 15 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న జనాభాలో 28.6శాతం మంది పొగాకును ఉపయోగిస్తున్నారు. పొగాకు వినియోగం పల్లెలలో కంటే పట్టణాలలో ఎక్కువగా ఉంది. ఇళ్లల్లో 48.8శాతం,పనిచేసే ప్రదేశంలో 26.2శాతం, రెస్టారెంట్లలో 7.4శాతం, బస్సులు, రైళ్లలో 13.3శాతం మంది సెకండ్ హ్యాండ్ పొగాకుకు గురవుతున్నారు. ఈ పరిస్థితి మారాలి. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి పీల్చేహక్కు ఉంది. పొగాకు వాడకం ద్వారా ఒక వ్యకి ఆయుః ప్రమాణం 15 సంవత్సరాలు తగ్గిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా సంభవించే క్యాన్సర్ మరణాలలో 25శాతం పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయి. క్యాన్సర్, క్షయ, ఆస్తమా, సిఒపిడి వంటి శ్వాసకోశ వ్యాధు లతో పాటు గుండెవ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్‌తో సహా మధు మేహం, బి.పి వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులకు పొగాకు వాడకం ప్రధాన కారకం. దీనిలో ఉండే నికోటిన్ అనారోగ్యం కలిగిస్తుంది. పొగాకు నమలడం వల్ల చిగుళ్లు, దంత సమస్యలు, నోటి నుండి జీర్ణాశయం వరకూ ఉండే అవయవాల క్యాన్సర్లు, ల్యుకోప్లాకియా లాంటి వ్యాధులు వస్తాయి. పొగాకు వినియోగం ప్రపంచ ఆర్థికవ్యవస్థపై గణనీయమైన భారాన్ని మోపుతుంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చులు ఉత్పాదకత కోల్పో వడం వల్ల ఏటా సుమారు 1.4 ట్రిలియన్ల నష్టం అంచనా వేయబడింది. ●

# జెకె అభివృద్ధిని ఎవ్వరూ అడ్డుకోలేరు..!

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**జమ్ము, మే 30:** జమ్మూకశ్మీర్‌లో ప్రారంభమైన అభివృద్ధి ఎలాంటి అవాంతరాలు ఎదురైనా కొనసాగుతుందని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా ఉద్ఘాటించారు. భారత్‌కు హాని తలపెట్టాలని చూసిన వారికి తగిన రీతిలో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. పూంచ్ జిల్లాలో పర్యటించిన అమిత్ షా, పాకిస్థాన్ దాడుల్లో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ దాడుల్లో మరణించినవారి కుటుంబాలను పరామర్శించిన అమిత్ షా వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం బాధిత కుటుంబాల్లోని యువకులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. పాక్ దాడుల సమయంలో కశ్మీరీ పౌరులు, అధికారులు చూపిన ధైర్యం, దేశభక్తి దేశానికి మరింత బలాన్నిచ్చాయని అమిత్ షా పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలకు కేంద్రం త్వరలోనే పునరావాస ప్యాకేజీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దాడుల సమయంలో పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో రాష్ట్ర అధికార యంత్రాంగం చురుకుగా పనిచేసిందని అమిత్ షా ప్రశంసించారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధి ఆగిపోవడం కానీ, నెమ్మదించడం కానీ జరగదు. 2014లో ఎంత వేగంతో అభివృద్ధి ప్రారంభమైందో, అంతే వేగంతో కొనసాగుతుంది. నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక బంకర్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. దాదాపు 9,500పైగా బంకర్లు నిర్మించాం. బంకర్లు ఆ మూడు రోజుల్లో పౌరుల ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి. పెద్దసంఖ్యలో మరిన్ని బంకర్లను భారత ప్రభుత్వం నిర్మిస్తుంది. వీటి సాయంతో ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రజలను కాపాడగలమని హోం మంత్రి అన్నారు. పాక్ దురాక్రమణలను సమర్థవంతంగా అడ్డుకున్న బీఎస్‌ఎఫ్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రశంసించారు. బీఎస్‌ఎఫ్ దెబ్బకు జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లోని 118కిపైగా శత్రు స్థావరాలు ధ్వంసం అయ్యాయని ఆయన అన్నారు. అంతేకాదు పాక్‌కు చెందిన నిఘా నెట్‌వర్క్‌ను బీఎస్‌ఎఫ్ కూల్చేసిందని, దానిని మరమ్మత్తు చేయడానికి చాలా (45) సంవత్సరాలు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అమిత్ షా మొదటి సారిగా జమ్మూకశ్మీర్‌లో రెండు రోజుల పర్యటన చేపట్టారు. జమ్ముకశ్మీర్ భద్రతా పరిస్థితిని, అమర్‌నాథ్ యాత్ర సంసిద్ధతను సమీక్షించారు. పాకిస్థాన్ దాడులకు గురైన వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా బీఎస్‌ఎఫ్‌ను అమిత్‌షా ప్రశంసించారు. బీఎస్‌ఎఫ్ భారతదేశపు మొదటి రక్షణ శ్రేణిగా పనిచేస్తుంది. ఎడారులు, పర్వతాలు, అడవులు సహా అత్యంత కఠినమైన భూభాగాల్లో అచంచలమైన అంకిత భావంతో బీఎస్‌ఎఫ్ పనిచేస్తోంది. భారత సరిహద్దులపై ఏ రకమైన దాడి జరిగినా, అది వ్యవస్థీకృతమైనా, అసంఘటితమైనా, రహస్యమైనా, బహిరంగమైనా సరే మొదట దానిని ఎదుర్కొనేది బీఎస్‌ఎఫ్ జవాన్లే. వారి శౌర్యం, త్యాగం ప్రశంసనీయమని అమిత్ షా కొనియాడారు.



## ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో ఆదాయానికి మించి ఆస్తులు

## విజిలెన్స్ తనిఖీతో నోట్లకట్టలు బయటకు విసిరిన అధికారి!

**భువనేశ్వర్, మే 30:** ఒక ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో ఆదాయానికి మించి ఆస్తులు బయటపడ్డాయి. విజిలెన్స్ అధికారులు రావడంతో కంగుతిన్న అధికారి ఏం చేయాలో పాలుపోక నోట్లను కట్టలను బయటకు విసిరాడు. ప్రత్యక్ష సాక్షుల సమక్షంలో కిటికీ నుంచి విసిరిన నగదును అధికారులు రికవరీ చేశారు. ఈ సోదాల్లో భాగంగా రూ.రెండు కోట్లకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి చెందిన మొత్తం ఏడు ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో 20 మంది అధికారులు పాల్గొన్నారు. వారు నోట్ల కట్టలు లెక్కపెడుతోన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి.

## పాక్‌కు సిమ్‌కార్డులు సరఫరా చేస్తున్న రాజస్థాన్ వాసి అరెస్టు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ భారత్‌లో చేస్తున్న గూఢచర్యం తవ్వేకొద్దీ బయటకొస్తోంది. దేశంలో విధ్వంసం సృష్టించడమే లక్ష్యంగా భారత పౌరులనే టార్గెట్ చేసుకుని నెట్‌వర్క్ నడుపుతున్నది. వివిధ ప్రలోభాలకు గురిచేసి తన దారిలోకి తెచ్చుకుని ఇండియన్ ఆర్మీ, సైనిక స్థావరాల రహస్యాలను చేజిక్కించుకుంటున్నది. 'పహల్గామ్' ఉగ్రదాడి తర్వాత భారత్‌లో ఉంటూ పాక్‌కు సహకరిస్తున్నవారిపై ప్రభుత్వం నిఘా సారించింది. ఇలా దాయాది వలలో చిక్కుకున్న వాళ్లు ఒక్కొక్కరుగా బయటపడుతున్నారు. తాజాగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ (ఐఎస్ఐ)కు అక్రమంగా భారత సంస్థలకు మొబైల్ సిమ్ కార్డులను సరఫరా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన కాసిమ్ అనే వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. డీగ్ జిల్లాలోని గంగోరా గ్రామానికి చెందిన కాసిమ్ (34) రెండుసార్లు పాకిస్తాన్‌కు వెళ్లాడని దాదాపు 90 రోజులపాటు అక్కడే ఉన్నాడని అధికారులు తెలిపారు. మొదట 2024 ఆగస్టులో, అనంతరం 2025 మార్చిలో పాక్‌కు వెళ్లాడని చెప్పారు. ఈ సందర్భంగా పాక్ గూఢచారి సంస్థ ఇంటర్‌సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ISI) అధికారులను కలిసినట్లు అనుమాలున్నాయని ఒక సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. భారత సైన్యంతోపాటు ప్రభుత్వ సంస్థలకు చెందిన కీలక సమాచారాన్ని సేకరించడానికి భారత మొబైల్ నంబర్లను దుర్వినియోగం చేస్తున్నాడని స్పెషల్ సెల్‌కు నిఘా సమాచారం అందింది. ఆయన మొబైల్ సిమ్ కార్డులను భారత్‌లో కొనుగోలు చేసి, ఇక్కడి పౌరుల సహాయంతో సరిహద్దు మీదుగా పాక్‌కు పంపాడనే ఆరోపణలున్నాయని తెలిపారు. తమకు అందిన ఇన్‌పుట్ మేరకు చట్టప్రకారం



కాసిమ్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పార్లమెంటులో తమిళ ప్రజల వాణి వినిపిస్తా

## స్టాలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమల్‌హాసన్



**చెన్నై, మే 30:** మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత పార్టీ నేత కమల్ హాసన్ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయంలో వీరిద్దరూ సమావేశమయ్యారు. తన పార్టీకి రాజ్యసభ సీటు కేటాయించడం పట్ల కమల్ హాసన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన దేశానికి డీఎంకే పొత్తు అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. స్టాలిన్ ఆహ్వానం మేరకు కమల్ ఆయనను కలిశాను. రాజ్యసభ నామినేషన్ కోసం సలహాలు ఇచ్చారు. త్వరలోనే నామినేషన్ కోసం ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. నా గొంతు తొలిసారిగా రాజ్యసభలో వినిపించబోతుంది. తమిళనాడు హక్కుల కోసం రాజ్యసభలో నా గొంతును వినిపిస్తాను. వివాదస్పద కన్నడ వ్యాఖ్యలపై తాను క్షమాపణలు చెప్పబోనని మరోసారి స్పష్టం చేశారు. తాను చెప్పినదాంట్లో తప్పు లేదని వాస్తవమేనన్నారు. కావాలనే దీనిని రాజకీయం చేస్తున్నారని తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ ప్రజలు తన ప్రేమను అర్థం చేసుకుంటారని చెప్పారు. ఇప్పటికే తాను అనేక బెదిరింపులను ఎదుర్కొన్నానని, ప్రజాస్వామ్య దేశంలో చట్టంపై నమ్మకం ఉందన్నారు. త్వరలో తమిళనాడులో ఖాళీ కానున్న ఆరు రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఆరుగురు రాజ్యసభ సభ్యుల పదవీలం 2025 జూలై 25న ముగియనుంది. ఈ నేపథ్యంలోనే నామినేషన్ల దాఖలు ప్రక్రియ జూన్ 2న ప్రారంభమవుతుంది.

ఆరు సీట్లకు గానూ 4 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఇప్పటికే డీఎంకే ప్రకటించింది. అందులోనే ఒక స్థానానికి మిత్రపక్షమైన ఎంఎన్ఎంకు కేటాయించింది. ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్న న్యాయవాది విల్సన్‌కు డీఎంకే మరోసారి అవకాశం ఇచ్చింది. మిగిలిన రెండు స్థానాలకు ఎస్ఆర్ శివలింగం, రుక్కయ్య మాలిక్ అలియాస్ కవిగ్నార్ సల్మాను కేటాయించినట్లు ప్రకటనలో తెలిపింది. ఈ క్రమంలోనే అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన మక్కల్ నీది మయ్యం పార్టీ కమల్ హాసన్‌ను రాజ్యసభకు ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## రాజ్యసభ సభ్యులకు 'స్మార్ట్' కంప్యూటర్లు!

**న్యూఢిల్లీ, మే 30:** రాజ్యసభ సభ్యులకు కంప్యూటర్ పరిజ్ఞానం మరింత పెంపొందించేదిశగా సెక్రటేరియట్ చర్యలుచేపట్టింది. ఛైర్మన్‌జ గదీప్ ధన్‌ఖడ్‌సూచనలమేరకు కేంద్రం కొత్త ప్రతిపాదనలు మంజూరు చేసింది. వీటివల్ల ఇపుడు రాజ్యసభ సభ్యులు తమ విధులు మరింత వేగంగా నిర్వర్తించుకునేందుకువీలుగా వారికి స్మార్ట్ గాడ్జెట్లు అందుతున్నాయి. వీటితోపాటు స్మార్ట్ టివిలు, స్మార్ట్ ప్రొజెక్టర్లు వేరబుల్స్ ఇతర గాడ్జెట్లు కూడా వారికి సమకూరుతున్నాయి. కంప్యూటర్ సామగ్రి కొనుగోలుకోసం ప్రత్యేకించి ఏర్పాటుచేసిన ప్రత్యేకపథకం కింద వీరికి ఈసామగ్రిని అందిస్తున్నారు. ఈనెల 23వ తేదీనే ఇందుకు సంబంధించిన సమావేశం జరిగింది. కంప్యూటర్ సామగ్రి మొత్తం రాజ్యసభ



సభ్యులకు అందుబాటులోకి వస్తుంది. ఎన్నికయిన, నామినేటెడ్ రాజ్యసభసభ్యులు మూడేళ్లకు మించి కొనసాగేవారికి రెండులక్షల రూపాయలు కేటాయిస్తారు. అలాగే రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల్లో వచ్చిన ఎంపిలకు రూ.1.50 లక్షలు కేటాయిస్తారు. అదనంగా మూడేళ్లపాటు ఎంపిలకు లక్షరూపాయలు చొప్పున అందుబాటులోకి వస్తాయి. రాజ్యసభ సభ్యులకు ఇప్పటికే డెస్క్‌టాప్ కంప్యూటర్, లాప్‌టాప్, పెన్‌డ్రైవ్, ప్రింటర్, స్కానర్, యుపిఎస్, స్మార్ట్‌ఫోన్ వంటివి అందుతున్నాయి. ఇపుడు కొత్తగా స్మార్ట్ టివిలు, స్మార్ట్ డిస్‌ప్లేలు, స్మార్ట్ ప్రొజెక్టర్లు, పోర్టబుల్‌ప్రొజెక్టర్‌స్క్రీన్‌లు కూడా ఇస్తారు. టాబ్ కంప్యూటర్లు, కీబోర్డులు, స్మార్ట్ స్పీకర్లు, వేరబుల్స్ అంటే స్మార్ట్ వాచ్‌లు వంటివి అందుబాటులోకి వస్తాయి. వీటితోపాటే యాంటివైరస్ సాఫ్ట్‌వేర్, స్పీకర్లు, హెడ్‌ఫోన్, మైక్రోఫోన్, వెబ్‌కామ్, బ్లూటూత్ హెడ్‌సెట్, ఎయిర్‌పాడ్స్ వంటివికూడా అందిస్తారు.

## పంజాబ్‌లో బాణాసంచా తయారీ యూనిట్‌లో పేలుడు

# 5గురు మృతి, 25 మందికి గాయాలు

**అమృత్‌సర్, మే 30:** పంజాబ్‌లో రాష్ట్రంలోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు జరిగింది. ఈ పేలుడులో 5 మంది మృతి చెందగా, 25 మందికి పైగా కార్మికులు గాయపడ్డారు. ముక్త్‌సర్ సాహిబ్ జిల్లాలోని లంబి నియోజకవర్గం పరిధిలోని సింఘే వాలాఫరీద కోట్ కోట్లిలో ఈప్రమాదం జరిగింది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం, ఈ పేలుడు జరిగిన చోట అక్కడ రెండు క్రాకర్ యూనిట్లు ఏర్పాటు చేశారు. ఒక యూనిట్‌లో క్రాకర్లు తయారు చేసి, మరో యూనిట్‌లో క్రాకర్లు ప్యాక్ చేస్తారు. అయితే క్రాకర్లు తయారు చేసే చోట ఈ పేలుడు జరిగింది. పేలుడు కారణంగా భవనం కూలిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మకులు మృతి చెందారు. కొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. అనంతరం కొందరిని సివిల్ ఆసుపత్రికి, మరికొందరిని ఎయిమ్స్‌కి తరలించారు. ఎస్ఎస్‌పి అఖిల్ చౌదరి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాణసంచా కర్మాగారంలో అర్థరాత్రి 1 గంటల సమయంలో పేలుడు జరిగింది. ఈ ఫ్యాక్టరీలో 4550 మంది వరకు వలస కార్మికులు పనిచేస్తున్నారు. వారందరికీ ఆ ఫ్యాక్టరీ లోపల వసతి ఉంది.



పేలుడులో ఐదుగురు కార్మికులు మృతి చెందారు. గాయపడిన 2025 మంది కార్మికులను బయటికి తీసుకువచ్చి ఆసుపత్రికి తరలించాం. ఇంకా కొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. వారిని బయటకు తీసుకురావడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయని డిఎస్‌పి జస్పాల్ సింగ్ చెప్పారు. నేను ప్యాకింగ్ పని చేస్తాను. మేము ప్యాకింగ్ చేసిన తర్వాత నిద్రపోయాము. అకస్మాత్తుగా వెనుక నుంచి పెద్ద శబ్దం వినిపించింది. వెంటనే పరిగెత్తి బయటకు వెళ్లి చూసే సరికి భవనం కూలిపోయింది. ఆ సమయంలో చాలా మంది కార్మికులు శిథిలాల చిక్కుకున్నారు. 25 మందికి పైగా కార్మికులు లోపల పనిచేస్తున్నారు. ఆ కార్మికులందరూ వలస వచ్చిన వారేనని కార్మికుల్లో కొందరు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, ఫ్యాక్టరీ యజమాని టార్సేమ్ సింగ్ తన భార్య పేరుతో ఫ్యాక్టరీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇంకా లైసెన్స్ రాలేదు. అతను అనధికారికంగా ఫ్యాక్టరీని ప్రారంభించారు. దీనితో అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# భారత్‌దాడులు ఆపాలని ప్రపంచదేశాలకు మొరపెట్టుకున్న పాక్

## ఐఎన్‌ఎస్ విక్రాంత్ వద్ద రక్షణమంత్రి రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ, మే 30:** భారత నౌకాదళానికి చెందిన విమాన వాహక నౌక ఐఎన్‌ఎస్ విక్రాంత్‌ను శుక్రవారం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సందర్శించారు. అక్కడి అధికారులతో మాట్లాడిన తర్వాత మంత్రి మాట్లాడుతూ మనదేశం శక్తివంతమైన దాడులుచేయడంతో భారత్‌ను ఆపాలని పాకిస్థాన్‌ప్రపంచదేశాలను వేడుకుంది. మనం నంబంధనలప్రకారం సైనిక చర్యలను ఆపేశామని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సమయంలో నావికాదళం పాత్ర అమోఘమని అన్నారు. పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాద స్థావరాలను వైమానిక దళం నేటమట్టంచేసింది. అదే



సమయంలో నావికా దళం సముద్రంలో చూపించిన సంసిద్ధత పాక్ నావికా దళాన్ని ఎక్కడికీ కదలనీయకుండా చేసిందన్నారు. మీ ముందస్తు మొహరింపుతో పాక్ ధైర్యంపై దెబ్బకొట్టారని మీరు పాక్‌పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని, మీ సన్నద్ధతే దాయాదికి గట్టి హెచ్చరిక అన్నారు. భారత నావికాదళ శక్తిని సైనిక చర్యలను సామర్థ్యాలను చూసి శత్రుదేశం భయాందోళనకు గురయిందన్నారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని ఇచ్చింది విరామం మాత్రమేనన్నారు. పాక్ మరో తప్పుచేస్తే ఈసారి కోలుకునే అవకాశమే లేకుండా గట్టిగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని కరాచి పోర్టు లక్ష్యంగా ఐఎన్‌ఎస్ విక్రాంత్ బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధనౌకలు జలాంతర్గాములను మొహరించిన సంగతి తెలిసిందే.



## జిన్‌పింగ్ కుమార్తె యుఎస్‌లో

# రహస్యంగా అధ్యయనం

### ట్రంప్ విధానాలపై చైనాలో ఆందోళనలు

**వాషింగ్టన్, మే 30:** అమెరికాలోని చైనీయుల వీసాలను రద్దు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా నిర్ణయంపై చైనా విద్యార్థుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో అమెరికాకు చెందిన రాజకీయ కార్యకర్త లారా లూమర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కుమార్తె జి మింగ్జి మసాచుసెట్స్‌లో నివసిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మింగ్జిను కెమెరా ముందుకు తీసుకొచ్చి ఆమె తండ్రి విధానాల గురించి ప్రశ్నిస్తానంటూ లూమర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టులు తమ దేశానికి చెందిన వారు కాదని ఆమె వ్యాఖ్యానించారు. లూమర్ వ్యాఖ్యలతో జి మింగ్జి అంశం తెరపైకి వచ్చింది. దీంతో ఆమె గురించి తెలుసుకునేందుకు నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు.


**అంత్యంత రహస్యంగా జీవనం..** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కుమార్తె జి మింగ్జి. ఆమె జీవితం అత్యంత రహస్యంగా కొనసాగుతోంది. చైనాలోని బెజియాంగ్ యూనివర్సిటీలో చదువుకున్నారు. ఈ తర్వాత వేరే పేరుతో హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సైకాలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఆమె తిరిగి చైనాకు వెళ్లిపోయారు. అయితే, తన చదువును కొనసాగించేందుకు ఆమె తిరిగి హార్వర్డ్‌కు వచ్చి ఉండవచ్చని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మింగ్జి ఉంటున్న ప్రాంతం, ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అన్ని విషయాలను చైనా అధికారులు ఎప్పటికప్పుడు ఎవరికీ తెలియకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో ఆమె ఎక్కడ ఉంటుంది, ఏం చేస్తుంది అనే దానిపై కచ్చితమైన సమాచారం లేదు. కాగా ఆమె ప్రభుత్వ భద్రతలో మసాచుసెట్స్‌లో ఉంటున్నట్లు పలు కథనాలు వెల్లడిస్తున్నాయి. యుఎస్‌లో చదువుతున్న చైనా విద్యార్థుల్లో కొందరి వీసాలు రద్దు చేయనున్నట్లు రూబియో ప్రకటించారు. వారిలో చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలున్న వారు కూడా ఉంటారన్నారు. అయితే దీని బీజింగ్ తీవ్రంగా ఖండించింది. ఆ దేశ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ యుఎస్ చర్య రాజకీయ ప్రేరేపితమైనదన్నారు. జాతీయ భద్రత ముసుగులో అమెరికా భావజాలాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా యుఎస్‌లోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి ట్రంప్ సర్కారుకు మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జి మింగ్జి గురించి బయటకు రావడం గమనార్హం.

## కెనడాలోని రెండు ప్రావిన్స్‌ల్లో భీకర కార్చిచ్చు..

## సురక్షిత ప్రాంతాలకు వేలాదిమంది తరలింపు!



**ఒట్టావా, మే 30:** కెనడా పశ్చిమాన సెస్కెట్చీవాన్ ప్రావిన్స్‌లో కార్చిచ్చు వ్యాపించడంతో అత్యవసర పరిస్థితి విధించారు. ఇప్పటికే మాంటోబా ప్రావిన్స్‌లో దీని కారణంగా దాదాపు 17,000 మందిని ఇళ్లు ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తాము తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నామని సస్కట్చెవాన్ ప్రావిన్స్ ప్రీమియర్ స్కాట్‌మో పేర్కొన్నారు. విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా అన్ని చర్యలూ తీసుకొన్నామన్నారు. ఈ ప్రావిన్స్ నుంచి 4,000మందిని తరలించారు. 6,69,000 ఎకరాల్లో కార్చిచ్చు వ్యాపించింది. పరిస్థితి ఏమాత్రం అనుకూలంగా లేదని రానురాను సంకిష్టంగా మారే అవకాశముందని సిబ్బంది చెబుతున్నారు. ఇక బుధవారం మాంటోబా ప్రావిన్స్‌లో అత్యవసర పరిస్థితి విధించారు. చిన్నచిన్న ఊళ్లను ఖాళీ చేయిస్తున్నారు. ఇటీవల కాలంలో ఎన్నడూ ఈ స్థాయి కార్చిచ్చుచూడలేదని అధికారులు అంటున్నారు. ప్రజలను తరలించేందుకు కెనడా వైమానిక దళం రంగంలోకి దిగింది. ఈ ప్రావిన్స్‌లో 1,73,000 ఎకరాలు కాలి బూడిదయ్యాయి. రెండు లేదా మూడు రోజులు వర్షం పడితేగానీ ఈ కార్చిచ్చు అదుపులోకి రాదని భావిస్తున్నారు. ఇక్కడి నుంచి వస్తున్న పొగ అమెరికాలోని మెన్నెసోటా, మిషిగాన్ తదితర రాష్ట్రాల వైపు వెళుతోంది. ఈ రెండు ప్రావిన్సుల్లోనే 2025లో 15 లక్షల ఎకరాలు దగ్ధమయ్యాయి. కెనడా సహజ వనరుల విభాగం లెక్కల ప్రకారం మొత్తం 6,000 కార్చిచ్చులు కలిపి 3.7కోట్ల ఎకరాలను కాల్చేసినట్లు తెలుస్తోంది. కెనడా కార్చిచ్చుల వల్ల అమెరికాలో ప్రజలు శ్వాసకోశ ఇబ్బందులు పడుతున్నట్లు ది అమెరికన్ లంగ్ అసోసియేషన్ 2025లో ఇచ్చిన స్టేట్ ఆఫ్ ది ఎయిర్ రిపోర్టు పేర్కొంది.



## అమెరికా కాల్పుల విరమణ ప్రతిపాదనకు హమాస్ తిరస్కృతి

**గాజాసిటీ, మే 30:** గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం అమెరికా ప్రతిపాదనలను హమాస్ తిరస్కరించింది. ఈ విషయాన్ని బిబిసికి ఆ సంస్థ నాయకుడు తెలిపారు. అంతకుముందు అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌తో జరిపిన చర్చల్లోని అంశాలకు.. ఈ ప్రతిపాదనలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఇక అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ ఇటీవల ఓ కాల్పుల విరమణ ప్రతిపాదనను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం హమాస్ సజీవంగా ఉన్న 10 మంది బందీలను అప్పగించడంతోపాటు 18 మంది మృతదేహాలను కూడా ఇవ్వాలి. రెండు దశల్లో ఇది జరగాలి. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ 60 రోజులు కాల్పుల విరమణను పాటించడంతోపాటు తమ బందీలుగా ఉన్న పాలస్తీనా ఖైదీలను అప్పగించాల్సి ఉంటుంది. వాస్తవానికి హమాస్ వద్ద 58 మంది బందీలు ఉన్నారు. వారిలో కనీసం 20 మంది సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ బలంగా నమ్ముతోంది. అయితే దీనిపై ఇజ్రాయెల్ ప్రభుత్వం అధికారికంగా స్పందించలేదు. కానీ, ప్రధాని నెతన్యాహూ మాత్రం బాధిత కుటుంబాలతో మాట్లాడుతూ తాను ఆ ఒప్పందానికి అంగీకరిస్తానని చెప్పారు. ప్రస్తుతం గాజాను పూర్తిగా మూసేసిన ఇజ్రాయెల్ మార్చి 18 నుంచి ఎదురుదాడులు కొనసాగిస్తోంది. దీంతో అప్పటివరకు అమెరికా, ఖతార్, ఈజిప్టు సంయుక్తంగా కుదిర్చిన కాల్పుల విరమణ ఒప్పందం నీరుగారిపోయింది. ఇటీవల మే 19 నుంచి మరింత విస్తృతంగా ఇజ్రాయెల్ దళాలు ఆపరేషన్ చేపట్టాయి. అవి గాజాను పూర్తిగా అధీనంలోకి తీసుకొంటాయని నాడు నెతన్యాహూ వెల్లడించారు. గత 10 వారాల్లో దాదాపు 4,000 మంది ప్రజలు గాజాలో మరణించినట్లు హమాస్ ఆధ్వర్యంలోని ఆరోగ్య శాఖ లెక్కలు చెబుతున్నాయి.

ఇక ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో 22 కొత్త యూదు ఆవాసాల ఏర్పాటుకు ఇజ్రాయెల్ పచ్చజెండా ఊపింది. అంతేకాదు ప్రభుత్వం అనుమతి లేకుండా నిర్మించిన అవుట్ పోస్టులకూ చట్టబద్ధత కల్పించనుంది. ఈ మేరకు గురువారం ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ కీలక నిర్ణయం పాలస్తీనా దేశం ఏర్పడకుండా అడ్డుకుంటుందని ఇజ్రాయెల్ రక్షణమంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ పేర్కొనడం గమనార్హం. 1967 యుద్ధంలో ఇజ్రాయెల్ వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్రమించింది. అప్పటి నుంచి అక్కడికి ఇజ్రాయెలీ పౌరులను భారీగా తరలిస్తూనే ఉంది. వారికోసం వందల సంఖ్యలో అపార్టుమెంట్లు నిర్మించింది. సకల సదుపాయాలూ కల్పించింది. ఈ తలరింపును వెస్ట్‌బ్యాంక్‌లోని 30లక్షల మంది పాలస్తీనియన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

## భారత్‌తో సత్సంబంధాల దిశగా అడుగులు

### కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్



**ఒట్టావా, మే 30:** భారత్, కెనడాల మధ్య సంబంధాలను పునర్ నిర్మించుకోవడంపై దృష్టి సారించామని కెనడా విదేశీ వ్యవహారాల మంత్రి అనితా ఆనంద్ పేర్కొన్నారు. ఇటీవల ఆమె విదేశాంగ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఆమెతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు దౌత్యపరమైన విషయాల గురించి కూడా వీరు చర్చించారు. ఈ నేపథ్యంలోనే అనిత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ న్యూఢిల్లీతో సంబంధాలు మెరుగు పరుచుకోవడం కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ఇందుకు ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నట్లు తెలిపారు. నిజ్జర్ హత్య కేసును అనిత ప్రస్తావిస్తూ చట్టబద్ధమైన పాలనపై ఎప్పటికీ రాజీపడదన్నారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోందన్నారు. ఇదే సమయంలో భారత్‌తో సంబంధాలు మెరుగుపరుచుకోవడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోవడంలో ఇది ఒకభాగమని ఆమె వెల్లడించారు. ఇక ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో దెబ్బతిన్న సంబంధాలను తిరిగి పునరుద్ధరిస్తామని కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఇప్పటికే అనేకసార్లు పేర్కొన్నారు. కెనడియన్లు వ్యక్తిగతంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత్‌తో సంబంధాలు కలిగి ఉంటారన్నారు. సంబంధాలు తెగిపోవడానికి కారణమైన విభేదాలను పరిష్కరించడానికి తాము కృషి చేస్తామన్నారు. దశాబ్దాల తరబడి మిత్రదేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి.

కెనడా మాజీ ప్రధాని ట్రూ డో గతంలో ఖలిస్థానీ ఉగ్రవాది హార్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉం డొచ్చని చేసిన వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తలు నెలకొన్నా యి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్యసంబంధాలు క్షీణించాయి.



సెస్ ఆడిటోరియంలో ఫ్యాక్ట్‌షీట్లను విడుదల చేస్తున్న మంత్రి సీతక్క

## గ్రామీణప్రాంత స్థితిగతులపై మరిన్ని అధ్యయనాలు జరగాలి

### ఫ్యాక్ట్‌షీట్లను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ (బేగంపేట), మే 30, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత స్థితిగతులపై మరిన్ని అధ్యయనాలు జరగాలని, వాటి ద్వారానే ప్రభుత్వం ప్రత్యేక పాలసీలను తీసుకువచ్చి బడ్జెట్ కేటాయింపుచేసే ఆస్కారం ఉంటుందని, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్(సెస్) ఆధ్వర్యంలో పేదరికం, అసమానతలపై దృష్టి సారించి ప్రధానంగా ఆరోగ్యం, పోషకాహారం, విద్యాభ్యాసం, నైపుణ్యాలు, ఉపాధి, సామాజిక భావోద్వేగ అభివృద్ధి, పని, కుటుంబ జీవితాలు, గృహ లక్షణాలు వంటి అంశాలపై జరిపిన అధ్యయనాలకు సంబంధించి ఫ్యాక్ షీట్స్‌ను శుక్రవారం బేగంపేటలోని సెస్ ఆడిటోరియంలో విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సీతక్క మాట్లాడుతూ సెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సర్వేలు అధ్యయనాలు ప్రభుత్వాలకు మార్గనిర్దేశం చేస్తాయన్నారు. సమాజ పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో ఈ అధ్యయనాలు తెలియజేస్తాయని తద్వారా ప్రభుత్వం బడ్జెట్‌లో ఎంత మేర కేటాయించాలనేది స్పష్టత వస్తుందన్నారు. దీంతో అసమానతలను రూపుమాపేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం తరుపున గిరిజన ప్రాంతాల్లోని 14,18ఏళ్ల లోపు చిన్నారులకు చిక్కీల రూపంలో బలవర్ధకమైన ఆహారాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు.

## ఎయిర్‌పోర్టులో 10 కిలోల గంజాయి స్వాధీనం

**శంషాబాద్, మే 30, ప్రభాతవార్త:** బ్యాంకాక్ నుండి వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద శంషాబాద్ ఎయిర్ పోర్ట్ అధికారులు పది కిలోల గాంజా స్వాధీనం చేసు కున్నారు. ఈ సంఘటన శుక్రవారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో చోటు చేసుకున్నది. బ్యాంకాక్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వస్తున్న థాయ్ ఎయిర్‌లైన్స్ 329 నంబర్ గల విమానంలో వచ్చిన ప్రయాణికుని వద్ద గంజాయి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అధికారులు శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పట్టుబడిన నిందితుడి వద్ద 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో అబ్కారీ కొలువుల పేరిట అమాయకులకు టోకరా.. మోసగాడి అరెస్టు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో అబ్కారీ ఉద్యోగాల పేరిట అమాయకులను మోసం చేసిన వైనం వెలుగు చూసింది. పలువురు అ మాయకుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి నకిలీ ఐడి కార్డుతో పాటు, నకిలీ అప్పాయింట్‌మెంట్ లేఖలను కూడా ఇచ్చిన మోసగాడిని జిల్లాలోని ఒకట వ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని అల్కాపూరి కాలనీకి చెందిన వినయ్‌కుమార్ ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని నిరుద్యోగులను ఈ మోసగాడు తెలివిగా మోసం చేసి పది లక్షల రూపాయలకు పైగా కాజేసినట్లు తేలిందని పోలీసులు వెల్లడించారు. వినయ్‌కుమార్ వద్ద నుంచి సెల్‌ఫోన్‌తోపాటు నకిలీ పత్రాలను జప్తు చేశారు. ఈ గోల్‌మాల్‌లో ఇతనికి సహకరించిన రమేష్ అనే మరో మోసగాడు పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నామని పట్టణ పోలీసులు తెలిపారు. ఈ తరహా మోసాల పట్ల నిరుద్యోగులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు కోరారు.



నిరుద్యోగ జెఎసి ధర్నాలో నినాదాలు చేస్తున్న ఆర్.కృష్ణయ్య

## తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలి

### మహాధర్నాలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 30, ప్రభాతవార్త:** కొత్త జిల్లాలకు, ఇతర ఆఫీసులకు అదనపు పోస్టులు సృష్టించి, జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో ఛైర్మన్ మోతీలాల్ నాయక్ అధ్యక్షతన హాలో నిరుద్యోగి–చలో ధర్నాచౌక్ పేరుతో జాబ్ క్యాలెండర్ ప్రకారం విడుదల చేయాల్సిన 13 నోటిఫికేషన్లు జూన్ 2న విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిధిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఆరేళ్ల క్రితం కొత్త జిల్లాలను, కొత్త కార్యాలయాలను ఏర్పాటు చేశారు కానీ ఇంతవరకు కొత్త పోస్టులను, సిబ్బందిని నియమించకుండా, పాత పోస్టులతో, పాత సిబ్బందినే సర్దుబాటు చేశారని గుర్తు చేశారు. వెంటనే వీటికి పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పృధ్వీ, తెలంగాణ విఠల్, వేముల రామకృష్ణ, రఘు, హరికృష్ణ, నందగోపాల్, ఉదయ్, సతీష్, రాజేందర్, జనార్ధన్ తదితరలు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 234

**హైదరాబాద్ (బేగంపేట) మే 30, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 234 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 37 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 44 దరఖాస్తులు, హోంశాఖకు సంబంధించి 18దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 55 దరఖాస్తులు, మున్సిపాల్‌శాఖకు సంబంధించి 18 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి 1 దరఖాస్తు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 60 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు ఉన్నత చదువుల కోసం ఒక శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని చిన్నారెడ్డిని కోరగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాకు ఫోన్ చేసి సమస్య వివరించి పరిష్కరించాలని చిన్నారెడ్డి సూచించారు. సిఎం ప్రజావాణీ ఇన్‌చార్జి, ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యాదేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు తెల్సుకుని ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు.

# ప్రతి ఐటిడిఎలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలి

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ప్రతి ఐటిడిఏ పరిధిలో ట్రైబల్ మ్యూజి యం ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు రీడింగ్‌హాళ్లు ఏర్పాటు చేయాలని పం చాయతీరాజ్ శాఖ మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్లతో ఆమె సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రథమ ప్రాధామ్యంగా తీసుకోవాలని, రాజీవ్ యువవికాసం, ఇందిరమ్మ గిరిజన వికాసాన్ని విజవంతంగా చేసి చూపించాలన్నారు. అంతే కాకుండా పాఠశాలలు తెరిచేలోపు వాటి మరమ్మతులను పూర్తి చేయాలన్నారు.
ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో వాగులు, వంకల మీద బ్రిడ్జిలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ఆదివాసం గిరిజన పిల్లలకు పౌష్టికాహారం అందచేయాలన్నారు. మేడారం జాతరకు అవసరమైన రహదారులు నిర్మా ణం, మౌలిక వసతులు కల్పన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మరింత నిబద్ధత, అంకిత భావంలో పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా అంకిత భావతంతో పనిచేసిన ఐటిడిఏ పిఒలను మంత్రి సీతక్క సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, ఏటూరునాగారం ఐటిడిఏ పిఒ చిత్రామిశ్రా, ఉట్నూరు ఐటిడిఏ పిఒ కుష్బుగుప్తా, ఐటిడిఏ భద్రాచలం పిఒ రాహుల్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల ఫలితాలు విడుదల



### సదస్సులు ముగిసేలోగా జిపిఒల నియామకం

### మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు తెలిపిన లచ్చిరెడ్డి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారమే గ్రామ పరిపాలన అధికారుల (జిపిఒ) నియామకం జరుగు తుందని తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామానికో అధికారిని నియమించబోతున్నారన్నారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దే అవకాశం ఏర్పడుతుందన్నారు. జీపీఓల నియామకంతో రెవెన్యూ వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి కృషి ఫలితంగానే ఇదంతా సాధ్యమైందన్నారు. జీపీఓల నియామకానికి సంబంధించిన ప్రక్రియ వేగవం తంగా సాగుతుంది. అందులో భాగంగానే ఇటీవల జీపీఓల నియామకానికి పరీక్షను నిర్వ హించారు. శుక్ర వారం పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, జీపీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గరికె ఉపేందర్ రావు, లక్ష్మి నరసింహా, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపే లక్ష్యంతోరాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చిందని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. భూ భారతిపై భూ యజమానులకు, రైతులకు, ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఇప్పటికే రెండు విడుతల సదస్సులు విజయవంతం అయ్యాయన్నారు. జూన్ 3 నుంచి జరిగే మూడో విడత సదస్సుల నాటికి జీపీఓలో విధుల్లో చేరే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శాంతిభద్రతల రక్షణలో పోలీసులు రాజీ పడొద్దు

### కామారెడ్డి జిల్లా పోలీసు విభాగం పనితీరుపై డిజిపి సమీక్ష

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్ర డిజిపి జితేందర్ శుక్రవారం కామారెడ్డి జిల్లా పోలీసు విభాగం పనితీరును సమీక్షించారు. జిల్లా పోలీసు విభాగం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఐజి చంద్రశేఖర్‌రెడ్డితోపాటు ఎస్‌పి రాజేష్ చంద్ర సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి కామారెడ్డికి వచ్చిన డిజిపి జితేందర్‌కు జిల్లా పోలీసు విభాగం తరపున గౌరవవందనం లభించగా.. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల నిర్వహణసహా అనేక అంశాల్లో తెలంగాణ పోలీసు విభాగం దేశంలో మొదటి స్థానంలో ఉందని, ఇందులో కామారెడ్డి పోలీసుల పాత్ర కూడా ఉందని తెలిపారు. దీనిని ఇలాగే కొనసాగించాలని ఆయన కోరారు.
శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు రాజీ పడకూడదని, నేరాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాల కట్టడికి కఠినంగా వ్యవహ రించాలని డిజిపి కోరారు.
జిల్లాలో ప్రతీ సబ్ డివిజన్, ప్రతీ సర్కిల్‌ల వారిగా సమీక్షలు నిర్వహించిన డిజిపి ఆయా ప్రాంతాలలో వున్న పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు ముఖ్యమైన కేసుల పురోగతిని అడిగి తెలుసు కుని, తగిన సూచనలు చేశారు. నేరాలు జరిగిన తరువాత విచారించే బదులు అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని డిజిపి ఆదేశించారు.
ప్రజలు ఎల్లవేళలా శాంతితో కూడిన సమాజాన్ని కోరుకుంటా రని, ఈ విషయంలో పోలీసుల పాత్ర కీలకం అని ఆయన అన్నారు. ప్రజలకు భద్రత కల్పించడం పోలీసుల విధి అని ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పోలీసులు గౌరవించాలని, ప్రతీ కేసులో విచారణ పక్కాగా జరగాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమా దాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆ యన కోరారు. ఈ విషయంలో హైవే అథారిటీ, రవాణా శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు జిల్లా ఎస్‌పి రాజేష్ చంద్ర జిల్లా పోలీసు విభాగం పనితీరుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కాగా కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సంద ర్శించిన డిజిపి జితేందర్‌ను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, పోలీసు కమిషనర్ సాయిచైతన్య మర్యాద పూర్వకంగా కలిశారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్‌టిసి సిబ్బంది

### అభినందించి, సన్మానించిన సంస్థ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజి ఎస్‌ఆర్‌టిసి) సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించి తమ బ్యాగులను, విలువైన వస్తువులను మరచిపోయిన ప్రయాణికుల తిరిగి భద్రంగా అందజేశారు. అలా అందజేసిన ఆర్‌టిసి సిబ్బందిని సంస్థ ఎండి విసి సజ్జనార్ శుక్రవారం వారిని బస్‌భవన్‌కు పిలిపించుకుని అభినందించడమే కాకుండా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వెంకన్న, సిటిఎం (కమర్షియల్) శ్రీధర్, సిపిఎం ఉషాదేవి పాల్గొన్నారు. ఈ నెల 25న సూర్యాపేట హైదరాబాద్ మార్గంలో వెళ్తోన్న బస్సులో ప్రయాణికురాలు తన బ్యాగ్‌ను మరిచిపోయారు. బస్సు సూర్యాపేట బస్‌స్టేషన్‌కు చేరుకోగానే ఆ బ్యాగ్‌ను కండక్టర్ కె అంజయ్య, డ్రైవర్ యాకుబ్ పాషా గుర్తించారు. అందులో రూ.6 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ ఉన్నాయి. వెంటనే వారు బ్యాగ్‌ను సూర్యాపేట డిపోలో అప్పగించారు. అనంతరం ఆర్‌టిసి అధికారుల సమక్షంలో ఆ బ్యాగ్‌ను ప్రయాణికురాలికి అందజేశారు. ఇంకొక ఘటనలో.. హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ పుష్పక్ బస్సులో ఒక ప్రయాణికురాలు రూ.8 లక్షల విలువైన బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగ్‌ను మరిచిపోయారు. ఈ నెల 15న బస్సు ఎయిర్ పోర్ట్ నుంచి లింగపల్లికి వస్తుండగా అల్విన్ క్రాస్‌రోడ్ వద్ద ఆ బ్యాగ్‌ను డ్రైవర్ ముబిన్ గుర్తిం చారు. దానిని మియాపూర్–2 డిపో అధికారులకు అందజేశారు.



మరొక ఘటనలో ఎయిర్‌పోర్ట్ బస్సులో శిల్పారామం వద్ద ఒక ప్రయా ణికుడు బ్యాగ్‌ను మరిచిపోయారు. అందులో రూ.3.50 లక్షల నగదు, 2 బంగారు గాజులు, ల్యాప్ టాప్.. మొత్తం 5 లక్షల విలువైన వస్తువులు ఉన్నా యి. వాటిని డ్రైవర్ రమేశ్ గుర్తించి.. అధికారుల సమక్షంలో ప్రయాణికుడికి అందజేశారు. ఈ నెల 25న ఈ ఘటన జరిగిందని ఆర్‌టిసి అధికారులు తెలిపారు. మానవత్వం చాటుకున్న సూర్యాపేట, మియాపూర్–2 డిపోలకు చెందిన సిబ్బంది కె అంజయ్య, డ్రైవర్లు యాకుబ్ పాషా, ముబీన్, రమేశ్‌ను ఆర్‌టిసి ఎండి సజ్జనార్ అభినందించారు. వారందరినీ హైదరాబాద్ బస్ భవన్‌కు పిలిపించుకుని ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం సన్మానించారు. మూడు వేర్వేరు ఘటనల్లో ప్రయాణికులు పొగొట్టుకున్న రూ. 19 లక్షల విలువైన బ్యాగ్‌లను ప్రయాణికులకు అందజేయడం ఆర్‌టిసి సిబ్బంది నిజాయితీకి నిదర్శమని సజ్జనార్ అన్నారు. ఆర్‌టిసి సిబ్బంది ఒక వైపు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే.. సేవాభావం కలిగి ఉండటం గొప్పవిషయమని కొనియాడారు.

# స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరిట రూ. 150 కోట్లకు కుచ్చుటోపి

### జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు బారులు తీరిన బాధితులు

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), మే 30, ప్రభాతవార్త:** స్టాక్ ఎక్ఛేంజ్‌లో పెట్టబడులు పెడితే లక్షకు లక్ష లాభం మీ పెట్టుబడికి భరోసా భారీ ప్రకటనలతో ఒక స్టాక్ ఎక్ఛేంజ్ పేరుతో ఘరాన మోసానికి పాల్పడిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలంరేపింది. బాధితులు, పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. స్వాతి, బాలాజీలు పెన్‌గ్విన్ చాటింగ్ స్టాక్ మార్కెట్ కంపెనీ పేరుతో ఒక సంస్థను ప్రారంభించారు.

ఈ పేరు ద్వారా అమాయకులను బురిడి కొట్టించి లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే కొద్ది రోజుల్లోనే లక్షకు లక్ష తిరిగి ఇస్తామని మొదట పెట్టుబడి పెట్టిన లక్ష రూపాయలకు కంపెనీ గ్యారెంటీ ఉంటుందని నమ్మించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఈ కంపెనీకి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని పెట్టుబడుదారులను నమ్మించారు. కంపెనీలో కేవలం 150మందికే స్థానం ఉందని, ఆలోచించినా ఆశాభంగం అని ప్రకటనలు గుప్పించడంతో పొట్టపట్టుకుని కూడబెట్టిన డబ్బులు ఈ కంపెనీలో పెట్టుబడులు పెట్టారు. కొన్ని సంవత్సరాల వరకు అధిక వడ్డీని వినియోగదారులకు అందిస్తూ పెట్టుబడిదారులను నమ్మించారు. దీంతో కంపెనీ కోట్ల రూపాయలకు పడగెత్తడంతోపాటు వినియోగదారులతో కిటకిటలాడింది.

గత కొద్దిరోజులుగా కంపెనీ వ్యవహారంపై అనుమానం వచ్చిన వినియోగదారులు తమ పెట్టుబడులను తిరిగి చెల్లించాలని ఒత్తిడి చేయడంతో ఒక్కసారిగా కంపెనీ మూతపడింది. ఉన్నట్టుండి కంపెనీ మూతపడడంతో దిక్కుతోచని వినియోగదారులు పోలీసలను ఆశ్రయించారు. ఒకరితరువాత ఒకరిగా వందలమంది జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు చేరుకోవడంతో పోలీసులు కూడా ఖంగుతిన్నారు. జీడిమెట్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో బాధితుల నుండి ఫిర్యాదులు తీసుకుని స్వాతి బాలాజీలపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జూన్ 1న ఎడ్‌సెట్ పరీక్ష

### 38,758 మంది దరఖాస్తు

### కన్వీనర్ వెంకట్రామ్‌రెడ్డి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిఈడీ కాలేజ్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎడ్ సెట్–2025 పరీక్షను జూన్ 1న నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 74 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎడ్‌సెట్–2025కి 38,758 మంది దరఖాస్తు చేసుకున్నారని ఎడ్ సెట్–2025 కన్వీనర్ ప్రొఫెసర్ బైరు వెంకట్రామ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 7,218 మంది పురుషులు ఉండగా, 31,539 మంది మహిళలున్నారు. పరీక్షను జూన్ 1న రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు మరో సెషన్‌ను నిర్వహించనున్నారు. పరీక్షను సిబిటి విధానంలో నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబోమని.. పరీక్షా కేంద్రంలోనికి పరీక్షకు 2 గంటల ముందు నుంచే అనుమతిం చనున్నట్టు అధికారులు ప్రకటించారు.

## జంతువుల రవాణా సవ్యంగా జరిగేలా చూడాలి

### ఎస్‌పిలు, కమిషనర్లకు డిజిపి జితేందర్ ఆదేశం

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** వచ్చే నెల ఏడవ తేదీన జరగనున్న బక్రీద్ సందర్భంగా జంతువుల రవాణా సవ్యంగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషన ర్లను డిజిపి జితేందర్ ఆదేశించారు. పలు సందర్భాలలో పశువులు ముఖ్యంగా ఆవులతో పాటు చిన్న వయస్సులో వున్న లేగ దూడలను కొందరు అక్రమంగా రవాణా చేస్తుంటారని, వీటి ని ఆపేందుకు ఇంకొందరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారని, ఇలాంటి ఘటనలు ఆయా ప్రాం తాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తాయని డిజిపి తెలిపారు. ఈ మేరకు డిజిపి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. జంతువుల రవాణా అంతా నిబంధన ల మేరకే జరగాలని, ఎక్కడా వీటి ఉల్లంఘన వుండకూడదని, ప్రతీచోట వెటర్నరీ వైద్యులు అందుబాటులో వుండాలని, వారి అనుమతి తరువాతే రవాణా జరగాలని డిజిపి ఆదేశించారు. బక్రీద్ సందర్భంగా గతంలో కొన్నిచోట్ల అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్న ఉదంతాలు వున్నందునా పోలీసు అధికారులు ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. బక్రీద్ సందర్భంగా ఎవరైనా చట్టాన్ని ధిక్కరిస్తే వారిపై కఠినంగా వ్యవహరించాలని డిజిపి ఆదేశించారు.





సిఐటియు నూతన కార్యాలయ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న సీఐటియూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

## శ్రామికవర్గ పోరాటాలకు కేంద్రం సిఐటియు నూతన కార్యాలయం

### సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 30, ప్రభాతవార్త:** శ్రామిక వర్గ పోరాటాలకు కేంద్రం సీఐటియూ నూతన కార్యాలయమని సీఐటియూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని రిసాలగడ్డలో సీఐటియూ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సీఐటియూ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐటియూ సీనియర్ నాయకులు పి.రాజారావు జెండా ఆవిష్కరించారు. చుక్క రాములు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో తపన్‌సేన్ మాట్లాడుతూ సీఐటి యూ కార్యాలయం మొత్తం కార్మికుల నుండి వసూలు చేసిన నిధితోనే కట్టటం జరిగిందని, కార్మికులు ఇలా నిధిని ఇవ్వటం అభినందనీయమన్నారు. దేశంలో పాలకులు అవలంభిస్తున్న విధానాలు ప్రజలు, కార్మికుల మధ్య కుల మతవిద్వేషాలు రెచ్చగొడుతూ ఐక్యతను విచ్ఛిన్నం చేసేవిగా ఉంటున్నాయని విమర్శించారు.

## ప్రాణం తీసిన పార్కింగ్ గొడవ


### ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

### పరారీలో నిందితుడు

**హైదరాబాద్ (ఎల్‌బినగర్), మే 30, ప్రభాతవార్త:** పార్కింగ్ చేసిఉన్న కారును తాకించాడనే కోపంతో ఓ వ్యక్తిని చితకబాదగా అతడు మృతి చెందాడు. ఈ విషయంపై అపార్టుమెంట్ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోలేదు. కాగా ఈ ఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కొత్తపేట డివిజన్ న్యూమారుతినగర్ కాలనీ వైష్ణవి రుతిక అపార్టుమెంట్‌లో ఈనెల 21న ఈ ఘటన జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన గంద్ర నాగిరెడ్డి(48) రియల్ ఎస్టేట్ వ్యాపారి. అదే అపార్ట్‌మెంట్‌లో అద్దెకుంటున్న పూరి కామాక్షి ఇంటికి ఆమె అల్లుడు కృష్ణ రాజమండ్రి నుంచి వచ్చాడు. అతడు తన కారును అపార్ట్‌మెంట్ వద్ద పార్కు చేశాడు. ఆ తర్వాత వచ్చిన నాగిరెడ్డి కూడా అతడి కారు వెనక తన కారు పార్కు చేశాడు. అయితే కన్నా తిరిగి వెళుతుండగా ఆయన కారుపై గీతలు కనిపించడంతో నాగిరెడ్డిని పిలిపించాడు. ఇద్దరి మధ్య జరిగిన గొడవ ఘర్షణకు దారితీసింది. ఈ సందర్భంగా జరిగిన దాడిలో రియల్ ఎస్టేట్ వ్యాపారి నాగిరెడ్డికి బలమైన గాయాలు కాగా బాధితుడిని ఆస్పత్రికి తరలించగా పరీక్షించి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కాగా అదేరోజు రాత్రి మృతుడు నాగిరెడ్డి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసి పదిరోజులు దాటినా వారు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఇదిలా ఉండగా నాగిరెడ్డిపై దాడిచేసి అతని మరణానికి కారణమైన నిందితుడు కన్నా అదేరోజు పారిపోగా కామాక్షి కూడా ఇంటికి తాళం వేసి వెళ్లిపోయింది. పోస్టుమార్టం నిమిత్తం నాగిరెడ్డి మృతదేహాన్ని ఆయన సొంత గ్రామానికి తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.



మృతుడు నాగిరెడ్డి (ఫైల్)



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బాధిత కుటుంబసభ్యురాలు సంతోష్‌గుప్తా, న్యాయవాది అతుల్ అగర్వాల్, శ్రీనివాస్ తదితరులు

## అగ్నిమాపక శాఖ నిర్లక్ష్యం వల్లే 17 మంది ప్రాణాలు పోయాయి

### గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాద ఘటనపై న్యాయవిచారణ జరపాలి: బాధిత కుటుంబసభ్యులు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ఇటీవల గుల్జార్‌హౌస్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని, అగ్నిమాపక శాఖ నిరక్ష ్యం వల్లే 17 మంది తమ కుటుంబసభ్యుల ప్రాణాలు కోల్పోయా రని బాధిత కుటుంబసభ్యురాలు సంతోష్‌గుప్తా ఆరోపించారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో గోషామహల్ నివాసి శ్రీనివాస్, న్యాయవాది అతుల్ అగర్వాల్‌తో కలిసి ఆమె మాట్లాడారు. ఈ అగ్నిప్రమాదంలో తల్లిదండ్రులు, సోదరుడు, బాబాయి కుటుంబాలతోపాటు తన కూతుర్ని కూడా కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన ఇన్ని రోజులైనా ప్రభుత్వ అధికారులు నిరక్ష ్యంగా మాట్లాడడం తమను తీవ్రంగా కలిసి వేస్తుందని అందుకే మీడి యా ముందుకు రావాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సైతం ఇప్పటివరకు తమని సంప్రదించలేదని ఇంత పెద్ద ఘటన జరిగి నప్పటికీ ప్రభుత్వ అధికారుల నిరక్ష ్యం స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో ఈ ఘటనపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ నిర్వహించి బాధ్యులపై చర్యలు

# ఎన్టీఆర్ శతజయంతి, నటప్రస్థాన అమృతోత్సవాలవేళ ఈ గౌరవం

### నటుడిగా 50 యేళ్లు, పద్మభూషణ్ అందుకున్న తరుణంలో అవార్డు

### సిఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వానికి బాలకృష్ణ ధన్యవాదాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 30:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తనకు ఎన్టీఆర్ జాతీయ అవార్డు ఇచ్చేందుకు ప్రకటించిన విషయాన్ని బాల కృష్ణ స్వయంగా ప్రకటిస్తూ, తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పలు శుభ సందర్భాలు ఒకేసారి కలిసివచ్చిన ఈ తరుణంలో ఈ అవార్డు దక్కడం దైవ నిర్ణయంగా, తన తండ్రి నందమూరి తారక రామారావు గారి ఆశీర్వాదంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. "ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు పూర్తిచేసుకున్న అద్భుతమైన ఘడియలు ఒకవైపు, ఎన్టీఆర్ నట ప్రస్థాన 75 సంవత్సరాల అమృతోత్సవాలు జరుగుతున్న శుభ ఘడియలు మరోవైపు, నటుడిగా నేను 50 ఏళ్ల స్వర్ణోత్సవం పూర్తి చేసుకున్న శుభ సందర్భం ఇంకొక వైపు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పద్మభూషణ్‌తో సత్కరించిన ఇలాంటి తరుణంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్టీఆర్ జాతీయ అవార్డును నాకు ప్రకటించడం నా అదృష్టంగా, దైవ నిర్ణయంగా, నాన్న ఆశీర్వాదంగా భావిస్తున్నాను' అని అన్నారు. ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన పురస్కారానికి తనను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జ్యూరీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపకుంటున్నానని బాలకృష్ణ వెల్లడించారు. 'ప్రపంచం నలుమూలలా ఉన్న తెలుగు ప్రజల దీవెనలు, నాన్నగారి చల్లని కృప, భగవంతుని ఆశీర్వాదాలు నాకు ఎల్లవేళలా ఇలానే ఉండాలని కోరు కుంటున్నాను' అని బాలకృష్ణ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# వారీశ్‌తో ఈటల భేటీ!

### కెసిఆర్‌తో ఫోన్‌చేసి మాట్లాడారు: పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 30:** సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారని అప్పట్లో ఇందిరాగాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన బీఆర్ఎస్, బీజేపీలపై పలు విమర్శలు




గుప్పించారు. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి అపరకాళీ అని మెచ్చుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి మోదీకి పోలిక ఏంటని ఆయన ప్రశ్నించారు. బీజేపీ,బీఆర్ఎస్ సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. బండి సంజయ్‌ను బీజేపీ అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌తో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? అని అన్నారు. కేసీఆర్ కిషన్ రెడ్డి కలయిక వల్లే బండి సంజయ్ ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారని బీజేపీ ఎమ్మెల్యే పరోక్షంగా చెబుతున్నారుబీజేపీ నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారని, రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

రాజాసింగ్ వ్యాఖ్యలపై సమాధానం చెప్పే దమ్ముందా కిషన్ రెడ్డికి, బీజేపీ నేతలు ముందుగా వారి ఎమ్మెల్యే రాజా సింగ్ వ్యాఖ్యలకి సమాధానం చెప్పాలన్నారు. రాజా సింగ్ వ్యాఖ్యల్ని పోల్చి చూస్తే బీజేపీ లో బిఆర్ఎస్ విలీనం తథ్యమని తేలుతుందన్నారు. కాళేశ్వరం విషయంలో నోటిసులు రాగానే షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారని, ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారని ఆరోపించారు. నోటిసులు రాగానే కేసిఆర్, ఈటలకు పాత బంధం మళ్ళీ చిగురించిందన్నారు. ఈటల రాజేందర్ మోదీ పార్టీలో ఉన్నారా? కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల కేసీఆర్‌తో చేతులు కలుపుతున్నారని ఆరోపించారు. కవిత లెటర్ లీక్ వెనక ఆమె ప్రమేయం లేదా కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉండి ఉండవచ్చనని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# ఆస్తుల కోసం కెసిఆర్ కుటుంబంలో ఫైట్: మంత్రి కోమటిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 30:** బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కుటుంబంపై, పార్టీలోని అంతర్గత పరిస్థితులపై తీవ్రమైన తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపణలు చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులైన కేటీఆర్, కవిత, హరీశ్ రావు మధ్య ఆస్తుల పంపకాల విషయంలో తీవ్రమైన గొడవలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విభేదాలు బయటపడి వారు విడిపోకుండా ఉండేందుకే వారంతా కలిసి డ్రామా ఆడుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ నేతల మధ్య సఖ్యత లేదని, వారి మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా నాశనమైందని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. వారి అసమర్థ పాలన వల్లే రీజినల్ రింగ్ రోడ్డు వంటి కీలకమైన ప్రాజెక్టులు కూడా ఆగిపోయాయని విమర్శించారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేయడంలో అడ్డుపడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు.

### అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో స్వర్ణం సాధించిన అగసర నందినికి సిఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 30:** ఏషియన్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో అగసర నందిని స్వర్ణ పథకాన్ని సాధించింది. తెలంగాణ ప్రతిష్ఠను విశ్వవేదిక పై చాటి చెప్పిన అగసర నందినికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలను అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నానని ట్విట్టర్ వేదికగా తెలిపారు.

# ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు

### కేరళపై తీవ్రప్రభావం

**న్యూఢిల్లీ, మే 30:** నైరుతి రుతుపవనాలు బలంగా ముందుకు సాగుతున్న కొద్దీ వాయువ్య భారతదేశంలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దేశవ్యాప్తంగా వచ్చే 48 గంటల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణశాఖ ఐఎండి హెచ్చరించింది. ముఖ్యంగా కేరళలో భారీ వర్షపాతం పడే అవకాశం ఉందని, రాష్ట్రంలోని అనేక జిల్లాలకు హెచ్చరికలు కూడా వాతావరణశాఖ జారీ చేసింది. కేరళలోని ఎనిమిది జిల్లాలకు రెడ్ అలర్ట్, ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కేరళలోని పతనంతిట్ట, కొట్టాయం, ఎర్నాకులం, ఇడుక్కి, కోజికోడ్ సహా ఎనిమిది జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. తిరువనంతపురం, కొల్లం, అలప్పుజ, త్రిశూర్ సహా ఆరు జిల్లాలకు సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కొనసాగుతున్న భారీ వర్షాల దృష్ట్యా, కేరళ అంతటా జిల్లా యంత్రాంగాలు శుక్రవారం అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాయి. ఇడుక్కిలో, హైరేంజ్ ప్రాంతాలలో రాత్రి ప్రయాణాన్ని సాయంత్రం 7 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు నిషేధించారు. దేశంలోని చాలా ప్రాంతాలలో వార్షిక నైరుతి రుతుపవనాలు బలంగా ముందుకు సాగుతున్నందున రాబోయే నాలుగు నుండి ఐదు రోజుల్లో వాయువ్య భారతదేశంలోని అనేక ప్రాంతాలలో ఈదురుగాలులతో కూడిన విస్తృతమైన ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని కూడా ఐఎండి హెచ్చరించింది. ప్రస్తుతం పశ్చిమ రాజస్థాన్, మధ్య ఉత్తరప్రదేశ్‌లోని ఉత్తర ప్రాంతాలలో ఎగువ వాయు తుపాను కారణంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. జమ్మూకాశ్మీర్‌లడఖ్, గిల్గిట్‌బాల్టిస్తాన్, ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీలలో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. జూన్ 2 వరకు ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలో కొన్నిచోట్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. మే 30, 31 తేదీల్లో జమ్ముకాశ్మీర్, లడఖ్, గిల్గిట్‌బాల్టిస్తాన్, ముజఫరాబాద్‌లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది. అలాగే తమిళనాడులోని కోస్తాప్రాంతం, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో నైరుతి ప్రభావంత ఒక మోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖప్రకటించింది.



# బిఆర్ఎస్ మోడల్ అభివృద్ధికి దిక్సూచి

### చైనా త్రీగోర్జెస్ డ్యామ్‌తో సమానమైన కాళేశ్వరం ప్రాజెక్టు

### లండన్‌లో 'బ్రిడ్జ్ ఇండియా ఇండియా వీక్' సదస్సులో కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 30:**దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మార్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ నిరూపించిందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పేర్కొన్నారు. 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్యం? అన్న అంశంపై శుక్రవారం లండన్ బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, పాలసీలపై తన అనుభవాలు, ఆలోచనలను ఈ సదస్సులో కేటీఆర్ పంచుకున్నారు.



సంపదను సృష్టించడంతో పాటు దాన్ని సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచ డమే తమ హయాంలో తెలంగాణను దేశంలో ప్రత్యేకంగా నిలిపిందని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలోని తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రగతిశీల పనులు స్వతంత్ర భారత చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఎవరు చేయలేదన్నారు. 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ అద్భుతంగా వివరించారు. తలసరి ఆదాయంలో 12వ స్థానం నుండి మొదటి స్థానానికి ఎలా ఎదగవచ్చో తెలంగాణ నుండి భారతదేశం లోని ఇతర రాష్ట్రాలు నేర్చుకోవచ్చన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానిం చడంతో పాటు నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందన్నారు.

వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్న ఈ సదస్సులో మాట్లాడిన కేటీఆర్, ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకునే చైనాలోని త్రీ గార్జియస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద బహుళ ఎత్తిపోతల పథకం కాళేశ్వరంతో 80 మీటర్ల సముద్ర మట్టపు ఎత్తు నుంచి 600 మీటర్ల ఎత్తుకు నీళ్లను తీసుకునిపోయి ప్రతీ సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామన్నారు. ఇండియా లాంటి ప్రజాస్వామ్య దేశంలో ఒక ప్రాజెక్టును నిర్మించడం చాలా కష్టం అన్న కేటీఆర్, అందుకు కావలసిన అన్ని రకాల అనుమతులను తీసుకొని, ప్రాజెక్టుతో నష్టపోతున్న నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం 3 సంవత్సరాల కాలంలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామన్నారు. ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగానే ఉన్న ఇండియాలో ప్రతి ఇంటికి శుద్ధిచేసిన తాగునీటిని అందించడం స్వప్నంగానే ఉన్న సమయంలో, కేసీఆర్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం దేశంలోనే తొలిసారి కోటి ఇండ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించిందన్నారు. 2014లో తలసరి ఆదాయంలో 12వ స్థానంలో ఉన్న తెలంగాణ, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతిశీల విధానాలతో 2023 నాటికి నంబర్ వన్ స్థానానికి చేరుకుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పారిశ్రామిక అనుకూల విధానాల కారణంగా గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఫేస్‌బుక్‌తో పాటు ప్రపంచంలోని ప్రఖ్యాత టెక్ కంపెనీలు అమెరికా తర్వాత తమ అతిపెద్ద క్యాంపస్లను హైదరాబాదులో నెలకొల్పాయని కేటీఆర్ చెప్పారు. అపార అవకాశాలను అందించడంతో పాటు కలల్ని నిజం చేసుకోవాలనుకునే ప్రతీ ఒక్కరికీ తెలంగాణ లైట్ హౌజ్ లాంటిదన్నారు. ఇండియాతో పాటు ప్రపంచానికే తెలంగాణ దిక్సూచి అన్నారు. తన ప్రసంగంతో తెలంగాణ సక్సెస్ జర్నీని సాధికారికంగా వివరించిన కేటీఆర్, బ్రిడ్జ్ ఇండియా సదస్సులో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచారు.

# సిఎం రేవంత్‌రెడ్డితో ఎఎం రత్నం భేటీ

### హరిహర వీరమల్లు టిక్కెట్ ధరలపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 30:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ సినీ నిర్మాత ఏఎం రత్నం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రానికి సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ భేటీకి సంబంధించిన వివరాలను చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా వెల్లడించింది. నిర్మాణ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం, 17వ శతాబ్దపు చారిత్రక నేపథ్యంలో 'హరిహర వీరమల్లు' చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకు సంబంధించిన విశేషాలను ఏఎం రత్నం ముఖ్యమంత్రికి వివరించారు.

ముఖ్యంగా, తెలంగాణ రాష్ట్రంలో సినిమా టికెట్ల ధరల అంశం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. తమ సినిమాకు సంబంధించిన విషయాలపై చర్చించడానికి విలువైన సమయాన్ని కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిర్మాత ఏఎం రత్నం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రంలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. భారీ బడ్జెట్‌తో, పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా జూన్ 12వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత ఏఎం రత్నం ముఖ్యమంత్రితో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఇంటికే!

### 20 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ విక్టరీ

**న్యూచండీగఢ్, మే 30:** ఐపిఎల్ 18వ సీజన్‌ముగింపుదశకు వచ్చేకొద్దీ ఉత్కంఠ పెరుగుతోంది. శుక్రవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై ముంబయి ఇండియన్స్ 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. చేసాడు. రోహిత్‌శర్మకూడా అర్ధసెంచరీతో అదరగొట్టాడు. దీనితో నిర్ణీత 20 ఓవర్లలో 228 పరుగులుచేసిభారీ లక్ష్యం విధించింది. జానీ బెయిర్‌స్టో 22 బంతుల్లో 47 పరుగులుచేస్తే రోహిత్‌వర్మకూడా ఎడాపెడా ఫోర్లు,



సిక్స్‌లు కొట్టాడు. కొన్ని మ్యాచ్‌లలో విఫలం అయినా ఈ మ్యాచ్‌లో అదరగొట్టాడు. 50 బంతుల్లో 81 పరుగులు చేసాడు. సూర్య కుమార్‌యాదవ్ 20 బంతుల్లో 33 పరుగులు తిలక్‌వర్మ 11 బంతుల్లో 25పరుగులు, హార్థిక్ పాండ్యా 9 బంతుల్లో 22 పరుగులుచేసారు. దీనితో నిర్ణీత 20 ఓవర్లలోనే ముంబయి 228 పరుగులు చేసింది. తదనంతరం బ్యాటింగ్‌చేసిన గుజరాత్‌కు ఈ మ్యాచ్‌లో ఓటమితో గుజరాత్ టైటాన్స్ ఇంటిదారి పట్టకతప్పలేదు. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ముంబయి ఐదు వికెట్ల నష్టానికి 228 పరుగులుచేసి గుజరాత్‌కు భారీ లక్ష్యం నిర్దేశించింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన గుజరాత్ లక్ష్యఛేదనలో ఓటమితప్పలేదు. ఆరువికెట్ల నష్టానికి 208 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో 20 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ విజయం సాధించినట్లుప్రకటించారు. ప్లేఆఫ్స్‌లో మెరుగైన రికార్డు ఉన్న ముంబయి ఇండియన్స్ ఇప్పటికే ఐపిఎల్‌లో ఐదుసార్లు విజేతగా నిలిచింది. ర్యాన్ రిల్కటన్‌ప్లేస్‌లో తుదిజట్టులోకి వచ్చిన జానీ బెయిర్‌స్టో విధ్వంసం ఓటమి ఎదురయింది. ఆదివారం జరిగే క్వాలిఫయర్2లో పంజాబ్ ముంబయి జట్లు తలపడతాయి. గుజరాత్‌లో సాయిసుదర్శన్ 80 పరుగులుచేసాడు. వాషింగ్టన్‌సుందర్ 48పరుగులు చేసినా గుజరాత్ దూకుడు చూపించలేక పోయింది. కమిందు మెండిస్ 20, రూథర్‌ఫోర్డ్ 24, రాహుల్ తెవాటియా 16 పరుగులుచేసారు షారూక్‌ఖాన్13 పరుగులుచేసాడు. చివరిలో ముంబయి బౌలర్లు పుంజుకుని పరుగులు కట్టడిచేయడంతో స్కోరువేగం తగినగ గుజరాత్ ఓటమి చవిచూసింది. ముంబయి బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్‌రెండు, బుమ్రా రిచర్డ్ గ్లీసన్, శాంట్నర్, అశ్వినికుమార్ ఒక్కో వికెట్ తీసారు.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/అపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-06-25) ఆదిలాబాద్ ద్వారకా నగర్ I; PEK4SGL11564319, 11752279, 11800485. అర్మూర్ జీఎల్; PB56SGL11377381, 11397243, 11657695, 11659575, 11768328, 11794473. బాన్సువాడ కామరెడ్డి జీఎల్; PCV9SGL11415253, 11442117, 11776570. భద్రాచలం ఆర్‌టిసి బస్ స్టాండ్; PEK5SGL11787484. బోధన్ నాందేడ్ మెయిన్ రోడ్ జీఎల్; PEJ7SGL11600092, 11657354. భోంగిర్ హైదరాబాద్ రోడ్ జీఎల్; PCW1SGL11775329. (12-06-25) భూపాల్‌పల్లి జయశంకర్ విగ్రహం జీఎల్; PCW2SGL11470455, 11692146. గద్వాల్ రాజీవ్ మార్గ్ జీఎల్; PCW4SGL11416960, 11638390, 11654938. గజ్వేల్ పిద్చేడ్ జీఎల్; PEJ6SGL11395873, 11569657, 11566961, 11688671, 11726164. హాలియా దేవరకొండ మెయిన్ రోడ్ I; PGC7SGL11365145, 11419211, 11416697, 11616066, 11726475, 11791475, 11802747. హుస్నాబాద్ అక్కన్నపేట్ చౌరస్తా జీఎల్; PCW5SGL11479237, 11513529, 11697715, 11710332. హుజూరాబాద్ వరంగల్ రోడ్ I; PJH1SGL11516078, 11537208. జనగాం బాలాజీ నగర్ జీఎల్; PCW7SGL11379765, 11529759. (13-06-25) కాగజ్‌నగర్ పటేల్ రోడ్ జీఎల్; PGM7SGL11511838, 11553364, 11573663, 11600241, 11614883, 11632534, 11790793. కామారెడ్డి జీఎల్; P86QSGL11444818, 11484288, 11486235, 11502306, 11499920, 11498812, 11584977, 11640575, 11652805, 11654741, 11708317, 11722562, 11747935, 11775307, 11775266, 11768634, 11789866, 11803214. కరీంనగర్ జీపీసీ టవర్స్ జీఎల్; PCW8SGL11531900, 11636443, 11802540. ఖమ్మం జీఎల్; PB54SGL11383392, 11445664, 11551071, 11563247, 11567530, 11571051, 11582921, 11770693, 11772182, 11764592, 11783415, 11785734. ఖమ్మం జమ్మిబండ రోడ్ జీఎల్; PGG1SGL10953573, 11377083, 11393502, 11496416, 11590249, 11692845. కొండ మల్లెపల్లి సాగర్ రోడ్ I; PJV4SGL11515429, 11549937, 11624120, 11640483, 11792397. (16-06-25) కోరుట్ల బిజిఎల్; PV44SGL11414787, 11706831, 11742809, 11740669, 11774973. మంచెరియాల్ హైదరాబాద్ రోడ్ I; PCW9SGL11571270, 11640867, 11640843, 11641300, 11658744, 11693269, 11774440, 11787663. మనుగూరు అశోక్ నగర్ జీఎల్; PCX1SGL11186206, 11518177. మెదక్ టిఎల్ బ్రాంహ్మణ్ స్ట్రీట్ జీఎల్; PCX2SGL11401554, 11430408, 11493937, 11519713, 11528899, 11793725. మిర్యాలగూడ వీజీఎల్; P7B7SGL11551085, 11629965, 11638141. ములుగు గాంధీ చౌక్ I; PJV5SGL11383989, 11481261, 11528687, 11532770, 11571666, 11660686, 11766621, 11801240. (17-06-25) నాగర్‌కర్నూల్ బిజిఎల్; P21DSGL11008508, 11442372, 11640801, 11724226. నల్గొండ బిజిఎల్; P558SGL11690937. నారాయణ్‌పేట్ సర్వీరెడ్డి చౌరాస్తా I; PJH5SGL11514677, 11614812, 11640711, 11707749, 11724410. నిర్మల్ గంగా కాంప్లెక్స్ జీఎల్; PCX4SGL11429028, 11482834, 11484136, 11480049, 11533057, 11571200, 11583457, 11694519, 11767209. నిజామాబాద్ జీఎల్; PB94SGL11430955, 11498959, 11641267, 11806320. నిజామాబాద్ వినాయక నగర్ జీఎల్; PCX5SGL11696951, 11727874, 11762524, 11791816. (18-06-25) పర్కల్ బస్ స్టాండ్ I; PJG8SGL11378820, 11400390, 11413071, 11653559, 11748709, 11781810. పెద్దపల్లె సుభాష్ నగర్ కమాన్ రోడ్ జీఎల్; PEO3SGL11384193, 11414773, 11438530, 11511538, 11511564, 11554136, 11639743, 11650576, 11661870, 11695005. సదాశివపేట్ రాచయ్య నగర్ జీఎల్; PCX6SGL11465822, 11616574, 11782364. సంగారెడ్డి పాత బస్ స్టాండ్ I; PJG6SGL11710272. సంగారెడ్డి బిజిఎల్; P4D3SGL11417249, 11530751, 11613817, 11639775, 11654154, 11768095. సత్తుపల్లి సూపర్‌మార్కెట్ జీఎల్; PCX8SGL11385515, 11397015, 11426790, 11477890, 11512635, 11535370, 11567946, 11597074, 11613889, 11661113, 11723243, 11730822. (19-06-25) శంశాబాద్ బిజిఎల్; PY30SGL11313537, 11567568, 11786900. సిద్దిపేట మెదక్ రోడ్ జీఎల్; PGM8SGL11380697, 11482720, 11634245, 11640826, 11697366, 11775500. సిరిసిల్ల మెయిన్ రోడ్ జీఎల్; PB66SGL11398695, 11432066, 11731385. సూర్యాపేట్ గాంధీ విగ్రహం I; PJG4SGL11258537, 11381522, 11384141, 11415680, 11426768, 11480080, 11550682, 11548809, 11639733, 11741195. తాండూర్ ఇందిరా చౌక్ జీఎల్; PDA6SGL11652110. తొర్రూర్ వరంగల్ రోడ్ I; PJH3SGL11414193, 11485618, 11590899, 11731551. (20-06-25) వనపర్తి రాజీవ్ చౌక్ జీఎల్; PCX9SGL11478786, 11764045. వరంగల్ జీఎల్; P04ISGL11595605. వరంగల్ జీఎల్ రెండు; PB55SGL11431421, 11489273, 11515960, 11536068, 11642361, 11731092, 11775312. వరంగల్ కెయు క్రాస్‌రోడ్ జీఎల్; PGP7SGL11485146, 11572100, 11604375. యెల్లందు మైన్ రోడ్ జీఎల్; PGC4SGL11426508, 11467165, 11559168, 11692673, 11725015, 11742705, 11767809, 11785900. జహీరాబాద్ ఆర్‌టిసి బస్ డిపో జీఎల్; PER4SGL11414285, 11685992, 11698705, 11705970.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం.. జిల్లాల ప్రతినిధుల ఎంపిక

### రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఏర్పాట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 30:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రం నలుమూలలా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో వివిధ వేడుకల్లో పాల్గొననున్నారు. అదే విధంగా, జిల్లాల్లో జరిగే వేడుకల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మొత్తం 32 జిల్లాలకూ మంత్రులు, సలహాదారులు, వివిధ పదవుల్లో ఉన్న నాయకులను ప్రతినిధులుగా నియమించింది. వీరు ఆయా జిల్లాల్లో జరిగే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. వేడుకల సందర్భంగా ప్రతి జిల్లాలో ముందుగా తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరులకు నివాళులు అర్పించనున్నారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేలా ప్రభుత్వం సూచనలు జారీ చేసింది. ఇక జిల్లాల వారీగా ఎవరు ఏ ప్రాంతాల్లో ప్రతినిధులుగా హాజరవుతారన్న వివరాలను ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వుల రూపంలో విడుదల చేసింది.

ఆదిలాబాద్-మహ్మద్ అలీ షబ్బీర్(ప్రభుత్వ సలహాదారు), భద్రాద్రి కొత్తగూడెం-తుమ్మల నాగేశ్వరరావు(వ్యవసాయ శాఖ మంత్రి), హనుమకొండ-కొండా సురేఖ (అటవీ, దేవాదాయ శాఖ మంత్రి )జగిత్యాల్-లక్ష్మణ్‌కుమార్(ప్రభుత్వ విప్), జయశంకర్ భూపాలపల్లి-పోడెం వీరయ్య(ఛైర్మన్, ఫారెస్ట్ కార్పొరేషన్), జనగాం-బీర్ల ఐలయ్య(ప్రభుత్వ విప్), జోగులాంబ గద్వాల్-ఏపి జితేందర్‌రెడ్డి (ప్రభుత్వ సలహాదారు), కామారెడ్డి-పటేల్ రమేశ్‌రెడ్డి(ఛైర్మన్ టూరిజం కార్పొరేషన్), కరీంనగర్-డి.శ్రీధర్‌బాబు(పరిశ్రమలు, ఐటీ మంత్రి), ఖమ్మం-భట్టి విక్రమార్క(డిప్యూటీ సిఎం), కుమురంభీం అసిఫాబాద్-బండ ప్రకాశ్(కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్), మహబూబాబాద్-జె.రామచందర్ నాయక్ (ప్రభుత్వ విప్), మహబూబ్‌నగర్-జూపల్లి కృష్ణారావు టూరిజం మంత్రి), మంచిర్యాల-హర్కర వేణుగోపాల్ (ప్రభుత్వ సలహాదారు), మెదక్-కె.కేశవరావు(ప్రభుత్వ సలహాదారు), మేడ్చల్-పట్నం మహేందర్‌రెడ్డి(ప్రభుత్వ విప్), ములుగు-సీతక్క(పంచాయతీరాజ్ శాఖ మంత్రి), నాగర్‌కర్నూల్-జి.చిన్నారెడ్డి (వైస్ ఛైర్మన్ ప్లానింగ్), నల్లగొండ-కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి(రోడ్లు భవనాల శాఖ మంత్రి), నారాయణపేట-గురునాథ్‌రెడ్డి(ఛైర్మన్ పోలీస్ హౌజింగ్), నిర్మల్-సిరిసిల్ల రాజయ్య(ఛైర్మన్ ఫైనాన్స్ కమిషన్), నిజామాబాద్-అనిల్ ఎరావత్రి (ఛైర్మన్ మినరల్ కార్పొరేషన్), పెద్దపల్లి-నేరెళ్ల శారద(ఛైర్‌పర్సన్ వుమెన్ కమిషన్), రాజన్న సిరిసిల్ల- ఆదిశ్రీనివాస్ (ప్రభుత్వ విప్), రంగారెడ్డి-వేం నరేందర్‌రెడి (సిఎం సలహాదారు), సంగారెడ్డి-దామోదర రాజనర్సింహ(వైద్య శాఖ మంత్రి), సిద్దిపేట-పొన్నం ప్రభాకర్(బీసీ సంక్షేమ శాఖ మంత్రి), సూర్యపేట-ఉత్తమ్‌కుమార్‌రెడ్డి(నీటపారుదల శాఖ మంత్రి), వికారాబాద్-గడ్డం ప్రసాద్‌కుమార్(అసెంబ్లీ స్పీకర్), వనపర్తి-ప్రీతం(ఛైర్మన్ ఎస్సీ కార్పొరేషన్), వరంగల్-పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి(రెవెన్యూ శాఖ మంత్రి), యాదాద్రి భువనగిరి-గుత్తా సుఖేందర రెడ్డి(కౌన్సిల్ ఛైర్మన్) జాతీయ జెండాలను ఎగురవేయనున్నారు

# 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్'

ఘనంగా ' సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్ణ కొత్త ప్రస్తుతం టాలీవుడ్ ప్రపంచ స్థాయికి ఎదిగిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ నుంచి సినిమాలు వస్తున్నాయంటే అందరి దృష్టి పడుతోంది. ఇలాంటి టాలీవుడ్‌లో ఇప్పుడు ఓ కొత్త ప్రొడక్షన్ కంపెనీ వచ్చింది. 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్ణ అంటూ ఓ కొత్త ప్రొడక్షన్ హౌస్ రాబోతోంది. గురువారం నాడు ఈ కొత్త బ్యానర్ లోగోని లాంచ్ చేశారు. అనంతరం 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్ణ బ్యానర్ అధినేత జేజే మీడియాతో ముచ్చటించారు. ఆయన ఏం చెప్పారంటే టాలీవుడ్‌లోకి నిర్మాతగా వస్తుండటం ఆనందంగా ఉంది. మా లాంటి కొత్త వారిని టాలీవుడ్ ఎంతో ఘనంగా స్వాగతిస్తోంది. ఇక్కడి పెద్దలు మాకు ఎంతో గైడెన్స్



ఇచ్చారు. ఫిల్మ్ ఛాంబర్‌లో మా సంస్థను రిజిస్టర్ చేశాం. మాకు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి కూడా సహకారం లభించింది. మా సంస్థ లోగోను నేడు ఆవిష్కరించడం ఆనందంగా ఉంది. మా సంస్థ లోగోలో చూపించినట్టుగా ఆ వెలుగుని అంతటా పంచాలని ఆశిస్తున్నాం.
పరిశ్రమలో పరస్పర సహకారం, ఎదుగుదల అనే కాన్సెప్ట్‌తో ఆ లోగోను డిజైన్ చేయించాం. ఇక్కడ మేం కొత్త వారిని ఎంకరేజ్ చేయడానికి, కొత్త కథల్ని తెరపైకి తీసుకు రావడానికి ప్రయత్నిస్తాం. మా 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రి యేషన్స్ణ బ్యానర్‌పై త్వరలో ఒక భారీ సినిమా ప్రారంభం కానుంది. భవి ష్య త్తులో ఎన్నో మం చి చిత్రాలను నిర్మించాలన్నదే మాలక్ష్యం అని తెలిపారు.

# '8 వసంతాలు'

మైత్రీ మూవీ మేకర్స్, ఫణీంద్ర నర్సెట్టి అనంతిక సనీల్‌కుమార్ '8 వసంతాల్లు జూన్ 20న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాల్లు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్ సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని,వై రవిశంకర్ నిర్మించిన '8 వసంతాల్లు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబో తోం దని ప్రోమోలు ప్రామిస్ చేశాయి. మేకర్స్ ఈ మాన్సూన్ సీజన్‌లో సి ని వా ని థియేటర్స్ లోకి తీసుకు రావ డానికి సిద్ధమ య్యారు. జూన్ 20న ఈ సి ని వా థి యే ం ట ర్ల లో విడుదల కానుంది. హృ ద య ా న్ని కదిలించే ప్రేమ గాథ మరో మూడు వారాలలో ప్రేక్ష కులకు గొప్ప అను భూతిని పంచ బోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అనంతిక సనీల్‌కుమార్ బ్యూటీఫుల్ గా వున్నారు. అద్భుతమైన చీరలో ఆమె ఫ్లజెంట్ గా కనిపించారు. ఆమె జుట్టులో గులాబీ ఆమె లుక్, క్యారెక్టర్ నేచర్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. వరుస మ్యూజికల్ హిట్స్ ని అందిస్తున్న హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ చిత్రానికి వ మ్యూ ్య జి క్



సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ పరంగా చాలా ప్రాముఖ్యత ఉంటుంది. విశ్వనాథ్ రెడ్డి డీఓపీ గా వర్క్ చేస్తున్నారు. అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైన్‌ను, శశాంక్ మాలి ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్స్‌తో దూకుడుగా ప్రమోషన్స్ చేయడానికి రెడీ అవుతున్నారు.

తారాగణం: అనంతిక సనిల్‌కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీరా కిషోర్.
సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి,
నిర్మాతలు: నవీన్ యెర్నేని,
వై రవిశంకర్
,బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్,
సిఇఒ: చెర్రీ,
సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, డీఓపీ: విశ్వనాథ్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ మ్యూల్,
ఎడిటర్: శశాంక్ మాలి,
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబాసాయి కుమార్ మామిడిపల్లి,
యాక్షన్ కొరియోగ్రఫీ: వింగ్ చున్ అంజి,
పీఆర్వో: వంశీశేఖర్,
మార్కెటింగ్: ఫస్ట్ షో.

# పోలీస్ కంప్లెయింట్



సూపర్ స్టార్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా 'పోలీస్ కంప్లెయింట్ణ మూవీ నుంచి వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్ విడుదల హారర్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో సరికొత్త కాన్సెప్ట్ మూవీలో సూపర్ స్టార్ కృష్ణ మీద స్పెషల్ సాంగ్ సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఛాలెంజింగ్ రోల్స్ చేస్తూ ప్రేక్షకులకు దగ్గరైన నటి వరలక్ష్మి శరత్ కుమార్. బ్లాక్ బస్టర్ సినిమాలు చేసి స్టార్ రేంజ్ కు చేరిన వరలక్ష్మి శరత్ కుమార్.. తాజాగా తెలుగులో 'పోలీస్ కంప్లె యింట్ణ మూవీ చేస్తోంది. ఈ మూవీ లోని వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్‌ను సూపర్ స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సినిమాలో పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌తో పాటు, తొలిసారి ఆద్యంతం వినోదాన్ని కలిగించే పాత్రలో వరలక్ష్మి నటించడం విశేషం. ఈ చిత్రంలో సూపర్ స్టార్ కృష్ణ మీద స్పెషల్ సాంగ్ షూట్ చేసామని, అది సినిమాకే మెయిన్ హైలెట్ అని ఈ సందర్భంగా నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రాన్ని ఎమ్మెస్కె ప్రమిదశ్రీ ఫిలిమ్స్, శ్రీ విష్ణు గ్లోబల్ మీడియా సంస్థల సంయుక్త బ్యానర్లలో సింగపూర్ బాలకృష్ణ, మల్లెల ప్రభాకర్ సంయుక్తంగా నిర్మిస్తుండగా, అఘోర (తెలుగు, తమిళం), ఆప్త, పౌరుషం, రాఘవరెడ్డి, ఆదిపర్వం వంటి చిత్రాలను రూపొందించిన దర్శకుడు సంజీవ్ మేగోటి తెరకెక్కిస్తున్నారు.

# నవీన్‌చంద్ర చేతుల మీదుగా 'యముడు' టీజర్

ఆకట్టుకునే విజువల్స్, ఆర్ఆర్ రెగ్యులర్ కమర్షియల్, లవ్, యాక్షన్ చిత్రాల కంటే కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలనే ఆడియెన్స్ ఎక్కువగా ఆదరిస్తున్నారు. ఇలాంటి ట్రెండ్‌లోనే ప్రస్తుతం ఓ మైథలాజికల్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ చిత్రం రాబోతోంది. జగన్నాథ పిక్చర్స్ పతాకంపై జగదీష్ ఆమంచి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం 'యముడ్ణు. 'ధర్మో రక్షతి రక్షితఃణ అనే ఉప శీర్షిక. ఈ చిత్రంలో శ్రావణి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇది వరకే ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ జనాల్లో క్యూరియాసిటీని పెంచేసింది.
తాజాగా 'యముడ్ణు చిత్రం నుంచి టీజర్‌ను రిలీజైంది. ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ హీరో నవీన్ చంద్ర రిలీజ్ చేశారు. టీజర్‌ను చూసిన అనంతరం చిత్రయూనిట్‌ను అభినందించారు. ఇక ఈ టీజర్‌ను గమనిస్తే ఇదొక మైథలాజికల్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ మూవీ అని అర్థం అవుతుంది. సిటీలోఉన్న అమ్మాయిలు మిస్ అవుతుండటం, నాటకాల్లో యముడు వేషం వేసే వ్యక్తికి ఈ హత్యలకు సంబంధం ఉందేమో అన్నట్టుగా టీజర్‌ను కట్ చేశారు. యముడు భూలోకంకి వచ్చి నరకంలో విధించే శిక్షలన్నీ ఇక్కడే విధిస్తాడేమో అన్నట్టుగా కనిపిస్తోంది.
'ధర్మంతు సాక్షాత్ భగవత్ ప్రణీతమ్ణ అనే డైలాగ్ చూస్తుంటే, ఈ సినిమా హిందూ ధర్మాన్ని ఆధారంగా చేసుకుని కొత్త దృక్పథాన్ని చూపించబోతుందన్న ఆసక్తి కలుగుతుంది. హిందు ధర్మం నుంచి ఓ కొత్త పాయింట్‌తో ఆసక్తికరంగా సినిమాను మల్చినట్టు అనిపిస్తుంది. టీజర్‌లో విష్ణురెడ్డి వంగా కెమెరా వర్క్, భవాని రాకేష్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మరింత ప్రభావవంతంగా అని పించింది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్లను మేకర్లు ప్ర క టి ం చ న ు న్నా ర ు.
నటీనటులు : జగదీష్ ఆమంచి, శ్రావణి శెట్టి, ఆకాశ్ చల్లా తదితరులు.
సాం కే తి క బృందం:
బ్యానర్ : జగన్నాథ పిక్చర్స్,
కథ, దర్శకుడు, నిర్మాత : జగదీష్ ఆమంచి,
రైటర్ : హరి అల్లసాని, జగదీష్ ఆమంచి,
స్క్రీన్ ప్లే : శివ కుంద్రపు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : రజిని ఆమంచి, ఎడిటర్ : కెసిబి హరి, డిఓపి : విష్ణు రెడ్డి వంగా,సంగీతం : భవాని రాకేష్,
పీఆర్వో : సాయి సతీష్.






# మైత్రీహాసిక చిత్రం'రామాయణం'

యాష్ వర్సస్ రణబీర్: రామాయణంలో భారీ యాక్షన్ మొదలైంది భారతీయ సినీ ప్రపంచంలో అతి ప్రతిష్టాత్మకంగా మారిన మైతీహాసిక చిత్రం 'రామాయణ్ణు ఇప్పుడు మరింత అంచనాలను పెంచింది. ప్రముఖ నటుడు, నిర్మాత 'రాకింగ్ స్టార్ యాష్ణు ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్‌తో కలిసి యాక్షన్ సన్నివేశాలపై పని చేస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్ణు, ణుది సుసైడ్ స్క్వాడ్ణు వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ దర్శకత్వం వహించారు. ఇప్పుడు ఆయన 'రామాయణ్ణు కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరిం చేందుకు రూపొందించ బడుతోంది.



యాష్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యాష్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. ఆయన పాత్ర యాక్షన్‌తో నిండినది,' రామాయణ్ణులోని రావణుడిని మరింత శక్తి వంతంగా, చూపించేందుకు ప్రత్యేక శ్రమ తీసుకుంటున్నారు. తాజా గా విడుదలైన సెట్స్ ఫొటోల్లో యాష్ ఒక శక్తివంతమైన, యుద్ధ సిద్ధంగా కనిపిస్తూ ఆకట్టుకున్నారు.
ఆయన శారీరక రూపాం తరం రావణుని పాత్రకు పూర్తి న్యాయం చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమ వుతోంది. ఈ మైతీహాసిక చిత్రానికి నితేష్ తివారీ దర్శకత్వం వహి స్తుం డగా, నమిత్ మల్హోత్రా కలిసి నిర్మిస్తున్నారు.

# నేచురల్ థ్రిల్లర్‌గా 'మార్గన్'

సూపర్ నే చ ు ర ల్ థ్రిల్లర్‌గా రాబో తోన్న 'మార్గన్ణు అందరినీ ఆకట్టుకుంటుంది.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో విజయ్ ఆంటోని.
మల్టీ టాలెంటెడ్ విజయ్ ఆంటోని నటించిన కొత్త చిత్రం'మార్గన్ణు. లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బానర్ పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిస్తున్నారు. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీని జూన్ 27న విడుదల చేస్తున్నారు.
ఈ సినిమా ద్వారా విజయ్ ఆంటోని మేనల్లుడు అజయ్ ధీషన్‌ను విలన్‌గా పరిచయం చేస్తుండటం విశేషం.ఈ చిత్రంలో సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్‌సాగర్, అజయ్ ధీషన్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి, అంతగారం నటరాజన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పుడు ప్రమోషన్స్‌ను పెంచేసింది. ట్రైలర్‌ను రిలీజ్ చేసి సినిమాపై



అంచనాలు పెంచేసారు మేకర్లు. 'మార్గన్ణు ట్రైలర్ చూస్తుంటే సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌లా అనిపిస్తోంది. సస్పెన్స్, క్రైమ్, ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌లా కనిపిస్తోంది. ఇక ఇందులో చూపించిన షాట్స్, యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ అందరిలోనూ ఆసక్తిని పెంచేలా ఉన్నాయి. మరీ ముఖ్యంగా విజయ్ ఆంటోనీ యాక్షన్, అజయ్ ధీషన్ ప్రజెన్స్ మరింతగా అంచనాలు పెంచేస్తున్నాయి. ట్రైలర్ లాంచ్‌లో భాగంగా'మార్గన్ణు టీం హైదరాబాద్‌కు విచ్చేసింది. ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో విజయ్ ఆంటోని మాట్లాడుతూ, నాకు లియో జాన్ పాల్ ఐదేళ్లుగా తెలుసు. లీడింగ్ డైరెక్టర్లంతా కూడా లియోని ఎడిటర్‌గా పెట్టుకుంటారు. అతను చాలా గొప్ప ఎడిటర్.'మార్గన్ణు కథను నాకు చెప్పినప్పుడు అతని స్టైల్ నాకు నచ్చింది. 'మార్గన్ణు ట్రైలర్ అందరికీ నచ్చింది. నా సిస్టర్ జయ కొడుకు అజయ్‌ని ఈ చిత్రంతో లాంచ్ చేస్తున్నాను. ఇంతకు ముందు 'బిచ్చగాడు 2ణు సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాడు. అజయ్ డెడికేషన్ చూసి ఈ చిత్రంలో ఛాన్స్ ఇచ్చాను. రామ్ సర్ నాకు చాలా ఏళ్ల నుంచి మంచి స్నేహితుడు. నా మొదటి సినిమా 'నకిలీణుని తెలుగులో రిలీజ్ చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మేం ఇద్దరం మంచి స్నేహితులుగా ఉన్నాం. ఆయన నాకు ఎప్పుడూ అండగానే ఉంటూ వచ్చారు. ఇప్పుడు 'మార్గన్ణును రిలీజ్ చేస్తున్నారు. త్వరలోనే 'భద్రకాళిణు కూడా రానుంది. నా మూవీ తెలుగులో రిలీజ్ అవుతోందంటే మొత్తం బాధ్యతను భాష్యశ్రీ చూసుకుంటారు. మా కాంబోలో ఇది 12వ చిత్రం. దీప్శిఖ రోల్ అందరినీ ఆకట్టుకుంటుంది. బ్రిగిడా గొప్ప నటి. 'మార్గన్ణు చాలా గొప్పగా వచ్చింది. ఇదొక సూపర్ నేచురల్ థ్రిల్లర్. సీట్ ఎడ్జ్ ఇంటెన్స్ థ్రిల్లర్‌గా ఉంటుంది. జూన్ 27న రాబోతోన్న 'మార్గన్ణు మూవీని అందరూ చూడండి అని అన్నారు. లియో జాన్ పాల్ మాట్లాడుతూ, దర్శకుడిగా 'మార్గన్ణు నాకు మొదటి చిత్రం. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోని సర్, రామాంజనేయులు సర్‌కు థాంక్స్.
ఇంత వరకు నేను ఎడిటర్‌గా ఎన్నో చిత్రా లను చేశాను.

# 'పరమపదసోపానం'

అర్జున్ అంబటి 'పరమపద సోపానమ్ణు నుండి 2వ లిరికల్ సాంగ్ 'బూమ్ బూమ్ణు విడుదల
'అర్ధనారిణు 'తెప్ప సముద్రమ్ణు 'వెడ్డింగ్ డైరీస్ణు వంటి వైవిధ్యమైన సినిమాల్లో హీరోగా నటించి అలరించిన అర్జున్ అంబటి. అటు తర్వాత 'బిగ్ బాస్ణు రియాలిటీ షో ఫ్యామిలీ ఆడియన్స్‌కి కూడా దగ్గరయ్యారు. అతను హీరోగా రూపొందిన లేటెస్ట్ మూవీ 'పరమపద సోపానమ్ణు. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. 'ఎస్.ఎస్.మీడియాణు సంస్థ పై గుడిమిట్ల సువర్ణలత సమర్పణలో గుడిమిట్ల శివ ప్రసాద్ నిర్మించారు.గుడిమిట్ల ఈశ్వర్ సహ నిర్మాతగా వ్యవహరించారు. స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసిన నాగ శివ 'పరమపద సోపానమ్ణు చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహించారు. మాస్ మహారాజ్ రవితేజ 'ఈగల్ణు వంటి భారీ బడ్జెట్ సినిమాతో సంగీత దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న దేవ్ జాండ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ప్రపంచవ్యాప్తంగా జూలై 11న గ్రాండ్ గా విడుదల కాబోతోంది 'పరమపద సోపానమ్ణు. ఇటీవల ప్రమోషన్లను కూడా మొదలుపెట్టారు. ఇందులో భాగంగా విడుదల తేదీ పోస్టర్ ను అలాగే 'చిన్ని చిన్ని తప్పులేవ్ణో అనే లిరికల్ సాంగ్ ను విడుదల చేశారు.ఈ రెండిటికీ కూడా ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది.
ముఖ్యంగా 'చిన్ని చిన్ని తప్పులేవ్ణో పాట బాగా వైరల్ అయ్యి సినిమాపై అంచనాలు పెంచింది. ఇక ప్రమోషన్లలో భాగంగా 2వ లిరికల్ సాంగ్ ను కూడా విడుదల చేశారు చిత్ర యూనిట్ సభ్యులు. 'భూమ్ భూమ్ణు అంటూ సాగే ఈ పెప్పీ మాస్ నెంబర్‌ను కొద్దిసేపటి క్రితం యూట్యూబ్లో విడుదల చేశారు. స్టార్ సింగర్ గీతా మాధురి ఈ గీతాన్ని ఆలపించారు. ఆమె మాట్లాడుతూ, 'పరమపద సోపానమ్ణు లో 'భూమ్ భూమ్ణు అనే పాటని పాడాను.నాగ శివపూరి వద్ద చాలా సినిమాలకు అసోసియేట్‌గా వర్క్ చేశారు. ఇప్పుడు దర్శకుడిగా మారి మనముందుకు పరమపద సోపానం ని తీసుకొస్తున్నారు. 'భూమ్ భూమ్ణు పాటని చాలా ఎంజాయ్ చేస్తూ



పాడాను. ఇది మంచి స్వింగ్ ఉన్న పాట. కచ్చితంగా ఈ పాట అందరినీ అలరిస్తుంది. టీం అందరికీ థాంక్స్ అండ్ ఆల్ ది బెస్ట్" అంటూ చెప్పుకొచ్చారు. 'భూమ్ భూమ్ణు పాటని గీతా మాధురి ఎంతో ఉత్సాహంగా అందరినీ హుషారెత్తించే విధంగా పాడారు.

# 'థగ్ లైఫ్' గొప్ప సినిమా

"థగ్ లైఫ్ణు చాలా గొప్ప సినిమా. ప్రేక్షకుల రుణం తీర్చుకోవడానికి తీసిన సినిమా. జూన్ 5న మీ అందరి రెస్పాన్స్ కోసం ఎదురుచూస్తున్నాను: గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్. ఈ సంవత్సరం భారత సినీప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో "థగ్ లైఫ్ణు ఒకటి. కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హైఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. త్రిష,శింబు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్‌గా సెన్సేషన క్రియేట్ చేసింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు "థగ్ లైఫ్ణు భారీగా విడుదల చేయబోతోంది. ఈ రోజు మేకర్స్ వైజాగ్ లో గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.
ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్ మాట్లాడుతూ,అందరికీ నమస్కారాలు వైజాగ్ ప్రజలు నన్ను ఎంతగానో దగ్గరకి తీసుకున్నారు. 21 ఏళ్ల వయసులో ఇక్కడికి వచ్చాను. అప్పటికి నా మొహం కూడా ఎవరికి తెలీదు. షూటింగ్ చాలా సాఫీగా జరిగింది. సినిమా రిలీజ్ అయిన తర్వాత ఎక్కడ కూడా నడవలేని ఫ్యాన్ బేస్‌ని 'మరో చరిత్రణు అనే చిత్రం ఇచ్చింది. తర్వాత ఏక్ తుజే కేలియే సినిమా చేసినప్పుడు కూడా తెలుగు ప్రేక్షకులు మన కుర్రాడు హిందీకి వెళ్లి కొట్టాడురా అని అభినందించారు. అలాంటి వైజాగ్లో సాగర సంగమం, ఏక్ తుజే కేలియే, శుభసంకల్పం సినిమాలు చేశాను. ఇది నాకు సొంత ఇల్లు లాంటిది. మంచి ఆర్ట్ ఎక్కడ కనిపించినా దానికి నేను సెల్యూట్ చేస్తాను. అలాగే నేర్చుకున్నాను. నేను కొన్ని బ్యాడ్ ఫిలిమ్స్ చేశాను. అయితే నాబ్యాడ్ ఫిలిమ్స్ మర్చిపోయి కేవలం మంచి సినిమాలనే గుర్తుపెట్టుకున్నా. అందుకుగాను మనస్ఫూర్తిగా మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మంచి సినిమాలు మీకు అందించడం నా బాధ్యత. నేను 15 తెలుగు సినిమాలు చేస్తే అందులో 13 విజయవంతమైన చిత్రాలుగా నిలిచాయి. అది విజయాల్ని మీరే ఇచ్చారు. ఫ్లాప్స్ మాత్రమే నేను ఇచ్చాను. ఇది నిజం. ప్రేక్షకుల రుణం తీర్చుకోవడానికి "థగ్ లైఫ్ణు సినిమా మీకు అందిస్తున్నాను. ఒక కళాకారుడు చేసే పని ఇదే ఇది. చాలా గ్రేట్ ఫిలిం ఇది. శింబు బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో కనిపించారు. అభిరామి అద్భుతమైనటువంటి నటన కనబరిచారు. నాజర్‌తో నాది వెరీలాంగ్ జర్నీ. ఆయన లాంటి నటుడు దొరకడం చాలా కష్టం. త్రిష పెర్ఫార్మెన్స్‌ని చాలా ఎంజాయ్ చేస్తారు. చాలా గొప్ప సినిమా చేశామని మేము నమ్ముతున్నాం. జూన్ 5న మేము అనుకున్నది కరెక్టా లేదా అనేది మీరు సినిమా చూసి చెప్పాలి. ఈ సినిమాకి మీరు ఇచ్చే రియాక్షన్ కోసం ఎదురుచూస్తున్నాను. జూన్ 5న అందరం థియేటర్స్ లో కలుద్దాం అన్నారు.



హీరో శింబు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. తెలుగు అభిమానులందరికీ ధన్యవాదాలు. జూన్ 5న ఈ సినిమా మీ ముందుకు వస్తుంది. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు కూడా మంచి సినిమాలు సపోర్ట్ చేస్తారు. ఈ సినిమా కూడా చాలా మంచి సినిమా. తప్పకుండా మీ అందరికి నచ్చుతుంది. జూన్ 5న మీరందరూ చూడాలని కోరుకుంటున్నాను. ఓజీలో ఒక పాట పాడాను. ఆ పాట త్వరలోనే రిలీజ్ కాబోతోంది. పవన్ కళ్యాణ్ కోసం ఎప్పటినుంచో ఒక పాట పాడాలని ఉండేది. అది ఓజీ తో తీరింది. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా కూడా త్వరలో రిలీజ్ కాబోతుంది.

# అందాల రాణికి బ్లూ క్రౌన్




ప్రపంచ సుందరి పోటీలను ఏటా కోట్లాది మంది వీక్షిస్తారు. ప్రతిభావంతులైన వందలమంది అందాల రాణులు... తమ దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఇందులోని ప్రతి దశకూ ప్రత్యేకత ఉన్నా... తుది విజేత ఎంపికకే అత్యంత ప్రాధాన్యత. అందులోనూ అందరినీ ఆకట్టుకునేది కిరీటమే. మరి దీని గురించిన ఆసక్తికరమైన విషయాలు మనమూ తెలుసుకుందామా!

ప్రపంచంలోని అత్యంత పురాతన, ప్రతిష్టాత్మకమైన అందాల పోటీల్లో మిస్ వరల్డ్ పాజెంట్ ఒకటి. దీన్ని 1951లో బ్రిటిష్ టెలివిజన్ హోస్ట్ ఎరిక్ మోర్లీ చిత్రం. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి నాలుగేళ్లు కిరీటధారణ ఏమీ జరగలేదు. 1955 నుంచి మాత్రమే ఈ సంప్రదాయం మొదలైంది.

**ధగధగలాడే బ్లూ క్రౌన్...** ప్రస్తుతం మిస్వరల్డ్ పోటీల్లో వినియోగిస్తున్న కిరీటాన్ని బ్లూ క్రౌంగా పిలుస్తున్నారు. దీనికి గొప్ప చరిత్రే ఉంది. 1970 వరకూ దీన్ని మిస్ యూకే కిరీటంగా వాడేవారట. మిస్వరల్డ్ పోటీలకోసం అంతకుముందు వాడిన జెస్టర్స్ కిరీటం దెబ్బతినడంతో 1972లో మిస్వరల్డ్ ఎంపికైన బెలిండా గ్రీన్ కి దీన్ని అలంకరించారు.. ఆ తర్వాత 'బ్యూటీ విత్ ఎ పర్పస్' ఇనిషియేటివ్‌లో భాగంగా క్వీన్ ఎలిజబెత్-2 మిస్ వరల్డ్ సంస్థకు ఈ క్రౌన్ బహుమతిగా అందించారు. ఆవిడకు ఆభరణాలు తయారు చేసే వ్యాపారి గారార్డ్స్ ఈ క్రౌన్ డిజైన్ చేశారు. అలా 1979 నుంచి స్వల్ప మార్పులతో మిస్ వరల్డ్ విజేతలకు కిరీటధారణ చేయడానికి దీన్ని వాడుతూ వచ్చారు. ప్రస్తుతం ఉపయోగిస్తున్న క్రౌన్‌ని జపాన్‌కి చెందిన మికిమోటో అనే సంస్థ 2017లో డిజైన్ చేసింది. ఈ క్రౌన్ విలువ సంగతేమోకానీ... దీన్ని 2 మిలియన్ అమెరికన్ డాలర్లకు మాత్రం బీమా చేశారట. ప్రత్యేకత ఇది.. అసలు దాన్ని తుదిపోటీల్లో జరిగే కిరీటధారణ వేడుకలో మాత్రమే వాడతారట. ఆ తర్వాత విజేత రెప్లికాతోనే ఇతర కార్యక్రమాలకు హాజరవుతారు. ఇది కూడా చాలా ఖరీదైనది. నీలి రంగు గ్లోడ్, దాని చుట్టూ వైట్ గోల్డ్ మెరిసిపోయే ఆరు తెల్లటి శాఖలు... వజ్రాలు, ముత్యాలు, నీలాలు, స్పటికం వంటి జాతి రత్నాల మేళవింపుతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులో ఏర్పాటుచేసిన ఆరు శాఖలూ ఆరు ఖండాలకు సూచికట.

**నీలం, తెలుపు రంగులు...** దేశాల మధ్య సమగ్రతను స్పష్టం చేసింది. అంతేకాదు. ఈ కిరీటాన్ని విజేత తలకు సరిపోయేలా, అవసరాన్ని బట్టి సర్దుబాటు చేసుకునేలా డిటాచబుల్ బేస్తో తయారు చేశారు. □

# గిరిజన నేత కళల పరిరక్షణకు..



**చదువుకి తగ్గ ఉద్యోగం చేస్తే.... మంచి జీతం వస్తుంది. కానీ, ఆత్మసంతృప్తి కావాలంటే... మనసుకి నచ్చింది చేయాలంటారామె. ఆ ప్రయత్నంలో గిరిజన తెగల సంప్రదాయ నేత కళల పరిరక్షణకు నడుం కట్టారు. వాటికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిపెట్టారు. కళాకారులకు ప్రతిభకు తగ్గ ఉపాధి కల్పిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నుంచి ఫ్యాషన్‌గా మారిన రిచా మహేశ్వరి కథ ఇది.**

రిచా పుట్టిపెరిగింది ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో అయినా స్వరాష్ట్రం మాత్రం ఒడిశా, అందుకే ఈ ప్రాంతమంటే ఆమెకు ప్రత్యేకాభిమానం, ఇంజినీరింగ్ పూర్తయ్యాక సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారామె. పదిహేనేళ్ల పాటు వివిధ హోదాల్లో పనిచేసి మంచి జీతం అందుకున్నారు. అయినా ఆమెను అసంతృప్తి వెంటాడేది. ముఖ్యంగా తనకి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నా యనీ, యాంత్రికంగా పనిచేయాల్సి వస్తోందనీ బాధపడేవారు. అందుకే, నచ్చిన పని ఏదైనా చేయాలనుకున్నారు. అది వెతుక్కోవడానికి మొదట ఉద్యోగమే మానేయాలనుకున్నారు రిచా. కానీ, తర్వాత మనసు మార్చుకుని ఏడాది పాటు లీవ్ పెట్టి ఒడిశాలోని గ్రామీణ ప్రాంతాలలో పర్యటించారు. అప్పుడే స్థానికంగా ప్రాచుర్యంలో ఉన్న ఎన్నో కళలు, నేతలు గురించి తెలిసింది. ముఖ్యంగా పిప్లీ ఆప్లిక్ వర్క్ నువపట్నాలోని ఖండువా ఇకత్ రిచాను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదనంగా సంబల్పూర్, సోనేపూర్, బర్పల్లి... వంటి వాటితో పాటు సహజ రంగులతో అలంకరించే కోరాపుట్ కోటపాడ్ శాలువాలు ఇలా గిరిజన తెగల సంప్రదాయ నేత రకాలెన్నో ఉన్నాయని అర్థమైంది. వాటిల్లో కొన్ని ప్రచుర్యంలో ఉన్నా... వాటికి తగిన గుర్తింపు రావాల్సిన అవసరం ఉంది. అందుకే, వాటిని ఆధునిక ప్రపంచానికి పరిచయం చేయాలనుకు న్నారు. స్థానిక గిరిజన నేతల సంఘాల వారితో మాట్లాడారు. ఇందుకు వేదికగా 'బోయిటో' పేరుతో అలంకరణ స్టూడియో ఏర్పాటు చేశారు. కళింగ చరిత్రలో పత్తి వ్యాపారం, పట్టు సేకరణప్రధాన వాణిజ్యంగా ఉండటాన్ని గుర్తించారు. బోట్ ద్వారా ఇదంతా జరగడం, ఆ బోటునే బొయిటో అని పిలుస్తారని తెలిసి తన బ్రాండ్‌కి ఈ పేరే పెట్టారు. అంతేకాదు. ఈ అరుదైన చేనేత నైపుణ్యాలు భవిష్యత్తులో మరుగున పడిపోకుండా డాక్యుమెంటేషన్ కూడా చేస్తున్నారు రిచా.

**ఇబ్బందులెన్నో..** నిజానికి ఈ ప్రయాణం అంత సులువుగా జరగలేదు. ఈ పనులన్నీ ఆచరణలోకి రావడానికి రిచాకు ఆరునెలలకు పైగానే సమయం పట్టంది. 'నా ఆలోచనలిన చెప్పినప్పుడు వాళ్లంతా శ్రద్ధగా వినేవారు కానీ పెద్దగా స్పందించేవారు కాదు. మొదట ఈ పరిస్థితి నాకు



అర్థమయ్యేది కాదు. అలాగని వెనక్కి తిరిగి వెళ్లాను కోలేదు. తరచూ ఆ గిజనులతో మాట్లాడుతూ ఉండటం వల్ల క్రమంగా అనుబంధం పెరిగింది. నేనూ వారి సంస్కృతిని అర్థం చేసుకోగలగాను. అయినా సరే ఎప్పటికప్పుడు బోలెడు సవాళ్లు ఎదురయ్యేవి' అంటారామె. మొదట ఒక 'రింగా' నేయడానికి బోండా కమ్యూనిటీకి చెందిన నలుగురు ఒడియా మహిళలు ఒప్పుకొన్నారు అదే రిచా మొదటి విజయం. అది మొదలు క్రమంగా.. మరింత మంది ముందుకు వచ్చారు. ఇప్పుడు బొయిటో నుంచి చిన్న చిన్న మార్పులతో ట్రెంచ్‌కోట్లు, ప్యాంట్లు, కిమోనో జాకెట్లు.. వంటి అనేక ఉత్పత్తులను తీసుకువచ్చాం. క్రమంగా వారికి ఉపాధి దొరికింది. బోయిటో ఫస్ట్ కలెక్షన్.. 'ది బోయిటో బిగినింగ్స్' పేరుతో భువనేశ్వర్, ముంబయిలతో పాటు ఢిల్లీలోని బికనేర్ హౌస్, గోవాలోని వేల్సాంగ్ ఆర్ట్ అండ్ డిజైన్ గ్యాలరీలో ప్రదర్శించారు. గొప్ప ఆదరణ లభించింది. నేత కళల సంస్కృతిని భవిష్యత్తు తరాలకు అందించడమే లక్ష్యంగా సాగుతున్నా అంటారామె. □

# విహారానికి స్టైల్‌గా వేద్దాం ?



విహారనికి వెళ్లితే ఏ దుస్తులు తీసుకెళ్లాలి అన్నదే సమస్యగా కనిపిస్తుంది! అవును మరి... అనుకూలంగా ఉండాలి, స్టైలిష్‌గానూ కనిపించాలంటే దుస్తుల ఎంపిక కాస్త కష్టమే. అందుకే ఒక డ్రెస్ సూట్‌కేస్‌లోకి వెళితే రెండింటిని బయటికి తీస్తాం. ఈ కష్టాన్ని గమనించారు. కాబట్టే 'ట్రిప్ వేర్', 'వెకే వేర్' అంటూ బోలెడు డిజైన్లు తీసుకొచ్చారు. ఒక రెండో రకాలు కాదు... మ్యాక్సీ డ్రెస్‌లు, ఫ్రాక్‌లు, స్కర్ట్‌లు, ప్యాంట్ సూట్‌లు... ప్రయత్నించాలే కానీ ఎన్నో రకాలు. తేలికగా ఉండటమూ తప్పనిసరి. అందుకే వాళ్ల ఎంపిక కాటన్, రేయాన్, మల్‌మల్ రకాలే! సన్నని షోల్డర్ స్ట్రాప్ నుంచి ఫుల్ లెంత్ హ్యాండ్ అంతా ప్రత్యేకమే! బ్యాగ్, పర్స్ బాదరబందీలు వద్దు అనుకుంటే పాకెట్ రకాలైనా ఎంచుకోవచ్చు. నీటితో నిండిన బీచ్‌లైనా... పచ్చని మొక్కలతో కూడిన పర్వత ప్రాంతాలైనా.... చారిత్రక కట్టడాలున్న ప్రదేశాలైనా... ఏ చోటకైనా నప్పేలా ఉంటాయి. వాటిలో మీ స్టైల్‌కి సరిపోయేవేంటో ఎంచుకోవడమే మీ వంతు తీసుకెళ్లడానికి తేలికగా, శరీరానికి హాయిగా, ఫొటోలకు అనువుగా... స్టైల్‌ని హైలైట్ చేస్తూ భలేగున్నాయి కదూ! జీన్స్, టీ షర్టులను, పక్కన పెట్టి వెకే వేర్లకు ఓటేయండి. మరి!











# బచ్చలి పకోడి



**కావలసినవి పదార్థాలు :** తాజా బచ్చలి ఆకులు-20, శనగపిండి-కప్పు, బియ్యపిండి-చెంచా, కారం-చెంచా, వాముపొడి-అరచెంచా, ఉప్పు-పావుచెంచా, అల్లంముద్ద-అరచెంచా, కొత్తిమీర తరుగు-కాస్త, పచ్చిమిర్చి-2, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** బచ్చలి ఆకులు కడిగి నీళ్లు లేండా పక్కన ఉంచుకోవాలి. ఒక పాత్రలో శనగపిండి, బియ్యప్పిండి, కారం, ఉప్పు, వాము పొడి, అల్లం ముద్ద, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు వేసి తగినన్ని నీళ్లతో చిక్కగా కలియతిపాపలి. బాణలిలో నూనె కాగిన తర్వాత బచ్చలాకులను పిండిలో ముంచి తీసి వేయించుకోవాలి. □

## ఆరోగ్య భాగ్యం

# మిలియరీ టి.బి - 2



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

క్లినికల్‌గా వ్యాధి తీవ్రతను బట్టి రెండు రకాలు.

**అక్యూట్ రకం:** ఇది పిల్లల్లో, యుక్తవయస్కుల్లో, హెచ్ఐవి రోగుల్లో కన్పిస్తుంది. వీరిలో బరువు తగ్గడం, తలనొప్పి, అధికజ్వరం దగ్గు, ఆయాసం, లివర్,స్ప్లీన్ వాపు, వంటి లక్షణాలు 1-2 వారాలుండి అరుదుగా వస్తాయి. వ్యాధిని గుర్తించేలోపు చికిత్సకందదు.

**సబ్ అక్యూట్ / క్రానిక్ :** కారణం లేకుండా నిదానంగా వ్యాధి లక్షణాలు ఒకటి లేదా ఎక్కువ అవయవాల్ని ప్రభావితం చేస్తుంది. రోగం వృద్ధి చెందడానికి చాలా నెలలు పడతాయి. మిలియరీ టి.బి. 5 సంవత్సరాల లోపు పిల్లలు, ముసలి వారిలో (65 సంవత్సరాలు పైబడ్డా), వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్నవారిలో ఎక్కువగా కన్పిస్తుంది. పిల్లల్లో నియోనాటల్ టి.బి. కాంప్లికేషన్ వల్ల వస్తుంది.

**ఎ. రిస్క్ ఫ్యాక్టర్స్ :** స్మోకర్స్, ఆల్కహాలిక్స్, కనెక్టివ్ టిష్యూ డిస్ ఆర్డర్స్, ప్రెగ్నెన్సీ, సిలకోసిస్, కాన్పు తర్వాత, కేన్సర్స్, కార్టికోస్టీరాయిడ్స్, ఇమ్యూన్ సప్రెసివ్ డ్రగ్స్, సైటోటాక్సిక్ డ్రగ్స్ డయాబెటిస్, కిడ్నీ వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ అవయవారినపడి, శస్త్రచికిత్స చేయించుకుననవారు, చైల్డ్ హుడ్ ఇన్ఫెక్షన్స్ వున్న వారిలో రిస్క్ ఎక్కువ.

**బి. కాంప్లికేషన్స్ :** ఫంగల్ ఇన్ఫెక్షన్స్ హిస్టియోసైటోసిస్ కేన్సర్ హెచ్ఐవి, అంటు వ్యాధులు, తట్టు, పాంక్రియోటిక్ వాపు చీము కారడం, టాల్క్ గ్రాన్యులోమాటోసిస్, లివర్ సిర్రోసిస్, అల్వియోలార్ మైక్రోలిథియాసిస్, మెంటల్ డిప్రెషన్ అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్, లివర్ ఇన్‌ఫ్లమేషన్ లంగ్ ఫెయిల్యూర్, బ్రెయిన్ మెనింజైటిస్. కంటిలో దృష్టి లోపాలు, కోరాయిడల్ ట్యూబర్‌కిల్స్ ఏర్పడడం వుంటుంది. చర్మంపై గాయాలు ఎరుపు పసుపు గడ్డలేర్పడి పెళుసుగా ఉండి స్పర్శకు బాధకరంగా ఉంటాయి. వెన్నముకలో వాపు, గడ్డలు, కామెర్లు, కడుపునొప్పి, మలమూత్రాలు గోధుమ రంగులో రావడం, అడ్రినల్ లోపం వల్ల అలసట, వికారం, చర్మం చల్లబడడం ఉంటుంది.

**వ్యాధి నిర్ధారణ :** రక్త పరీక్ష ల్యూకోపీనియా, రక్తహీనత, థ్రాంబో సైటోపీనియా, ఈఎస్ఆర్ పెరగడం వంటి మార్పులుంటాయి. లంబార్ పంక్చర్‌లో అధిక ప్రోటీన్‌స్థాయి తక్కువ గ్లూకోజ్‌స్థాయి, అధిక లాక్టిక్ ఆసిడ్, అధిక లింఫోసైట్స్ ఉన్నాయి. కంటిలోని రెటీనా కోసం ఫండోస్కోపీ చేస్తారు. ఇవేగాక ట్రాన్స్ బ్రాంఖియల్ బయాప్సీ, బోన్‌మాకొ బమాప్సీ, లివర్ బయాప్సీ, లాప్రోస్కోపీ, రక్తపరీక్షలు, సిటిస్కాన్, ఎమ్ఆర్ఐ, టిబి టెస్ట్‌ల ద్వారా వ్యాధినిర్ధారణ చేయవచ్చు.

**చికిత్స...** ఇది మెడికల్ ఎమర్జెన్సీ అనే చెప్పాలి. మెకానికల్ వెంటిలేషన్, శస్త్రచికిత్స అవసరమవుతుంది. ఆంటి రెట్రోవైరల్ థిరపీ, టి.బి. థిరపీ అవసరం ఆంటి బయాటిక్ థిరపీతో నిదానంగా నయం అవుతుంది. అయితే మందుల సైడ్ ఎఫెక్ట్స్ వల్ల కొందరిలో రాష్, లివర్ ఇన్‌ఫ్లమేషన్, దృష్టిలోపాలు, ముదురు గోధుమ రంగులో మూత్రం పోవడం వంటి లక్షణాలుంటే డాక్టర్ని సంప్రదించాలి. రోగి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించాలి.

**హోమియో చికిత్స..** శ్వాసావాయవల్లో రక్త ప్రసరణ తక్కువగా ఉండడం వల్ల ఊపిరి ఆరకపోవడం, దగ్గటం కష్టంగా ఉంటుంది. జ్వరం నీళ్ళ విరేచనాలు గజ్జల్లో మాంసగ్రంథులు వాచి గట్టిపడడం ఛాతీలో సరసరలు. నిస్త్రాణతో ఉండేవారికి బేసిలినం మంచిమందు.

**ఆర్స్ అయొడేటం :** తరుచు దగ్గురావడం రాత్రి ఉదయం కఫం ఎక్కువగా రావడం, ఊపిరి సరిగా అందకపోవడం, తలనొప్పి క్షయ సంబంధమైన లింఫ్ గ్రంథుల వాపుకి, విలియరీ టి.బికిది మంచి మందు.

**ఫాస్ఫరస్ :** సున్నితంగా ఉండే వారికి క్షయవ్యాధి వల్ల ఎముకలు, లివరు, కండ్లు, చర్మం వంటి అవయవాలు ఎఫెక్ట్ కావడం జ్వరం న్యూమోనియాతో, నరబార్ కైటిస్‌తో ఉండే వారికిది మంచి మందు.

**పైరోజీన్:** రక్త దోషంతో కూడిన జ్వరం తలనొప్పి, వికారం, వాంతులు, దుర్వాసన గల స్రావాలు. చర్మం నల్లబడి మార్చు కొని పోవడం, నిస్త్రాణ అధిక చెమటలుండే వారికిది మంచి మందు. ఇవేగాక కాల్కేరియా కార్బ్, సైలీషియా, కాలీకార్బ్ లైకోపోడియం, ఆసిడ్ నైట్రికమ్ వంటి మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్య పర్యవేక్షణలో వాడుకోవాల్సి ఉంటుంది. □

# అవాంఛిత రోమాలు తొలగించాలంటే..



ఈ మధ్య అమ్మాయిల్లో పై పెదవి పైన, గడ్డం దగ్గర, సైడ్‌లాక్స్ దగ్గర అవాంఛిత రోమాలు రావడం ఎక్కువైంది. దీన్ని హిరునసటిజం అంటారు. ఇది ఉన్నవారిలో పురుషులకు ఎక్కడ వెంట్రుకలు వస్తాయో మహిళలకు కూడా అదే ప్రాంతంలో ఒత్తుగా వెంట్రుకలు వస్తుంటాయి. చాలామందిలో పిసిఓఎస్ కారణంగా ఈ సమస్య వస్తుంటుంది. ఇక మరికొంత మందికి ఎలాంటి హార్మోన్ల సమస్య లేకపోయినా పైపెదవి పైన, గడ్డం దగ్గర వెంట్రుకలు వస్తుంటాయి. ఇది వంశ పారంపర్యంగా వస్తుంటుంది. దీనిని హైపర్‌ట్రైకోసిస్ అంటారు. హిర్సు టిజం సమస్య ఉన్నప్పుడు దానికి గల కారణాన్ని తెలుసుకోవాలి. ఇందుకోసం కొన్ని పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఏదైనా సమస్య ఉంటే మొదట అందుకు తగిన చికిత్స తీసుకుని ఆ తర్వాత వెంట్రుకల పెరుగుదలను ఆపడానికి ప్రయత్నించవచ్చు. ఒకవేళ అప్పటికే వెంట్రుకలు ఒత్తుగా పెరిగి ఉంటే వాటిని తొలగించడానికి పర్మనెంట్ హెయిర్ లేజర్ రిడక్షన్ ట్రీట్‌మెంట్ చేస్తుంటారు. అయితే లేజర్ ట్రీట్‌మెంట్‌లోనూ పలు రకాలుంటాయి. ఇందులో ట్రిపుల్ వేవ్‌లెంట్ లేజర్‌ని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇది వివిధ దశల్లో ఉన్న హెయిర్ ఫాలికల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ఈ ట్రీట్‌మెంట్‌ని నెలకోసారి చేయించుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా ఆరు నుంచి ఎనిమిది సెషన్లలో అవాంఛిత రోమాల సమస్య తగ్గిపోతుంది. అయితే పిసిఓఎస్, హార్మోన్ల అసమతుల్యత ఉన్నవారికి ఎక్కువ సెషన్లు తీసుకోవాల్సి వస్తుంది. అవాంఛిత రోమాలకు గల అసలు సమస్యను తెలుసుకుంటే సెషన్ల సంఖ్యను తగ్గించుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి మీ సమస్యను గుర్తించి, ఆ తర్వాత సరైన సద్ధతిలో హెయిర్ లేజర్ చేయించుకుంటే మంచి ఫలితం ఉంటుంది. □

# శ్రీ వేంకటేశ్వరుని మహిమలు



**కలియుగంలో న్యాయం** ధర్మాలను, నీతి నిజాయితీలను పరిరక్షించే బాధ్యతను ఏడుకొండలవాడు తీసుకున్నాడు. ఎవరైనాసరే తిరుమల పవిత్రకు భంగం కలిగిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇది చాలా విషయాలలో చాలా సార్లు రుజువైంది కూడా. భక్తశంకరుడై, కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవమై భాసిల్లుతున్నాడు శ్రీనివాసుడు. భక్తులందరికీ వారివారి మనోసంకల్పానుసారంగా వరాలిచ్చి, వరాల దేవుడన్న బిరుదును గ్రహించాడు. వేంకటాద్రిపై వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి అత్యంత ప్రభావం కలవారనే విషయం మనకందరికీ తెలిసిందే! వేంకటేశ్వరుడు యొక్క దివ్యమంగళ విగ్రహంలో కనిపించే తేజస్సు, ఆయన సన్నిధానంలో ఎంత సేపయినా అలాగే నిలిచిపోదామా అనే కోరికను కలిగిస్తుంది. కానీ, ఆయన దివ్యరూపాన్ని ఒక్క నిమిషానికి మించి చూడలేము. కారణం 'క్యూ' వరుసలో నిలబడే భక్తుల రద్దీయే! స్వామివారిని దర్శించి, అర్చించిన ప్రతివారి హృదయం అత్యంత ఆనందంతో నిండిపోతుంది. మొక్కుబడులు తీసుకోవడంలో ఆయనకు ప్రత్యేక ఆనందం ఉన్నట్టుంది. ఎన్ని జన్మలెత్తినా ఆయన రూపం నిత్యం మన మనస్సులో నిలబడి పోతుందంటే అతిశయోక్తికాదు. నిత్యకల్యాణం, పచ్చతోరణమై విలసిల్లే తిరుమల క్షేత్రాన్ని కలియుగ వైకుంఠం అంటారు. ఆయన మహిమలు అనంతం. నిత్యం స్వామివారికి జరిగే దీప దూప నైవేద్య అర్చన కార్యక్రమాన్ని, ఆయనకు జరుపబడే ఉత్సవాలను కోటానుకోట్ల భక్తులు చూసి తరిస్తున్నారు. □

ఆధ్యాత్మికం

# పసుపు కురులకీ !



**చర్మానికి ఉపయోగించే సహజ చికిత్సలేవైనా వాటిల్లో కాస్తంత పసుపుకి చోటివ్వాల్సిందే కదూ! ఇన్ఫెక్షన్లను దూరం చేసి, మోము నిగారించేలా చేస్తుందని నమ్మకం. మరి కురులకూ అంతకుమించి మేలు చేస్తుందని తెలుసా?**

**మాస్క్..** అరకప్పు పెరుగుకు అరస్పూను పసుపు, చెంచా తేనె కలిపి, మాడు నుంచి చివర్ల వరకూ పట్టించండి. అరగంటయ్యాక రసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఈ మాస్క్ కురులను మృదువుగా ఉంచడమే కాదు మాడు ఆరోగ్యాన్నీ రక్షిస్తుంది.

**స్క్రబ్..** మృతకణాలను తొలగించుకోవడానికి ముఖానికి అడపాదడపా స్క్రబ్ చేస్తుంటాం కదా! మాడుకీ దీని అవసరం ఉంది. అక్కడ మృతకణాలు చేరి, కురుల ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తాయి.కొన్ని సార్లు అలర్జీలకీ కారణమవుతాయి. వాటిని పోగొట్టాలంటే.. దీన్ని ప్రయత్నించండి. పావుకప్పు పెరుగుకు స్పూను చొప్పున ఓట్‌మీల్ పౌడర్, పసుపు, శనగపిండి కలపాలి. పది నిమిషాలు పక్కనపెట్టి, తలకు పట్టించాలి. ఆపై వృత్తాకారంలో అయిదు నిమిషాలు మృదువుగా రుద్ది పావుగంట వదిలేయాలి. ఆపై తలస్నానం చేస్తే సరి. ఈ స్క్రబ్ మాడుకు రక్తప్రసరణ బాగా జరిగేలా చూడటమే కాదు..దానిని ఆరోగ్యంగానూ ఉంచుతుంది. వారానికికోసారి ప్రయత్నిస్తే సరి.

**షాంపూ..** స్క్రబ్, మాస్క్‌లు వేసేంత సమయం లేదంటారా? అయితే షాంపూతో తలస్నానం చేశాక గోరువెచ్చని నీటిలో పసుపు మరోసారి తలను కడిగితే చాలు. ఇది మాడుకు తాజాదనం కలిగిస్తూనే చుండ్రు, స్కాల్ప్ యాక్నేలనూ దూరం చేస్తుంది. □

## ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో..

# పూజ, గుల్వీర్, నందినికి గోల్డ్ మెడల్స్



పూజ




అగసర నందిని




గుల్వీర్ సింగ్

### పారుల్‌కు రజతం

### 18 పతకాలతో రెండో స్థానంలో భారత్

**న్యూఢిల్లీ:** ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025 భారత్ ఖాతలో మరో 3 స్వర్ణ పతకాలు జమ అయ్యాయి. దీంతో ఇప్పటి వరకూ భారత్ 18 పతకాలతో రెండో స్థానంలో ఉంది. దక్షి ణ కొరియాలోని గుమిలో శుక్రవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ నాల్గవరోజున పూజ, అగసర నందిని, గుల్వీర్ సింగ్‌లు స్వర్ణ పతకాలను దక్కిం చుకోగా, పారుల్‌చౌదరి రజతం సాధించింది. మహిళల హైజంప్‌లో భారత అథ్లెట్ పూజ స్వర్ణం సాధించింది. దీంతో ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించిన రెండవ భారతీయ మహిళా హైజంపర్‌గా నిలిచింది. పూజా సీజన్‌లో అత్యుత్తమ 1.89 మీటర్లు ఎగిరి అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఆమె ప్రయత్నం ఆమె సొంత అండర్20 జాతీయ రికార్డును కూడా బద్దలు కొట్టింది. ఆ తర్వాత 18 ఏళ్ల ఆమె సీనియర్ జాతీయ రికార్డును సమం చేయడానికి 1.92 మీటర్లు ప్రయత్నించింది కానీ తప్పిపోయింది. ప్రస్తుత రికార్డు 1.92 మీటర్లు సహానా కుమారి 2012లో నెలకొల్పింది. పూజకు ముందు, ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో హైజంప్‌లో స్వర్ణ పతకం గెలుచుకున్న బాబీ అలోసియస్ ఏకైక భారతీయ మహిళ. 2000 సంవత్సరంలో జరిగిన ఈ టోర్నీలో స్వర్ణం, 2002 లో రజతం సాధించింది. ఇక ఆసియాడ్ కాంస్య పతక విజేత నందిని అగసర సంచలనాత్మక ఫైనల్‌ల్యాప్ ప్రయత్నంతో హెప్టాథ్లాన్ స్వర్ణం గెలుచుకుంది. ఫైనల్ ఈవెంట్ అయిన 800 మీటర్ల కంటే ముందు చైనాకు చెందిన లియు జింగీ కంటే 54 పాయింట్ల వెనుకబడి ఉన్న స్వింగ్ భారత క్రీడాకారిణి 5941 పాయింట్ల వ్యక్తిగత అత్యుత్తమ స్కోరుతో టైటిల్‌ను కైవసం చేసుకో వడానికి తిరిగి దూసుకెళ్లింది. ఈ 800 మీటర్ల పరుగు పందెంలో నందిని 2:15.54 సమయంలో 885 పాయింట్లు సాధించగా, లియు 2:24.87 సమయంలో 759 పాయింట్లు సాధించి, తన ప్రతిభను నిరూపించుకుంది. ఇక గుల్వీర్ సింగ్ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తన రెండవ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు, ఉత్కంఠభరిత మైన పురుషుల 5000 మీటర్ల ఫైనల్‌లో కొత్త మీట్ రికార్డును నెలకొల్పాడు.

జాతీయ రికార్డు హోల్డర్ 13:24.77 సమయంతో థాయిలాండ్‌కు చెందిన కీరన్ టుంటివేట్ (13:24.97) మరియు జపాన్‌కు చెందిన నాగియ మోరి (13:25.06)లను అధిగమించాడు. ఈ విజయం గుల్వీర్‌కు సంచలనాత్మక డబుల్ పత కాన్ని అందించింది, అతను అంతకుముందు 10,000 మీటర్లలో ప్రారంభ రోజున 28:38.63 సమయంతో స్వర్ణం సాధించాడు. అలాగే మహిళల 3000 మీటర్ల స్టీపుల్ చేజ్‌లో జాతీయ రికార్డును బద్దలు కొట్టే ప్రయత్నంలో పారుల్‌చౌదరి రజత పతకాన్ని కైవసం చేసుకుంది.



## సింగపూర్ ఓపెన్ టోర్నీలో.. సెమీఫైనల్స్‌కు

# సాత్విక్-చిరాగ్ జోడీ

### వరల్డ్ నంబర్ 1 మలేసియా జోడీ చిత్తు

**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ టోర్నమెంట్‌లో భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి సెమీఫైనల్స్‌కు చేరారు. సింగపూర్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 1, మలేషియా ద్వయం గో స్జె ఫీ-నూర్ ఇజ్జుద్దీన్‌పై వరుస గేమ్‌ల విజయంతో సింగపూర్ ఓపెన్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లి ఈ సీజన్‌లో తమ తొలి టైటిల్‌ను సాధించే లక్ష్యంతో ఉంది. ఈ మ్యాచ్ మొదటి నాలుగు పాయింట్లలో రెండు సర్వీస్ ఫాల్ట్‌లతో ప్రారంభమైంది. ఈ రెండు జట్లు ప్రారంభ అవకాశంలో కోణీయ రిటర్న్‌లను అమలు చేసేందుకు ప్రయత్నించడంతో పోటా పోటీగా పోరు సాగింది. ఫలితంగా, స్కోరు 1-1 నుండి 7-7కి సమానంగా కదిలింది, తర్వాత విరామ సమయానికి భారత జట్టు మూడు పాయింట్ల పెరుగుదలను పొందింది, సాత్విక్ సర్వ్‌ను మరియు మూడవ షాట్‌ను డిక్టేట్ చేశాడు. సాత్విక్ సర్వీస్ తప్పిదానికి పాల్పడే ముందు భారత జంట 15-11తో ఆధిక్యంలోకి వెళ్లేందుకు ఒత్తిడిని కొనసాగించింది. అయితే ప్రత్యర్థి జట్టులోని ఇజ్జుద్దీన్ జంప్ స్మాష్‌తో 13-15తో అంతరాన్ని తగ్గించాడు. సాత్విక్ చేసిన దారుణమైన ఫోర్‌హ్యాండ్ స్మాష్ భారత్‌ను 18-15తో ముందుకు తీసుకెళ్లింది. ఆ తర్వాత ఇజ్జుద్దీన్ ఒక వైడ్ కొట్టగా, అంతకుముందు లాంగ్ షాట్ పంపిన చిరాగ్ స్ట్రెయిట్ స్మాష్‌తో తనను తాను తిరిగి పొంది మూడు గేమ్ పాయింట్లు సాధించాడు. గోహ్ సర్వీస్ రిటర్న్‌ను నెట్‌లోకి త్రోచేయడం ద్వారా ఇండియన్స్‌కు తొలి గేమ్ మరియు తొలి ఆధిక్యం లభించింది. ఇక రెండవ గేమ్ ప్రారంభంలో చిరాగ్ కొన్ని తప్పిదాలు చేశాడు, కానీ భారత ఆటగాళ్లు హైస్పీడ్ ఎక్స్ఛేంజ్‌లలో వేగం కొనసాగించడంలో బాగా రాణించడంతో స్కోరు 6-6తో ఉంది. ఆ తర్వాత సాత్విక్-చిరాగ్ వరుసగా నాలుగు పాయింట్లు సాధించి, ప్రత్యర్థి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేశారు. చిరాగ్ చేసిన బాడీ స్త్రో ఇజ్జుద్దీన్ బలహీనంగా నెట్‌లోకి రిటర్న్ చేయడంతో, విరామ సమయానికి భారత్ నాలుగు పాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. విరామం తర్వాత నెట్ వద్ద పదునైన బ్యాక్‌హ్యాండ్ భారత జట్టును 15-9కి తీసుకెళ్లింది. ఆ తర్వాత సాత్విక్ ఉరుములతో కూడిన స్మాష్‌తో స్కోరును 16-10కి పెంచాడు. భారత జట్టు కొన్ని అనవసర తప్పిదాలు చేసినప్పటికీ, సాత్విక్ మరోసారి పునరాగమనం చేసి ఐదు మ్యాచ్ పాయింట్లు సాధించాడు. ప్రత్యర్థుల మరో తప్పిదం తర్వాత సాత్విక్, చిరాగ్ ద్వయం విజయాన్ని ఖాయం చేసుకుంది.

## సెంచరీ లేకుండా 400 రన్స్

### 238 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ వన్డేలో ఇంగ్లండ్‌జట్టు చరిత్రసృష్టించింది. బర్మింగ్‌హామ్ వేదికగా విండీస్‌తో తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఇంగ్లాండ్ 238 పరుగులు తేడాతో భారీ విజయం నమోదు చేసింది. అయితే ఒక్క ప్లేయర్‌కూడా సెంచరీ చేయకుండా ఇంగ్లండ్ 400 పరుగులుచేసిన తొలి జట్టుగా రికార్డు కెక్కింది. మూడు వన్డేలసిరీస్‌లో సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఈ ఫీట్ సాధించింది. బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 400 పరుగులు చేసింది. బెన్ డక్కెట్(60), జోరూట్(57), హ్యారీ బ్రూక్(58), జాకోబ్ బెతెల్(82) హాఫ్ సెంచరీలతో రాణించగా, జేమీ స్మిత్(37), విల్ జాక్స్(39) విలువైన పరుగులు చేశారు. వన్డే క్రికెట్ చరిత్ర ఈ మ్యాచ్‌తో ఇంగ్లండ్ రెండు రికార్డులను తమ పేరిట లిఖించుకుంది. కాగా 401 పరుగుల భారీ లక్ష్యఛేదనలో దిగిన విండీస్ తేలిపోయింది. ఇంగ్లాండ్ బౌలర్ల దెబ్బకు 26.2 ఓవర్లలోనే 162 పరుగులు ఆలౌటైంది.

## హాకీ ఆసియా కప్‌లో..

# పాకిస్థాన్‌కు గుడ్ బై!

### భారత్, పాక్ మధ్య నో మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఉద్రిక్తతల కారణంగా ఈ ఏడాది భారత్‌లో జరిగే ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో పాకిస్థాన్ పాల్గొనడంపై తీవ్ర సందేహం నెలకొంది. పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై ఉగ్రవాద దాడి జరిగిన కొన్ని నెలల తర్వాత జరిగిన 2016 జూనియర్ ప్రపంచ కప్‌లో పాకిస్తాన్ హాకీ జట్టు చివరిసారిగా భారతదేశంలో బహుళ దేశాల ఈవెంట్‌లో పాల్గొనలేదు. ఆ ఈవెంట్‌లో పాకిస్తాన్ జట్టు స్థానంలో మలేషియా వచ్చింది. మళ్లీ ఇటీవల భారత్, పాక్ మధ్య కాల్పులు జరిగి, ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో ఆసియా హాకీ కప్ టోర్నమెంట్ జరగనుంది. ఈ ఆసియా కప్ ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 7 వరకు బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరుగుతుంది. ఆతిథ్య భారతదేశం, పాకిస్తాన్, జపాన్, కొరియా, చైనా, మలేషియా, ఒమన్ మరియు చైనీస్ తైపీదేశాలు వచ్చేఏడాది నెదర్లాండ్స్ మరియు బెల్జియంలో జరగనున్న ప్రపంచ కప్‌కు అర్హత టోర్నమెంట్ అయిన ఈ 12వ ఎడిషన్ కాంటినెంటల్ షోపీస్‌లో పాల్గొననున్నాయి. భారత్ సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్తాన్ భారతదేశానికి వచ్చేందుకు అనుమతి లభించకపోతే, టోర్నమెంట్‌ను ఏడుజట్లతోకూడిన వ్యవహారంగా చేయాలా లేదా ఖాళీగా ఉన్న స్థానాన్ని భర్తీ చేయడానికి కొత్త జట్టును తీసుకు రావాలా అనేది ఇంకా ఎటూ తేలని పరిస్థితి నెలకొంది.

# నార్వే చెస్ ఓపెన్ టోర్నీ ఛాంపియన్ గుకేష్



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ డి గుకేష్ నార్వే చెస్ ఓపెన్‌లో ఛాంపియన్‌గా నిలిచాడు. అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాతో జరిగిన ఉత్కంఠభరితమైన ఆర్మగెడాన్ టైబ్రేక్‌లో గుకేష్ విజేతగా నిలిచాడు, కానీ మరో భారత్ గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఎరిగైసి మాగ్నస్ కార్ల్‌సెన్ చేతిలో ఓటమిపాల య్యాడు. శుక్రవారం జరిగిన తన భారత ప్రత్యర్థి గుకేష్‌తో జరిగిన రౌండ్ 4 గేమ్‌లో ప్రపంచ 3వ నంబర్ కరువానా చాలా వరకు పావు ఆధిక్యాన్ని పొందాడు, అయితే గుకేష్ అద్భుతమైన రక్షణ నైపుణ్యాల కారణంగా ఫాబియానో నాలుగు గంటలకు పైగా ఉత్కంఠభరితమైన పోరులో దానిని గణనీయమైన ఆధిక్యంగా మార్చుకోలేకపోయాడు. గుకేష్ తెల్లటి పావులతో ఆడుతూ, ఆర్మగెడాన్‌లో మూడు నిమిషాల భారీ ఆధిక్యాన్ని సాధించాడు. క్లాసికల్ స్లగ్‌ఫెస్ట్ సమయంలో క్లిష్ట పరిస్థితి నుండి బయటపడిన తర్వాత, భారత ఆటగాడు కరువానాను అధిగమించి ఆట నుండి 1.5 పాయింట్లు తీసుకున్నాడు. ఈ డబుల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్ టోర్నమెంట్‌లో క్లాసికల్ ఫార్మాట్‌లో గెలిస్తే ఆటగాళ్లకు మూడు పాయింట్లు లభిస్తాయి, డ్రా అయితే ఒక్కొక్కరికి ఒక పాయింట్ లభిస్తుంది. అయితే, ప్రతిష్టంభనను ఛేదించడానికి ఆటగాళ్ళు వెంటనే ఆర్మగెడాన్ టైబ్రేక్ ఆడాల్సి వచ్చింది. చివరకు గుకేష్ గెలుపొంది ఛాంపియన్‌గా నిలిచాడు.

ప్రపంచ 2వ నంబర్ ఆటగాడు నకమురాపై మూడో రౌండ్‌లో అద్భుతమైన క్లాసికల్ విజయం తర్వాత కరువానాపై తాజాగా జరిగిన ఉత్కంఠభరితమైన విజయం తర్వాత గుకేష్, ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ కార్ల్‌సెన్ నేతృత్వంలోని ఆరుగురు ఆటగాళ్ల ఫీల్డ్‌లో 4.5 పాయింట్లతో ఉన్నాడు. కాగా ప్రపంచ నంబర్ 1 కార్ల్‌సెన్ భారత నంబర్ 2 ఎరిగైసితో జరిగిన ఎండ్ గేమ్‌లో తన వ్యూహాత్మక ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. అతను నల్లటి పావులతో ఆడి మూడు పూర్తి పాయింట్లు సాధించాడు. రౌండ్ 3లో కరువానా చేతిలో ఓడిపోయిన తర్వాత రెండు రోజుల్లో 4వ రౌండ్‌లో ఎరిగైసికి ఇది రెండో ఎదురుదెబ్బ.

# సెన్సెక్స్, నిఫ్టీలకు స్వల్ప నష్టాలే!



## వారాంతంలో ఈక్విటీల్లో అనిశ్చితి

**ముంబయి, మే 30:** ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు వారాంతంలో దిగువన ముగిసాయి. వారం మొత్తం అప్రమత్తపు సూచీలు, ఏకీకృత జాగ్రత్తలతోనే నడిచాయి. ఇన్వెస్టర్లు ఎక్కువగా మార్చి త్రైమాసిక ఫలితాలపై ఫోకస్ పెంచారు. అలాగే నాలుగోత్రైమాసికం జిడిపి గణాంకాలపైనా దృష్టిసారించడంతో ఆచితూచి కొనుగోళ్లు జరిపారు. వీటికితోడు ప్రపంచ వాణిజ్యం, స్టాక్ సూచీల్లోని అనిశ్చితి కూడా కొంత తోడయింది. వీటిలో ప్రధానంగా అమెరికా సుంకాలు కూడా ఉన్నాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 81,451.01 పాయింట్లవద్దముగిసింది. 182.01 పాయింట్లు దిగజారింది. ఒకదశలో 81,698.21నుంచి 81,286.45 మధ్యలోనే ఊగిసలాడింది. అదేవిధంగా ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 24,750.70 పాయింట్లవద్ద ముగిసింది. 82.90 పాయింట్లవద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో కొంతమేర 24,863.95 పాయింట్లనుంచి 24,717.40 పాయింట్లమధకూడా ట్రేడింగ్ జరిగింది. ప్రత్యేకించి వారాంతంలో కీలక రంగాల్లో సూచీలు కొంతమేర నష్టాల్లోనే ముగిసాయి నిఫ్టీ ఐటిసూచీ 1.12, మెటల్ 1.07, ఆటో 0.98 శాతం చొప్పున నష్టాలు చవిచూసాయి. ప్రపంచ మార్కెట్ల ధోరణులు, ఎగుమతి ఆధారిత రాబడులే ఇందుకు మూలం అని తేలింది. నిఫ్టీ పిఎస్‌యు బ్యాంకు సూచీ భారీగాపెరిగింది. 2.88 శాతంపెరిగి మహారాష్ట్ర బ్యాంకు యుకో బ్యాంకులు రెండూకూడా స్థిరాస్తిప్రమాణాలు మెరుగు పడటంతో కొంతమేర పెరిగాయి. నిఫ్టీ మీడియా సూచలో ఎంపికచేసిన కౌంటర్లు మెరుగయ్యాయి. ఆర్థికసేవలరంగం స్వల్పంగా లాభపడింది నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ, స్మాల్‌క్యాప్ 100 సూచీలు 0.06 శాతం చొప్పున క్షీణించాయి. నిఫ్టీలో ఎటర్నల్ 4.98, ఎస్‌బిఐ 1.80, హెచ్‌డిఎఫ్‌సి 0.94శాతం, ఎల్అండ్‌టి 0.58, డాక్టర్ రెడ్డీస్ 0.22శాతం పెరిగాయి. ఇక నష్టాల్లో బజాజ్ ఆటో 3.10, హిందాల్కో 2.27, శ్రీరామ్‌ఫైనాన్స్ 1.90, హెచ్‌సిఎల్ టెక్ 1.81, టెక్ మహీంద్ర 1.69శాతం క్షీణించాయి. మొత్తంగా చూస్తే ఎన్ఎస్ఇ ప్రతికూలంగానేఉంది. నిఫ్టీలో 1581 స్టాక్స్ క్షీణిం చాయి. 1299 స్టాక్స్ లాభపడితే 75 స్టాక్స్ స్థిరంగా ట్రేడ్ అయ్యాయి. మొత్తం ఎన్ఎస్ఇ జాబితా అయిన కంపెనీల మార్కెట్ టర్నోవర్ మొత్తం 5.18 లక్షలకోట్లుగా నిలిచింది.

### ముత్తూట్‌కు కలిసొచ్చిన ఆర్బీఐ ఆదేశాలు!

**ముంబయి, మే 30:** ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు సుమారు ఏడుశాతానికిపైగా పెరిగాయి. ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్‌బిఐకి జారీచేసిన సూచనలే ఇందుకు కీలకం అని తేలింది. రిటైల్ రుణాల రంగంలో బంగారం తాకట్టు రుణాల నిబంధనలు సడలించింది. ఆర్థికసేవల విభాగం రెండులక్షలకు లోబడి రుణాలు తీసుకునేవారిని మినహాయించాలని సూచించింది. ముత్తూట్ ఫైనాన్స్ లోన్‌బుక్‌లో 63శాతం మూడులక్షలలోపు రుణాలే ఉంటాయి. 2026 జనవరినుంచి ఈ నిబంధనలు అమలుచేయాలని ఆర్‌బిఐ ఆదేశించింది. ముసాయిదా రూల్స్‌లో ఆర్బీఐ తాకట్టు రుణాలిచ్చే బ్యాంకర్లు రుణవిలువ, తాకట్టు విలువ నిష్పత్తి 75శాతానికి మించి ఉండకూడదని నిర్దేశించింది. మొత్తం రుణకాలపరిమితికి వర్తిస్తుంది. బ్యాంకర్లు బంగారం తాకట్టురుణాల్లోకూడా అమలుచేయాలని ఆర్బీఐ ఆదేశించింది. దీనితో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు 6.9శాతంపెరిగి 2207.70కి చేరాయి. అయితే ఎన్ఎస్ఇ నిఫ్టీలోమాత్రం స్వల్పంగా క్షీణించాయి. గడచిన 12నెలల్లో ఈకంపెనీ షేర్లు 31.51 శాతంపెరిగాయి. వార్షిక పద్ధతిలోచూస్తే 3.05శాతంపెరిగాయి. మొత్తం ట్రేడ్ అయినషేర్లు 30రోజుల సగటుతో చూస్తే 4.5 రెట్లు పెరిగాయి. సూచీ సగటు వెయిటేజి 54.87గా నిలిచింది. మొత్తం 25 మంది స్టాక్ ఎనలిస్టుల్లో 15 మంది కొనుగోలుచేయవచ్చని, ఆరుగురు నిలిపి ఉంచుకోవచ్చని, నలుగురు మాత్రం ఉన్నస్టాక్ అమ్ముకోవచ్చని సూచించారు.

# జూన్ నుంచి మారుతున్న రూల్స్!

**ముంబయి,మే 30:** ఆర్థికసంవత్సరంలో ఐదునెలలు గడిచేసరికి కేంద్ర ప్రభుత్వం అమలుచేయతలపెట్టిన కొన్ని నిబంధనలు, సవరణలు జూన్ నెలలో అమలుకు వస్తున్నాయి. వీటిలో ప్రధానంగా ఆర్థికరంగానికి సంబంధించి,స్టాక్, ఈక్విటీ,ఫండ్స్‌కు సంబంధించిన వాటితోపాటు ఐటి రిటర్నులు, జిఎస్టీరిటర్నులు వంటివికూడా ఉంటాయి. వీటితోపాటే పిఎఫ్, ఎఫ్‌డి వడ్డీరేట్లు, క్రెడిట్‌కార్డు వాడకాలపై ఛార్జీల సవరణలు ఉన్నాయి. ఇపిఎఫ్ఓ వ్యవస్థను అప్‌గ్రేడ్‌చేస్తూ ఇపిఎఫ్ఓ 3.0పేరుతో కొత్తవెర్షన్‌ను తీసుకువస్తోంది. దీనితో మీ పిఎఫ్‌ఖాతానుంచి సొమ్ములు తీసుకోవడం




మరింత సులువవుతుంది. కెవైసి అప్‌డేట్స్‌కోసం ఎక్కువ వేచి ఉండకుండా సరళీకృతంచేసింది. కొత్త సిస్టం క్లెయింలు వేగంగా ప్రాసెస్‌చేస్తుంది. ఎటిఎం కార్డుతరహాలో ఒకప్రత్యేక కార్డు కూడా ఉంటుంది. దీనితో పిఎఫ్‌సొమ్ము సులువుగా విత్‌డ్రాచేసుకోవచ్చు. ఇక ఫండ్స్‌లో కూడా కొత్త మార్పులు వస్తున్నాయి. కటాఫ్ సమయాల్లో మార్పులుచేసింది. ఫండ్స్‌లో పెట్టుబడులు, లేదా విత్‌డ్రాకు గడువులు విధించింది. ఇకపై ఆఫ్‌లైన్ లావాదేవీలకు కటాఫ్ మధ్యాహ్నం 3 గంటలు కాగా ఆన్‌లైన్ లావాదేవీలకు సాయంత్రం ఏడుగంటలు. ఈమార్పులు ఫండ్ కంపెనీలు మీ సొమ్మును మరింత సమర్థంగా నిర్వహించేందుకు వీలువుతుంది. అలాగే క్రెడిట్ కార్డు నిబంధనల్లో మార్పులుకూడావచ్చాయి కోటక్ బ్యాంకు క్రెడిట్‌కార్డు నిబంధనలు జూన్ ఒకటినుంచి మారుస్తోంది. ప్రామాణిక సూచనలు విఫలం అయినా డైనమిక్ కరెన్సీ మార్పిడిచేసినా కొత్తఛార్జీలు వర్తిస్తాయి. అలాగే యాక్సిస్ బ్యాంకు రివార్డులు, క్రెడిట్‌కార్డులో కొన్ని మార్పులుచేసింది. ఇవి జూన్ 20నుంచి అమలుకు వస్తాయి. ఎఫ్‌డీ రేట్లుకూడా మారుతున్నాయి.

# మార్కెట్లకు పది కంపెనీల ఐపిఓలు!

## వాణిజ్యం




**ముంబయి, మే 30:** దలాల్‌స్ట్రీట్‌కు వచ్చే వారం పది కంపెనీలు ఐపిఓకు వస్తున్నాయి. వీటిలో నాలుగు మెయిన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌మీద ఆరు చిన్నమధ్యతరహా సెగ్మెంట్‌లోను ఐపిఓలకు వస్తున్నాయి. అదనంగా మరో ఎస్ఎంఇ కంపెనీ కొనుగోళ్లకు ఆఫర్ ఇచ్చింది. బెంగళూరు కేంద్రంగా ఉన్న లీలాహోటల్స్, ఏగిస్ వోపాక్ టెర్మినల్స్, ప్రోస్టార్మ్ ఇన్ఫో సిస్టమ్స్, స్కోడా ట్యూబ్స్ వంటి కంపెనీలు జూన్2న ఎక్స్ఛేంజిలకు వస్తున్నాయి. ప్రోస్టార్మ్ ఇన్ఫో జూన్3వ తేదీ లిస్ట్ అవుతోంది. స్కోడా ట్యూబ్స్ షేర్లు కూడా జూన్2వ తేదీనే ఖరారవుతాయి. వీటిని కూడా ఎక్స్ఛేంజల్లో నాల్గవతేదీ లిస్టుచేస్తారు. ఎన్ఎస్ఇ డేటా ప్రకారం స్కాస్ బెంగళూరు, ఏగిస్ వోపాక్ టెర్మినల్స్ ప్రోస్టార్మ్ ఇన్ఫో వంటివి 4.5 రెట్లు ప్రస్తుత కొనుగోళ్లపెరిగాయి. ఏగిస్ 2.09 రెట్లు, ప్రోస్టార్మ్ కంపెనీ 9.2రెండురెట్లు కొనుగోళ్లపెరిగాయి. ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్స్ వచ్చేవారం కూడా చురుకుగా కొనసాగే అవకాశం ఉంది. బ్లూ వాటర్ లాజిస్టిక్స్, నికితా పేపర్స్, ఆస్టోనియా ల్యాబ్స్, ఎన్ఆర్‌వందన టెక్స్ ఇండస్ట్రీస్, నప్ఫ్యాన్ పెట్రో కెమికల్స్, 3బి ఫిలిమ్స్ వంటివి ఈ ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్నాయి. వీటికి అదనంగా గంగా బాత్ ఫిట్టింగ్స్ పబ్లిక్ ఇష్యూ కూడా నాల్గవ తేదీనే ఉంది. 4-6 తేదీల్లో వీటి కొనుగోళ్లకు ఛాన్స్ ఇచ్చింది. 3బి ఫిలిమ్స్ షేర్ల కేటాయింపు కూడా జూన్2 లోపు ఖరారుచేస్తారు. గంగా బాత్ ఐపిఓ ఫిట్టింగ్స్ నాలుగో తేదీ ప్రారంభం అయి జూన్6న ముగుస్తుంది. కంపెనీ ఇష్యూద్వారా 32.65 కోట్లు నిధులు సమీకరించాలని లక్ష్యంపెట్టుకుంది. 6.67 మిలియన్ ఈక్విటీ షేర్లను జారీచేసింది. షేరుధర రూ.46 నుంచి 49వరకూ ఉంటుందని అంచనా.



# రెపోరేట్ల సవరణపై ఆర్బీఐ ఫోకస్!

### జూన్ 2 సమావేశంలో ఉంటుందన్న అంచనాలు

**ముంబయి,మే 30:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు (బిపిఎస్) తగ్గించే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు, బ్యాంక్ ట్రెజరీ హెడ్‌ల పోల్ అంచనా వేసింది. జూన్ 6న జరగనున్న సమీక్షలో ఈనిర్ణయం ప్రకటించవచ్చన్న అంచనాలున్నాయి. ఇందుకు ఆర్‌బిఐ ఎంపిసి జూన్ 4న సమావేశమై జూన్ 6న నిర్ణయాన్ని ప్రకటిస్తుంది. వరుసగా మూడో నెలలో కూడా కన్స్యూమర్ ప్రయిస్ ఇండెక్స్ (సిపిఐ) తగ్గడం (ఆర్‌బిఐ మధ్యకాలిక లక్ష్యం 4 శాతం కంటే తక్కువగా ఉంది) బెంచ్‌మార్క్ రేట్లను మరింత తగ్గించడానికి అవకాశమిచ్చిందని నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర బ్యాంక్ ఆర్థిక వృద్ధిపై మరింత దృష్టి సారించిందని తెలిపారు. ఒకవేళ జూన్ ఎంపీసీలో ఆర్‌బిఐ కీలక రేట్లను తగ్గిస్తే వృద్ధికి మరింత మద్దతు ఇచ్చే ప్రయత్నంలో, ఫిబ్రవరి ఇంకా ఏప్రిల్ తర్వాత ఎంపిసి వరుసగా మూడవసారి రేటు తగ్గింపును చేపట్టినట్లవుతుంది. ప్రస్తుతం రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక వృద్ధిపై ఫోకస్ పెంచినట్లు తెలుస్తోంది. ఏప్రిల్‌లో ఆర్‌బిఐ వైఖరిని తటస్థనుండి అకమోడేట్‌కి మార్చుకుంది. దీని అర్థం ఆర్థిక వృద్ధిని పెంచడానికి, ద్రవ్య సరఫరా విస్తరించడానికి కేంద్ర బ్యాంక్ సిద్ధంగా ఉంది. ఈ విధానంలో వడ్డీ రేట్లనుతగ్గించి, రేట్ల పెంపును తోసిపుచ్చు తుంది. ద్రవ్యోల్బణం ఆందోళన లేనప్పుడు వృద్ధికి మద్దతు అవసరమైనప్పుడు ఈ విధానాన్ని అవలంబిస్తారు. ఆర్‌బిఐ కేంద్రానికి జమచేసిన రూ.2.69 లక్షల కోట్ల భారీ డివిడెండ్ ఆర్థిక పరిస్థితిని సులభతరం చేస్తుందని, ఈ ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు లక్ష్యాన్ని 4.4 శాతంగా ఉంచడంలో ప్రభుత్వానికి సహాయపడుతుందని ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. రేటు కోతలు వేగంగా విస్తరించడానికి ట్రెజరీ హెడ్‌లు ఆర్‌బిఐ నుండి మరిన్ని లిక్విడిటీ ఇంజెక్షన్లను ఆశిస్తున్నారు. ట్రంప్ విధించిన సుంకాలు భారత ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణాన్ని తగ్గించే ప్రభావం చూపుతాయని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల అన్నారు. ఆహార ద్రవ్యోల్బణం, ప్రధాన ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ లక్ష్యం కంటే తక్కువగా ఉండటంతో జూన్ పాలసీలో ద్రవ్యోల్బణ అంచనాలను సవరించవచ్చని కొంతమంది నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో ఆర్‌బిఐ వృద్ధి రేటు అంచనాలను మార్చుకునే అవకాశం లేదని చాలా మంది ఆర్థికవేత్తలు భావిస్తున్నారు.




## పతంజలిపై 'కార్పొరేట్' వ్యవహారాల దర్యాప్తు

**న్యూఢిల్లీ, మే 30:** కార్పొరేట్ నిబంధనలు ఉల్లంఘించిందని, కొన్ని లావాదేవీలు అనుమానంగా మారడం, నిధుల బదలాయింపు చట్టాలకు అనుగుణంగా లేకపోవడం వంటి అంశాలపై కేంద్రం సీరియస్ అయింది. కార్పొరేట్‌వ్యవహారాలశాఖ ఇందుకు సంబంధించి సంస్థకు నోటీసు జారీచేసింది. అలాగే నిధుల బదలాయింపు అంశాలపై దర్యాప్తునుచేపట్టింది. యోగా గురు రామ్‌దేవ్ కంపెనీ లావాదేవీలు బోగస్‌గా ఉన్నట్లు అనుమానిస్తోంది. కొన్ని స్పష్టమైన గణాంకాలు వెల్లడించడంలేదని దర్యాప్తు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నందున కంపెనీ వివరణ కోరింది. ఇందుకు పతంజలికి రెండునెలల గడువు ఇచ్చింది. పతంజలి ఆయుర్వేద ఇటీవలికాలంలో సవాళ్లను ఎదుర్కొంటున్నది. గత ఏడాది కంపెనీ యూనిట్ ఒకటి పన్ను ఎగవేతలు, అక్రమ రీఫండ్ క్లెయిమ్‌లకు సంబంధించి నోటీసులు అందుకుంది. సాంప్రదాయ వైద్యకంపెనీగా పతంజలి కొన్ని తప్పు దోవ పట్టించే వ్యాపార ప్రకటనలిచ్చిందని అభియోగాలున్నాయి. తీవ్రస్థాయి అస్వస్థతలు కేన్సర్ వంటి వాటికికూడా శాశ్వత నివారణ ఉందన్న ప్రచారంతో సుప్రీంకోర్టు వరకూ కేసులు వెళ్లాయి. దీనితో ఇలాంటి ప్రకటనలు వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే కేరళ డ్రగ్స్ కంట్రోల్ డెవలప్‌మెంట్ సంస్థ 26 క్రియాశీల కేసులు గుర్తించింది. వివిధకోర్టుల్లో రామ్‌దేవ్, పతంజలి సంస్థల పైనే వ్యాపార ప్రకటనలచట్టాలు ఉల్లంఘించిందని చెపుతున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.